


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

శుక్రవారం, 11 జూలై 2025

అనంతపురం
శ్రీ సత్యసాయి

పేజీలు 18




పుట్టపర్తి ప్రశాంతి నిలయంలో గురు పూర్ణిమ సందర్భంగా భగవాన్ శ్రీ సత్య సాయిబాబా మహాసమాధిని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్య శాఖ మంత్రి నారా లోకేష్‌లు దర్శించుకున్నారు. గురువారం మధ్యాహ్నం కొత్తచెరువులో కార్యక్రమం ముగిసిన అనంతరం వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి,ఎంపీ పార్థసారథి తో కలిసి మహాసమాధుని దర్శించుకున్నారు.

పుట్టపర్తి. మేజర్ న్యూస్

# సత్యసాయి మహాసమాధిని దర్శించుకున్న ముఖ్యమంత్రి, మంత్రి నారా లోకేష్..

02

ఈ సందర్భంగా సత్యసాయి ట్రస్ట్ సభ్యులు ఆర్జే రత్నాకర్ నవంబర్ లో జరిగే శ్రీ సత్య సాయిబాబా శతజయంతి వేడుకల సందర్భంగా సత్యసాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమాలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు వివరించారు. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శ్రీ సత్యసాయి విమానాశ్రయం చేరుకొని ప్రత్యేక విమానంలో విజయవాడకు బయలుదేరి వెళ్లారు. ముఖ్యమంత్రికి శ్రీ సత్యసాయి జిల్లాకి చెందిన మంత్రులు సవితమ్మ,





# రాష్ట్ర భవిష్యత్తు కోసం ఆలోచించే గొప్పనేత చంద్రబాబు..

ఎమ్మెల్యే పల్లె సింధూర

**లోకేష్ విద్యారంగంలో అనేక విప్లవాత్మక మార్పులు తెచ్చారు..**

పుట్టపర్తి. మేజర్ న్యూస్: రాష్ట్ర భవిష్యత్తు కోసం ఆలోచించే గొప్ప నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర పేర్కొన్నారు. మండల కేంద్రమైన కొత్తచెరువు ఉన్నత పాఠశాలలో జరిగిన మెగా పేటీఎం 2.0 కార్యక్రమంలో ఎమ్మెల్యే పల్లె సింధూరం మాట్లాడుతూ నారా లోకేష్ విద్యాశాఖ మంత్రిగా విద్యారంగంలో తీసుకువచ్చిన అనేక విప్లవాత్మకమైన మార్పులు ఎంతో అద్భుతాన్ని ఇస్తున్నాయన్నారు.

03

గ్రామాల్లో హింస

# కూటమి సంప్రదాయమా?

- చెన్నంపల్లి ఘటనపై శ్రావణి నోరు మెదపాలి
- మారణాయుధాలతో దాడి ముమ్మాటికి దుర్మార్గం
- బాధితులకు అండగా మాజీమంత్రి, వైసిపి నాయకులు శైలూ

సింగనమల పీసీ ఇంచార్జ్ మేజర్ న్యూస్



వెనుకబడిన గ్రామాల్లో మారణాయుధాలతో హింసను ప్రేరేపించడం కూటమి పార్టీ సంప్రదాయమా అంటూ మాజీ మంత్రి, వైసిపి సింగమల నియోజవర్గం ఇంచార్జ్ డాక్టర్ సాకే శైలజనాథ్ తన అభిప్రాయం వ్యక్తం చేశారు. బుక్కరాయసముద్రం మండలం చెన్నంపల్లి గ్రామంలో వైయస్సార్సీపి కార్యకర్తలపై టీడీపీ నాయకులు మరణాయుధాలతో మహిళలని కూడా చూడకుండా ఇళ్లల్లోకి చొరబడి అత్యంత దుర్మార్గంగా దాడి చేయడానికి తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. గురువారం ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని గాయపడిన వైసీపీ నాయకులను, కార్యకర్తలను పరామర్శించి వారి కుటుంబాలను

మిగతా 3లో

# షైసల్ డెకాయిట్!

పంట చేను, ఊర్లు ఇల్లు, వాగులు గుట్టలు తేడా లేకుండా ఊర్ల మీద పడి ఎదురు లేదిక అని తిరిగే దొమ్మ పొగరు దున్నల పని ఇక షైసల్ అన్నట్లుగా జిల్లా పోలీస్ యంత్రాంగం తమ విధులకు మళ్ళీ పని పెట్టిందని తెలుస్తోంది.




మళ్లీ కాపాడేందుకు ఓ ప్రజా ప్రతినిధి, సంఘపు నాయకుడి విశ్వ ప్రయత్నాలు

జిల్లా పోలీసుల పనితీరుపై సర్వత్రా హర్షం

చార్జ్ షీట్ నమోదుకు సర్వం సిద్ధం

విద్యాశాఖ చర్యలే తరువాయి

మోసపోయిన వందలాది మంది బాధితుల ఆనందం

అనంతపురం. క్రైమ్,మేజర్ న్యూస్

ఓ ప్రభుత్వ బడిపంతులు ప్రవృత్తి 420 చీటీల మోసంతో ఎందరికో అన్యాయం చేశారని "నేటి దినపత్రిక సూర్య"కు పలువురు బాధితులు ఫిర్యాదు మేరకు వరుస కథనాలను ప్రచురించింది. మొదటి కథనంలో భాగంగా ఆయనపై పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేసి 90 రోజులు రిమాండ్‌కు కూడా పంపారు. అయితే ప్రభుత్వ బడిపంతులు దివాకర్ నాయుడు రిమాండ్ కు పోయి వచ్చిన వెంటనే మళ్లీ యదేచ్చగా విద్యాశాఖలో అది కూడా అర్బన్ పరిధిలోని ప్రభాకర్ జీ నగరపాలక ప్రైమరీ ఇంగ్లీష్ మీడియం పాతూరు పాఠశాలలో విధుల్లోకి చేరడం ఇక్కడి విశేషం.

మిగతా 04



# మహిళలు పేదరికం నుంచి తలెత్తి నిలవాలి..

**53,746 ఎస్‌హెచ్‌జి సభ్యులకు రూ.437 కోట్ల బ్యాంకు లింకేజ్ పంపిణీ..**

**కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్..**

పుట్టపర్తి. మేజర్ న్యూస్: రైతులే దేశానికి బలమని.. మహిళలు పేదరికం నుంచి తలెత్తి నిలవాలని కేంద్ర వ్యవసాయ, రైతుల సంక్షేమం, గ్రామీణాభివృద్ధి శాఖా మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ అన్నారు. గురువారం పుట్టపర్తి మండలం, పెదబల్లి గ్రామ పొలాల్లో రైతులు, స్వయం సహాయక సంఘాల మహిళలతో జరిగిన ముఖాముఖి సమావేశంలో కేంద్ర వ్యవసాయ, రైతుల సంక్షేమం, గ్రామీణాభివృద్ధి శాఖా మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సమావేశంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు, జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ రైతులే దేశానికి బలం అని నలుమూలలకూ ఆహారం అందించే బంధంలాంటి రైతు సమాజం దేశానికి గర్వ కారణమన్నారు. భారతదేశ అభివృద్ధిలో రైతుల పాత్ర అత్యంత కీలకమని గుర్తుచేశారు.ఇక్కడ జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్ సూచించిన ప్రకృతి వ్యవసాయ పద్ధతులను ఆయన ప్రత్యేకంగా ప్రశంసించారు. "ప్రకృతి వ్యవసాయంలో ఖర్చు తక్కువ, లాభం ఎక్కువ ఇది దేశానికి

మిగతా 02

## సత్యసాయి మహాసమాధిని దర్శించుకున్న ముఖ్యమంత్రి, మంత్రి నారా లోకేష్..

» మొదటి పేజీ తరువాయి

ఎమ్మెల్యేలు పల్లె సింధూర, పరిటాల సునీత, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, ఎమ్మెస్ రాజు, కందికుంట వెంకటప్రసాద్, అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకట ప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ముఖ్యమంత్రి కి వీడ్కోలు పలికారు. శ్రీ సత్యసాయి విమానాశ్రయంలో మంత్రి నారా లోకేశ్ సత్య సాయి జిల్లాకు చెందిన మంత్రులు, ఎమ్మెల్యేల తో ప్రత్యేకంగా నియోజకవర్గాల సమస్యలపై చర్చించారు. అదేవిధంగా పార్టీ కార్యక్రమాలపై వ్యక్తిగతంగా మాట్లాడారు. కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ తో కలసి మంత్రి నారా లోకేష్ శ్రీ సత్య సాయి విమానాశ్రయం నుంచి బెంగళూరుకు వెళ్లారు. నారా లోకేష్ కు జిల్లాకు చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు ఎంపీలు ఘనంగా వీడ్కోలు పలికారు.

## నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలను అందించడమే లక్ష్యంగా స్కిల్ హబ్ లు - అసిస్టెంట్ డైరెక్టర్ గోవిందరాజులు

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ అనంతపురము మరియు నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ (ఎన్ ఏ సి) సెంటర్ గుంతకల్లు వారి ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ మరియు పిఎంకెవివై ద్వారా రాష్ట్రంలోని నిరుద్యోగ యువత యొక్క నైపుణ్యాలను మెరుగుపరిచే ఉద్దేశంతో అవసరమైన నైపుణ్య శిక్షణలను అందించడం ద్వారా, వారి నైపుణ్యాలకు అనుగుణంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలను అందించడమే లక్ష్యంగా స్కిల్ హబ్ లను ప్రతిష్టాత్మకంగా ప్రారంభించడం జరిగిందని అసిస్టెంట్ డైరెక్టర్ గోవిందరాజులు ఒక పత్రిక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుంతకల్లు పట్టణంలో స్థానిక నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ (ఎన్ ఏ సి) ట్రైనింగ్ సెంటర్ ను పట్టణంలోని గుత్తి రోడ్డులో గల పిడబ్ల్యూడి ఆఫీస్ నాక్ శిక్షణ కేంద్రం నందు ల్యాండ్ సర్వేయర్, అసిస్టెంట్ ప్లంబర్ జనరల్, ఎలక్ట్రీషియన్ కోర్స్ లకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని, నిరుద్యోగులు ఆధార్ కార్డు, చదువుకున్న సర్టిఫికెట్స్, బ్యాంక్ బుక్ మొదటి పేజీ, బయోడేటా, పాస్ పోర్ట్ సైజ్ ఫోటోస్ రెండు తీసుకొని రావాలన్నారు. కావున నిరుద్యోగ యువతీ, యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా అసిస్టెంట్ డైరెక్టర్ గోవిందరాజులు కోరారు. పూర్తి వివరాల కొరకు ఫోన్ నెంబర్ 9908620306కు సంప్రదించాలని కోరారు.

## కేజీబీవీ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, జూనియర్ కాలేజీలో మెగా పేరెంట్- టీచర్ ఆత్మీయ సమావేశ కార్యక్రమాలు

### పాల్గొన్న అధికారులు, నాయకులు



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండలంలోని కేజీబీవీ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మెగా పేరెంట్స్ టీచర్ ఆత్మీయ సమావేశ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల తహసిల్దార్ అనిల్ కుమార్, ఎంఈఓ హరికృష్ణ, టిడిపి జిల్లా కార్యదర్శి మల్లికార్జున, కళాశాల ప్రిన్సిపాల్ సుబ్రహ్మణ్యం, ప్రధానోపాధ్యాయులు వెంకట ప్రసాద్, ఎస్ ఓ నాగరత్నం బాయి విద్యార్థులు పాల్గొని కార్యక్రమం నిర్వహించారు. ముందుగా పూజా కార్యక్రమం నిర్వహించి, ప్రార్థన కార్యక్రమంతో మొదలుపెట్టి, అనంతరం విద్యార్థులు వారి తల్లిదండ్రులకు కాళ్ళకి నమస్కరించి తల్లికి వందనం చేయడం జరిగింది. పాఠశాల నిర్వహించిన వ్యాసరచన పోటీలలో నాయకులు అధికారుల చేతులమీదుగా బహుమతులు అందించడం జరిగింది. అనంతరం నాయకులు అధికారులు మాట్లాడుతూ తల్లితండ్రులకు తమ పిల్లల చదువులు భారం కాకూడదనే తల్లికి వందనం పథకం ద్వారా ఆర్థిక సాయం చేస్తున్నారని, ఇప్పుడు డొక్కా సీతమ్మ పేరు మధ్యాహ్న బడి భోజనానికి పెట్టాం, సర్వేపల్లి రాధాకృష్ణన్ పేరు విద్యార్థి కిట్ల లకు పెట్టామన్నారు. గతంలో ప్రభుత్వ కళాశాలలో ఎక్కువ మంది విద్యార్థులు చదువుకునే వారిని, ఇప్పుడు తక్కువ మంది చదువుతున్నారని, విద్యార్థుల సంఖ్య పెంచడానికి, హాస్టల్ వసతి కల్పించే విధంగా ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపి హాస్టల్ వచ్చే విధంగా కృషి చేస్తామన్నారు. ఇప్పుడున్న ప్రభుత్వ పాఠశాలలు కార్పొరేట్ పాఠశాలలో ఉండే విధంగా సౌకర్యాలు ఉన్నాయని తెలిపారు. విద్యార్థులు బాగా చదివి తల్లిదండ్రులకు, చదువు చెప్పిన ఉపాధ్యాయులకు పేరు తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో లెక్చరర్లు చౌడన్న, శివయ్య, శైలబాయి, చిరంజీవి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, కేజీబీవీ కళాశాల ఉపాధ్యాయురాలు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మహిళలు పేదరికం నుంచి తలెత్తి నిలవాలి..

» మొదటి పేజీ తరువాయి

ఆదర్శంగా మారుతుంది" అని మంత్రి పేర్కొన్నారు. ఆధునిక సాంకేతికతను వినియోగించి, తక్కువ భూమిలోనూ అధిక లాభాన్ని సాధించవచ్చని, దీనివల్ల చిన్న రైతులకు అనేక అవకాశాలు ఉన్నాయని తెలిపారు. మహిళా సంఘాల సాధికారతపై మాట్లాడుతూ.. మన సోదరీమణులు ఇప్పుడు స్వయం సమర్థులవుతున్నారు. ఎవరి మీదా ఆధారపడకుండా, గౌరవంగా జీవించేందుకు ముందడుగు వేస్తున్నారు. పేదరికం నుంచి బయటపడుతూ, సమాజంలో తలెత్తి నిలవాలన్న సంకల్పంతో పని చేస్తున్నారు. ఇది ఎంతో అభినందనీయమన్నారు. తాను మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ప్రారంభించిన "లాడ్లీ బహనా యోజన"ను గుర్తు చేస్తూ, మహిళల సాధికారతకు నేను ప్రాధాన్యం ఇచ్చాను,రైతుల సేవ చేయడం అంటే నాకు భగవంతుని సేవ లాంటిది అని మంత్రి అన్నారు. ఈ సందర్భంగా పుట్టపర్తి, అనంతపురం జిల్లాలకు చెందిన 53,746 ఎస్హెచ్జి సభ్యులకు రూ.437.09



కోట్ల బ్యాంకు లింకేజ్ చెక్కును అందించారు. అంతకు ముందు పెదబల్లి గ్రామంలో సేంద్రీయ పద్ధతిలో సాగు చేసిన మిశ్రమ పంటను పరిశీలించారు. అలాగే వర్షాభావం వల్ల ఎండిన పంటలపై ఏర్పాటు చేసిన ఛాయా చిత్ర ప్రదర్శనను తిలకించారు. ముందుగా ఎస్హెచ్జి మహిళల ప్రార్థనతో కార్యక్రమం ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో జేసి అభిషేక్ కుమార్, భారత ప్రభుత్వ రైతుల సంక్షేమ శాఖ జాయింట్ సెక్రటరీ పేర్ని దేవి, రాష్ట్ర సెర్ప్ సీఈఓ కరుణ, ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వపు అగ్రికల్చర్ ,మార్కెటింగ్ , సహకార సంస్థ చైర్మన్ టి. విజయ్ కుమార్, డిఆర్డీఏ పీడీ నర్సయ్య, రైతులు, మహిళా సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నతంగా చదివి గొప్ప ప్రయోజకులు కావాలి

### తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలి - జయన్న

### ఘనంగా గురు పౌర్ణమి మహోత్సవం

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** మెగా పేరెంట్స్ టీచర్ మీటింగ్ 2.0లో భాగంగా రజాపురం అంబేద్కర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ నాగజ్యోతి ఆహ్వానం మేరకు పట్టణంలో స్థానిక యువశక్తి కంప్యూటర్ శిక్షణ సంస్థ డైరెక్టర్ టి జయన్న ముఖ్య అతిథిగా మరియు ఏ ఎస్ ఐ మాణిక్యం హాజరయ్యారు. పాఠశాల విద్యార్థులు మరియు సిబ్బంది జయన్న కు ఘన స్వాగతం పలికారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు ప్రాథమిక దశ నుండి పాఠశాలలో మంచి క్రమశిక్షణ మరియు నైతిక విలువలతో కూడిన చదువు చదువుకొని గొప్ప ప్రయోజకులు కావాలని, మిమ్మల్ని కన్నవారికి, ఉన్న ఊరికి, ఉపాధ్యాయులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. ఉన్న స్థాయి నుంచి ఉన్నత స్థాయికి చేరుకోవడానికి నిరంతర శ్రమ పట్టుదల కృషి అవసరమని తెలిపారు. మారుతున్న టెక్నాలజీ పరంగా ప్రతీ ఒక్కరూ సాంకేతిక పరిజ్ఞానాన్ని అలవరుచుకొని నూతన నైపుణ్యాలను పెంపొందించుకోవడానికి నిరంతరం ప్రయత్నిస్తూ ఉండాలని చెప్పారు. అదేవిధంగా కురుగుంట గురుకుల పాఠశాల కు కూడా మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగుకు జయన్న హాజరై



విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్య కు మంచి ప్రాధాన్యత ఇస్తూ విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తూనే ఉంది దీనిని ఉపయోగించుకుని ముందుకు వెళ్ళాలని తెలిపారు. ఏ ఎస్ ఐ మాణిక్యం మాట్లాడుతూ చిన్నప్పటి నుంచి డ్రగ్స్, మత్తు పదార్థాలు కు దూరంగా చెడు అలవాట్లు వ్యసనాలకు బానిస కాకుండా ఉన్నత స్థాయికి చేరుకోవడానికి నిరంతర కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం తల్లిదండ్రులకు విద్యార్థుల చేత పాదాభివందనం చేయించారు. ప్రోగ్రాం ఏర్పాట్లను పాఠశాల కమిటీ చైర్మన్ వరలక్ష్మి ఆదినారాయణ, వైస్ చైర్మన్ పులికొండ దగ్గర ఉండి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. అలాగే పట్టణంలో శ్రీ అరుణ జ్యోతి ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు కరస్పాండెంట్ ఆర్ రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో మెగా పేరెంట్స్ టీచర్ మీటింగ్ 2.0 నిర్వహించడం జరిగింది. అలాగే కసాపురం రోడ్ లోని ప్రతిభ వికాస్ స్కూల్ నందు ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పత్తి హిమబిందు, హెడ్ మాస్టర్ భువన్ కుమార్, రెండో వార్డ్ కౌన్సిలర్ మెహర్ నిషా బేగం పాల్గొన్నారు.

## బెలుగుప్ప మండలంలో ఘనంగా గురు పౌర్ణమి మహోత్సవం



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని బెలుగుప్ప, నక్కలపల్లి గ్రామాలలో షిరిడి సాయి బాబా దేవాలయాల్లో గురు పౌర్ణమి మహోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. గురుబ్రహ్మ గురుర్విష్ణు: గురుదేవో మహేశ్వరః గురు సాక్షాత్ పరబ్రహ్మ తస్మైశ్రీ గురువే నమః "గు" శబ్దం అంధకారాన్ని తెలుపుతుంది," రు" శబ్దం అంధకారాన్ని తొలగిస్తుంది, అజ్ఞానమనే అనే అంధకారాన్ని తొలగించి మనకు జ్ఞానాన్ని ప్రసాదించేది గురువు, అజ్ఞానాన్ని పారదోలి జ్ఞానాన్ని అందించే గురువును ఎప్పుడు గౌరవించాలి ఇంతటి ఆది గురువుని పూజించడం మన కర్తవ్యం ఈ కర్తవ్యాన్ని తరువాత తరాలవారికి అందించడం మన ధర్మం. గురు పౌర్ణమి సందర్భంగా మండల పరిధిలోని బెలుగుప్ప, నక్కలపల్లి గ్రామాలలో శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయంలో విశేష పూజా కార్యక్రమం నిర్వహించారు. షిరిడి సాయిబాబాకు కాకడ హారతి శ్రీ మహాగణపతి పూజ, ఏక వారా పంచామృత అభిషేకం, అష్టోత్తర నామ పూజ, మహా మంగళహారతి, తీర్థ ప్రసాద వినియోగం, మధ్యాహ్న హారతి, అనంతరం సాయంత్రం బెలుగుప్ప, నక్కలపల్లి గ్రామాలలో శ్రీ షిరిడి సాయిబాబా ఉత్సవ విగ్రహానికి, చిత్రపటానికి సుందరంగా పూలమాలతో అలంకరించి, పూలతో అలంకరించిన ప్రత్యేక వాహనంలో మేళ తాళాలతో డప్పులతో గ్రామోత్సవ ఊరేగింపు అంగరంగ వైభవంగా నిర్వహించారు. మండల చుట్టపక్కల గ్రామాల నుంచి భక్తులు వచ్చి స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. వచ్చిన భక్తులకు ఉదయం నుంచి రాత్రి వరకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. రాత్రి 9గంటలకు నుండి భజన కార్యక్రమం నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఆలయ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

## ఆదర్శ భారతి సొసైటీ అధ్యక్షులుగా కందూరు చంద్రశేఖర గుప్తా



**కణేకల్, మేజర్ న్యూస్ :** కణేకల్ ఆదర్శభారతి సొసైటీ అధ్యక్షులుగా కందూరు చంద్రశేఖర్ గుప్తా గురువారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు కందురు చంద్రశేఖర్ గుప్తా మాట్లాడుతూ నా నమ్మకంతో ఇంత పెద్ద బాధ్యతను అప్ప చెప్పినందుకు నా సాయశక్తుల రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సమస్యను త్వరగా పరిష్కరించే అంతగా కృషి చేస్తానన్నారు.

## విద్యార్థులకు నగదు బహుమతి అందజేత



**కణేకల్, మేజర్ న్యూస్ :** కణేకల్లు మండలంలోని పూలచర్ల ఉన్నత పాఠశాలలో 10వ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన నలుగురు విద్యార్థులకు గోపులాపురం బసవరాజు నగదు బహుమతిని అందజేశారు. 543 మార్కులు సాధించిన అస్విత అనే విద్యార్థినికి 25 వేల రూపాయలు, 527 మార్కులు సాధించిన శ్రీ వల్లి కి 10 వేల రూపాయలు, 446 మార్కులు సాధించిన స్పందన, మారుతీ లకు 5వేలు చొప్పున అందజేశారు. ఈ కార్యక్రమంలో బషీర్ అహ్మద్, టీడీపీ నాయకులు నగేష్ రెడ్డి, ప్రభాకర్, సర్దార్, మంజు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో హింస కూటమి సంప్రదాయమా?

▸▸ మొదటి పేజీ తరువాయి

ఓదార్చారు. ఈ సందర్భంగా డాక్టర్ సాకే శైలజనాథ్ మాట్లాడుతూ.... మునుపెన్నడూ లేని విధంగా టిడిపి నాయకులు గ్రామాలలో ఈ తరహా ఫ్యాక్షన్ ను ప్రోత్సహించడం అత్యంత దుర్మార్గమని, దాడులకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు అధికారులు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. చెన్నం పల్లి గ్రామం సమస్యాత్మక గ్రామమన్న విషయం అధికార యంత్రాంగానికి పదేపదే తెలియజేసిన పట్టించుకోకపోవడం వల్లే ఇలాంటి సంఘటనలు మళ్లీమళ్లీ పునరావృతం అవుతున్నాయని, దాడికి పాల్పడిన వారిపై రాజకీయ పార్టీలకు అతీతంగా పోలీసులు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, గ్రామాల్లో శాంతి నెలకొనేలా తప్పు చేసిన వారిపై కఠినంగా వ్యవహరించాలని, సింగనమల నియోజకవర్గం లో ఇటీవల కాలంలో అవినీతి అక్రమాలు తరాస్థాయికి చేరాయని, మరియు ముఖ్యంగా ఉపాధి



హామీ పథకంలో హద్దులు లేని అవినీతి జరుగుతోందని, పనికి వెళ్ళని వారికి పని దినాలు వేసుకొని ప్రజాధనాన్ని అధికారం అండతో కొందరు లూటీ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. చెన్నంపల్లి గ్రామంలో జరిగిన దాడి చివరి దాడిగా ఉండాలని, మరోసారి ఇలాంటి సంఘటనలు పునరావృతం అయితే చూస్తూ ఉండే పరిస్థితి లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షులుగువ్వల శ్రీకాంత్ రెడ్డి, పుట్లూరుమహేశ్వర్ రెడ్డి ప్రజా ప్రతినిధులు, జిల్లా విభాగాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు

## జక్కలచెరువులో అత్మీయ సమావేశం



**గుత్తి, మేజర్ న్యూస్ :** విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని చదువుతో పాటు సమాజ జ్ఞానంతోనే విద్యార్థులు సర్వోతముఖాభివృద్ధి చెందుతారని పార్లమెంటు తెలుగుయువత ఆధికార ప్రతినిధి ప్రతాప్ అన్నారు. గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం అదేశాల మేరకు గుత్తి పామిడి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ సూచనలతో గురువారం మండ లంలోని జక్కలచేరువు గ్రామంలోని పాఠశాలలో నిర్వహించిన అత్మీయ సమా వేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం లో ఇంట్లో ఒక్కరికి డబ్బులు పంపిస్తే కూటమి ప్రభుత్వం ఆధికారం చేపట్టిన తర్వాత ఇంట్లో ఎంతమంది చదువుతుంటే అందరికీ తల్లికి వందనం పథకం తో డబ్బులు వేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకే దక్కుతుంద న్నారు. అదేవిధంగా సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థుల కిట్లు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఆదేవిదంగా విద్యార్థులకు మద్యాహ్నం భోజనం క్రింద నాణ్యమైన పౌష్టికాహారంతో నాణ్యమైన విద్యను అందించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. విద్యార్థులు భవిష్యత్తు కోసం విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రమణ, గోవర్ధన, నాగేంద్ర ప్రసాద్, రామాంజినేయులుతో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.



## మాజీ శాసనసభ్యులను కలిసిన వైకాపా నాయకులు

**యాడికి, మేజర్ న్యూస్ :** తాడిపత్రి మాజీ శాసనస భ్యులు కేతిరెడ్డి పెద్దారెడ్డిని గురువారం వైకాపా నాయ కులు మర్యాదపూర్వకంగా కలిశారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీగా నియమితులైన మాజీ జెడ్పిటిసి భోగాలగట్ట వెంకటరామిరెడ్డి పెద్దారెడ్డిని పూలమాలతోను శాలువాతోను ఘనంగా సత్కరించారు. తనకు ఈ బాధ్యతల అప్పగించడం పట్ల పెద్దారెడ్డికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సంజీవరాయుడుతో పాటు చలమారెడ్డి వైకాపా నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా గురు పౌర్ణమి



**పామిడి, మేజర్ న్యూస్ :** పట్టణంలోని దేవాలయాల్లో గురు పౌర్ణమి వేడుకలు గురు వారం ఘనంగా జరిగాయి. స్థానిక అనఘా ఆత్రేయ దత్తపాదుకా క్షేత్రంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వరాంజనేయస్వామికి పూజలు చేపట్టారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అలాగే భోగేశ్వరస్వామి దేవాలయ ంలో రక్తదాతలకు, సమాజ సేవకులను బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరిం చారు.

# ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు



**గుత్తి, మేజర్ న్యూస్ :** మండలంలోని చేర్లోపల్లి గ్రామ సమీంలోని సేవాఘడ్ శ్రీ సంత్ సేవాలాల్ మహా రాజ్ అలయం గురవారం గురుపౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అలయ ప్రధాన అర్చకులు మారుతి ప్రసాద్ వేకువజామున మహగణపతి హెూమం రక్షాబంధనం, కలశస్నాపనం, పంచామృతం అభిషేకం చేశారు. అనంతరం స్వామి వారికి పట్టం పుష్ప అలంకరణతో ప్రత్యేక అలంకరణ చేసి దూపదీపానైవైద్యం మహా మంగళహారతుల తో ప్రత్యేక పూజలు చేశారు. స్వామి వారిని పల్లకిలో ఊరేగింపు చేశారు. ఆలయం విచ్చేసిన భక్తులకు అన్న ప్రసాదం విచరణ చేశారు. ఈ వేడుకల్లో ట్రస్టు వైస్ ప్రసిడెంట్ కేశవనాయక్, జనరల్, సెక్రటరీ అశ్వర్ధనాయక్, ట్రెజరర్ బాలానాయక్, డాక్టర్ శ్రీరాములు, బంజారా గిరిజన సహకార సంస్థ డైరెక్టర్ రమేష్ నాయక్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# విశేష ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు అందజేత



**యాడికి, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని రాయలచెరువు ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలో పదవ తరగతి నందు మంచి మార్కులు సాధించిన విద్యార్థినులకు నగదు అందజేశారు. మేకలపల్లికి చెందిన అమిలినేని వెంకటనాయుడు జ్ఞాపకర్తం భార్య లక్ష్మిదేవి మొదటి బహుమతి 6000రూపాయలు యాస్మిన్ ఐఐఐటిలో విద్యనభ్యసించేందుకు ఎంపికైన శుభ సందర్భముగా ఈ నగదును అందజేసినట్లు వారు తెలిపారు. రాయలచెరువు లయన్స్ క్లబ్ సభ్యులు 4000రూపాయలు భాగ్యలక్ష్మి అను విద్యార్థినికి అందజేశారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ సభ్యులు రామనాథ్, అల్లాబకష్, సత్యనారాయణ, శేఖర్, సూర్యనారాయణ, జయరామిరెడ్డి, ఇస్మాయిల్, భాస్కరరెడ్డి, తదితరులు పాల్గొనడం జరిగింది.

## బెరాకా వృద్ధాశ్రమ కొనసాగింపు కోసం పోరాడుతూ గుండెపోటుతో వృద్ధుడు మృతి



**కూడేరు మేజర్ న్యూస్ :** కూడేరు మండలం గొట్టుకూరు గ్రామపంచాయతీ నందు ఉన్న బెరాక వృద్ధాశ్రమంలో వృద్ధుడు మంగళవారం మృతి చెందాడు. గత వారం నుంచి అధికారులు బె రాక వృద్ధ ఆశ్రమాన్ని ఖాళీ చేయమని చెప్పడంతో. అక్కడ ఉన్న వృద్ధులు చావనన్న చస్తాం గానీ ఆశ్రమాన్ని ఖాళీ చేయము అని దీక్షకు కూర్చున్న విషయం తెలిసిందే. మరి అందులో ఉన్న వృద్ధుడు బుధవారం మరణించడం కూడేరు మండల వ్యాప్తంగా చర్చినీయం శం అయింది. ఈ ఆశ్రమంలో ఎంతోమంది అనాధలు ఇతర ప్రాంతాలకు చెందిన అనాధలు వాళ్లు ఇక్కడ ఆశ్రమాన్ని పొందుతున్నారు. జిల్లా కలెక్టర్ గారు ఇక్కడ ఉన్న వృద్ధుల పరిస్థితిని చూసి దయ చూపాలని లేదంటే ఇక్కడే మా ప్రాణాలు అర్పించడం తప్ప వేరే దారి లేదు అని అనాధ వృద్ధులు కోరుకుంటున్నారు.

# స్క్రీన్ అకాడమీ ద్వారా విస్తృత అవకాశాలు..

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** సినిమాలో కొత్త ప్రతిభను ప్రోత్సహించటమే లక్ష్యంగా మార్గదర్శక లాభాపేక్షలేని కార్యక్రమం అయిన స్క్రీన్ అకాడమీని ఇండియన్ ఎక్స్ప్రెస్ గ్రూప్, స్క్రీన్ ప్రారంభించినట్లు ప్రకటించాయి. కేన్స్, ఆస్కార్ విజేతలు, గునీత్ మోంగా, పాయల్ కపాడియా, రెసుల్ పూకుట్టి, ప్రముఖ స్క్రీన్ రైటర్ అంజుమ్ రాజబలి వంటి వారు మార్గదర్శకులుగా తమ సేవలను అందిస్తున్న ఈ అకాడమీ, భారతదేశంలోని అగ్రశ్రేణి చలనచిత్ర సంస్థలతో కలిసి పనిచేయనుంది. లోధా ఫౌండేషన్ వ్యవస్థాపక పోషకుడు అభిషేక్ లోధా మద్దతుతో స్థాపించబడిన స్క్రీన్ అకాడమీ, వారి చలనచిత్ర పాఠశాలలు నామినేట్ చేసిన విద్యార్థులకు ఏటా పోస్ట్ గ్రాడ్యుయేట్ ఫెలోషిప్లను అందిస్తుంది. దరఖాస్తు ప్రక్రియ కోసం డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ డాట్ స్క్రీన్ అకాడమీ డాట్ ఓఆర్జి ని సందర్శించాలని కోరారు.

# రాష్ట్ర భవిష్యత్తు కోసం ఆలోచించే గొప్పనేత చంద్రబాబు..

▸▸ మొదటి పేజీ తరువాయి

నారా లోకేష్ తీసుకు వచ్చిన ఏపీ విద్యా విధానాలపై ఇతర రాష్ట్రాలు దృష్టి సారించాయని, తల్లికి వందనం ఆంధ్రప్రదేశ్ లో తప్ప దేశంలో ఎక్కడా లేదన్నారు. చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఎమ్మెల్యేగా పనిచేయడం తన అదృష్టం అన్నారు. ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి ఈ ప్రాంతానికి రావడం వల్ల నియోజకవర్గ రూపురేఖలు మారనున్నాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈరోజు ఈ పథకానికి తల్లికి వందనం అని పేరు పెట్టడం వెనుక ఎంతో ప్రత్యేకత ఉందన్నారు. జీవితంలో తల్లికి ప్రత్యేక స్థానం ఉందన్నారు. ఎన్నో త్యాగాలు చేసి నవమాసాలు మోసి బిడ్డకు జన్మనిచ్చి ఊపిరి ఇచ్చేదే తల్లి,బిడ్డను కంటికి రెప్పలా కాపాడేది తండ్రి, శ్రేయస్సు కోసం ఎల్లప్పుడూ కష్టపడే వ్యక్తి గురువు అని ఎమ్మెల్యే పల్లె సింధూర ప్రత్యేకతను తెలియజేశారు.

## విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల పాత్ర కీలకమైంది : ఎస్ఐ శివ



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో శ్రీ శ్రీనివాస విద్యానికేత న్ పాఠశాలల్లో పేరెంట్స్-టీచర్స్ 2.0 సమావేశాలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్సై శివ పాల్గొనగా, పాఠశాల కరెస్పాండెంట్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థుల్లో నూతన ఉరవడిని తీసు కురావాలని ఉద్దేశంతో ఈ మెగా పిటిఎం 2.0 కార్యక్రమం చేపట్టార న్నారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి సంబంధించి విషయాలు తెలుసుకో వాలంటే ఖచ్చితంగా ఇలాంటి తల్లిదండ్రుల ఉపాధ్యాయ సమావేశం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. విద్యార్థులను తీర్చిదిద్దడంలో తల్లిద ండ్రులు ఉపాధ్యాయుల పాత్ర కీలకమైనదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## తగ్గుపర్తి గ్రామంలో మొక్కలు నాటే కార్యక్రమం



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని తగ్గుపర్తి గ్రామంలో జిల్లా పరిషత్ హై స్కూల్ ఆవరణంలో మెగా పేరెంట్స్ టీచర్స్ కార్యక్రమంలో భాగంగా పాఠశాల ఆవరణలో సర్పంచ్ దబ్బర మౌనిక ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టడం జరిగింది. ప్రతి ఒక్కరు కూడా మొక్కలు నాటలని తల్లిదండ్రులకు తెలపడమైనది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మీనారాయణ, ఈ ఓ ఆర్ డి శివరంజని పంచాయతీ కార్యదర్శి వర్ల శంకర్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, సచివాలయం సిబ్బంది, స్కూల్ పేరెంట్స్, గ్రామ నాయకులు మాజీ సింగల్ విండో అధ్యక్షులు వెంకట నాయుడు, కాంట్రాక్టర్ రఘు రామ్, క్షేత్ర సహాయకులు వన్నూర్ స్వామి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఫైసల్ డెకాయిట్!

▸▸ మొదటి పేజీ తరువాయి




ఇదే విషయంపై "మేజర్ న్యూస్" జూన్ 23న **డెకాయిట్ నాయుడు ప్రవృత్తి 420 చీటీల మోసం** అంటూ ఒక కథనాన్ని ప్రచురించాము. ఈ కథనంపై బాధితులు సంతోషపడినా ఆ డెకాయిట్ బడిపంతులు నాయుడు మాత్రం రాజకీయ అధికార, పలుకుబడి తనకు ఉందంటూ పలువురి వద్ద బీరాలు పలుకుతున్న విషయాన్ని మేజర్ న్యూస్ మళ్లీ మరో కథనం రూపంలో జూన్ 28న రూ. 10కోట్లు మేసి, రూ, మూడు కోట్లు ఖర్చు పెట్టా నన్ను ఎవరు ఏమి చేయలేరు అంటూ సవాల్ విసరడాన్ని మేజర్ న్యూస్ కథనం రూపంలో పొందుపరిచింది. అయితే ఈ కథనాలకు జిల్లా పోలీసు యంత్రాంగం స్పందించి బడిపంతులు డెకాయిట్ నాయుడు పై చార్జ్ షీట్ నమోదు చేస్తున్నట్లు డి.ఎస్.పి ఫోన్ ద్వారా తెలియజేశారు. ఇదే విషయంపై సంబంధిత సర్కిల్ ఇన్స్పెక్టర్ కు తక్షణం చర్యలు తీసుకునేలా ఛార్జ్ షీట్ నమోదు చేయాలని ఆదేశించిన విషయాన్ని గుర్తు చేశారు. అయితే మరోసారి జిల్లా పోలీసులు ఈ నిర్ణయం తీసుకోవడం పట్ల మోసపోయిన బాధితులు మళ్లీ ఆనందంలో మునిగిపోతున్నారు. ఇలాంటి మోసపూరిత ఉద్యోగులపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరించినప్పుడే మరొకరు ఇలాంటి మోసపూరిత ప్రవృత్తులకు పాల్పడరని బాధితులు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు.

### మళ్లీ కాపాడేందుకు ఓ ప్రజా ప్రతినిధి సంఘపు నాయకుడి విశ్వప్రయత్నం

అయితే 420 వ్యవహారాలకు పాల్పడి ప్రజలను, ప్రముఖులను మాయమాటలతో చిట్స్ పేరిట మోసం చేస్తున్న ఆ బడిపంతులను మళ్లీ కాపాడేందుకు ఓ ప్రజా ప్రతినిధి, ఆ టీచర్స్ యూనియన్ నాయకుడు (రామ ) విశ్వ ప్రయత్నం చేస్తున్నారన్న విషయం కూడా తెలిసింది. అయితే జిల్లా పోలీసు యంత్రాంగం మాత్రం ఇలాంటి వారిని వదిలే ప్రసక్తి లేదని ఎంత ఒత్తిడి వచ్చినా చర్యలు తప్పవని ఘాటుగానే హెచ్చరిస్తున్నారు. ఇదిలా ఉంటే ఛార్జ్ షీట్ నమోదు తర్వాత విద్యాశాఖ అధికారులు ఏ మేరకు చర్యలు తీసుకుంటారో అన్నది తెలియాల్సి ఉంది. ఎందుకంటే ఇదివరకే ఆ డెకాయిట్ నాయుడు అందరికీ భారీగా రూ. లక్షల్లో ముడుపులు అందజేశాను నన్ను ఎవరు ఏమి చేయలేరు అన్న అహంతో ఉన్నారని, మరి ఆ 420 బడిపంతులు పై తీసుకునే చర్యల ఆధారంగానే అటు ప్రభుత్వానికి ఇటు పాలక అధికారులకు కూడా మంచి పేరు వచ్చే అవకాశం ఉందని పలువురు ప్రముఖులు తమ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## మినీ ట్రక్ ఎస్ ప్రోను ఆవిష్కరించిన టాటా మోటార్స్..

### 1250 టచ్ పాయింట్లు లేదా ఆన్లైన్ బుకింగ్ సౌలభ్యం

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : టాటా మోటార్స్ సరికొత్త టాటా ఏస్ ప్రోను ప్రారంభించడం ద్వారా కార్గో మొబిలిటీలో కొత్త మైలురాయిని సృష్టిస్తూ, చిన్న కార్గో మొబిలిటీలో పరివర్తన యుగానికి నాంది పలికింది. కేవలం రూ.3.99 లక్షల సాటిలేని ప్రారంభ ధరతో, టాటా ఏస్ ప్రో భారతదేశంలో అత్యంత సరసమైన నాలుగు చక్రాల మినీ ట్రక్. ఇది అసాధారణ సామర్థ్యం, సాటిలేని బహుముఖ ప్రజ్ఞ, ఉన్నతమైన విలువను అందిస్తుంది. కొత్త తరం వ్యవస్థాపకులకు సాధికారత కల్పించడానికి రూపొందించబడిన టాటా ఏస్ ప్రో పెట్రోల్, రెండు రకాల ఇంధనం ( సిఎన్జి ం పెట్రోల్), ఎలక్ట్రిక్ వేరియంట్లలో లభిస్తుంది - ఇది వినియోగదారులకు వారి వ్యాపార అవసరాలకు అనువైన ఉత్పాదనను ఎంచుకునే సౌలభ్యాన్ని అందిస్తుంది. దేశవ్యాప్తంగా ఉన్న టాటా మోటార్స్ 1250 వాణిజ్య వాహనాల అమ్మకాల టచ్ పాయింట్లలో లేదా టాటా మోటార్స్ ఆన్లైన్ అమ్మ కాల ప్లాట్ఫామ్ అయిన ఫ్లీట్ వెర్స్లో కస్టమర్లు తమకు నచ్చిన ఏస్ ప్రో వేరియంట్ను బుక్ చేసుకోవచ్చు.

# జర్నలిస్టుల సమస్యలపై ముఖ్యమంత్రికి విన్నపం..

**శ్రీసత్యసాయిజిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** మెగా పేరెంట్ టీచర్స్ మీట్ కార్యక్రమానికి కొత్తచెరువు విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు జర్నలిస్టుల సమస్యలను విన్నవిస్తూ ఏపీయూడబ్ల్యూజే నాయకులు గురువారం వినతిపత్రం సమర్పించారు. సత్యసాయి విమానాశ్రయంలో ముఖ్యమంత్రిని కలుసుకున్న ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు పుల్లయ్య, ప్రధాన కార్యదర్శి డి.బాబు, ఐజేయు కౌన్సిల్ సభ్యులు, పాత్రికేయులు ముఖ్యమంత్రిని కలిసి వినతి పత్రం సమర్పించారు. జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలో నూతన ప్రెస్ క్లబ్ నిర్మాణానికి స్థలం కేటాయించి భవన నిర్మాణం సత్వారం చేపట్టేలా చర్యలు తీసుకోవాలని,జర్నలిస్టులకు ఇంటి స్థలాల మంజూరు కోసం మీరు చూపిన చొరవకు ప్రత్యేక ధన్యవాదాలు తెలపగా, ముఖ్యమంత్రి స్పందిస్తూ ఎన్నో ఏళ్లుగా కలలు కంటున్న జర్నలిస్టుల స్వగృహ కల నెరవేర్చే విధంగా జర్నలిస్టులకు ఇంటి స్థలాలు కేటాయించి గృహ నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేసేలా ప్రత్యేక చొరవ చూపాలని అధికారులను ఆదేశించారు. గతంలో జర్నలిస్టులపై బనాయించిన అక్రమ కేసులను రద్దు చేయాలని,జర్నలిస్టులపై దాడులు పెరుగుతున్న తరుణంలో జర్నలిస్టుల రక్షణ కోసం జిల్లా స్థాయిలో "జర్నలిస్టులపై దాడుల నివారణ కమిటీని" ఏర్పాటు చేయాలని,అక్రిడేషన్ మంజూరు పై ఆంక్షలు ఎత్తివేసి ఎటువంటి జాప్యం లేకుండా వర్కింగ్ జర్నలిస్టులందరికీ సత్వరమే అక్రిడేషన్ కార్డులు అందే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని, ఇప్పటికే దేశం లోని పలు రాష్ట్రాలు జర్నలిస్టులకు పెన్షన్ విధానాన్ని అమలు చేస్తున్న దృష్ట్యా మన రాష్ట్రంలో కూడా సుదీర్ఘ కాలం పాటు (20 సంవత్సరాల పైబడ్డ)జర్నలిజం వృత్తిలో పనిచేస్తున్న సీనియర్ జర్నలిస్టులకు పెన్షన్ విధానం అమలు



చేయాలని కోరారు.అరకొర గౌరవ వేతనంతో జర్నలిస్టులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నందున జర్నలిస్టుల పిల్లలకు కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఉచిత విద్యను అందించి ఆదుకోవాలని,జర్నలిస్టుల ఆరోగ్య భద్రత కోసం ఆరోగ్య భీమా కార్డులు అన్ని కార్పొరేట్ ఆసుపత్రులలో పటిష్టంగా అమలయ్యే విధంగా చూడాలన్నారు.విధి నిర్వహణలో జర్నలిస్టు ఆకస్మికంగా మృత్యువాత పడితే ఆ కుటుంబ భద్రత కోసం ప్రత్యేక బీమా సౌకర్యం కల్పించడంతోపాటు, ఆ కుటుంబంలోని పిల్లల విద్యాభివృద్ధికై కార్పొరేట్ విద్యా సంస్థలలో ఉచిత విద్యను అందించే విధంగా ఆదేశాలు జారీ చేయాలని, గతంలో అక్రిడేషన్ కలిగిన జర్నలిస్టులకు రైల్వే ప్రయాణం నందు 50 శాతం రాయితీతో రైల్వే పాసులు జారీ చేసేవారని, ఆ పథకాన్ని తిరిగి పునరుద్ధరించే విధంగా ప్రత్యేక చొరవ చూపాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగులైన భార్య భర్తలకు బదిలీలకు వర్తించే విధంగా జర్నలిస్టుల జీవిత భాగస్వాములకు సహితం ఈ అవకాశాన్ని కల్పించాల్సిందిగా కోరుతున్నామన్నారు.





# విద్యార్థులు సత్ప్రవర్తనతో మెలగాలి...

## తల్లిదండ్రుల ఆశయాలను విద్యార్థులు నెరవేర్చాలి

**ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్**

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** విద్యార్థులు సత్ప్రవర్తనతో మెలిగి ఉన్నత చదువులు చదివి తమ తల్లిదండ్రుల ఆశలను నెరవేర్చాలని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ అన్నారు. స్థానిక బాలురు, బాలికల జూనియర్ కళాశాల, ఎస్.కె ఉన్నత పాఠశాల గురువారం సంయుక్తంగా నిర్వహించిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశానికి ( మెగా పీ టీ ఎం 2.0) మంత్రి కేశవ్, జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలో మరో రికార్డుకు రంగం సిద్ధమైందని, ఒకే రోజు రెండు కోట్ల మందితో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశాన్ని ప్రభుత్వం నిర్వహించడం ఇప్పటిదాకా దేశంలో ఎక్కడా లేదన్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, పాఠశాల యాజమాన్య కమిటీలు, ఉద్యోగులు, అధికారులు, దాతలు, పూర్వ విద్యార్థులు అందరిని ఒక చోటుకు తీసుకొచ్చే గొప్ప ఆలోచనతో ఈ బృహత్తర కార్యక్రమాన్ని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ తీసుకురావడం అభినందనీయమని కొనియాడారు. సమాజ భాగస్వామ్యంతోనే విద్య - వికాసం సాధ్యమని, స్వర్ణాంధ్ర 2047 కలల సాకారానికి బడివైపు అడుగు వేసి విద్యార్థుల భవితకు బాటలు వేయాలన్న విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ స్ఫూర్తిని మనందరం కొనసాగించాలని గుర్తు చేశారు. తల్లిదండ్రులు తమ పిల్లలను బాగా చదువుకునే విధంగా పర్యవేక్షణ ఉండాలన్నారు. ఉపాధ్యాయులు కూడా విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాలు గ్రహించి వారిని ఉత్తమ పౌరులుగా తీర్చి దిద్దేందుకు కృషి చేయాలని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో విద్యాభివృద్ధికి అనేక చర్యలు చేపడు తున్న చెప్పారు. రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ జిల్లా అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ తొలుత గురుపౌర్ణమి పురస్కరించుకొని గురువులందరికీ నమస్సుమాంజలులు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలిపారు. పిల్లల భవిష్యత్తు కోసం రాష్ట్ర విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ విప్లవాత్మకమైన సంస్కరణలతో అనేక పథకాలను అమలు చేస్తున్నట్లు చెప్పారు. అనంతరం మంత్రి, కలెక్టర్ చేతుల మీదుగా విద్యార్థులకు మొక్కలను పంపిణీ చేశారు. విద్యార్థులతో కలిసి సహపంకి భోజనంలో పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ తిప్పే నాయక్, తహసిల్దార్ ఎస్. మహబూబ్ బాషా, ఎంపీడీవో రవి ప్రసాద్, బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వి.హెచ్ షాషావలి, బాలుర జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ కృష్ణమూర్తి, ఉన్నత పాఠశాల హెచ్ఎం సత్యనారాయణ, ఎంఈఓ లు ఈశ్వరప్ప, రమాదేవి, మండల విస్తరణ అధికారి సతీష్ కుమార్, సీఐ మహానంది, తెదేపా నాయకులు దేవినేని పురుషోత్తం, రేగాటి నాగరాజు, ప్యారం కేశవానంద, జంగిడి గోవిందు, ఎర్రగుంట్ల వెంకటేశులు, మోపిడి కేశన్న, ఎం రామాంజనేయులు, వరప్రసాద్, వార్డు సభ్యులు నిరంజన్ గౌడ్, రామాంజనేయులు మాజీ వైస్ ఎంపీపీ పెద్దకోట్ల రాజేష్, పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ బి.గోపాల్ ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# తాడిపత్రిలో ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు

### శ్రీ శివ సాయి బాబా ఆలయంలో బాబాను దర్శించుకున్న ఎమ్మెల్యే జెసి

### భారీ సంఖ్యలో అన్నదానంలో పాల్గొన్న భక్తులు

**తాడిపత్రి మేజర్ న్యూస్:** తాడిపత్రి పట్టణంలో గురు పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గురు పౌర్ణమి సందర్భంగా గురువారం సంజీవ నగర్5వ రోడ్డులో ఉన్న శ్రీ శివ సాయి బాబా ఆలయంలో జెసి ఫ్యామిలీ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. వేడుకల్లో భాగంగా ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి బాబా ను దర్శించుకున్నారు. అర్చకులు బాబాకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అర్చకులు వేదమంత్రోచ్చరణతో ఆశీర్వదించి





తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే జెసి అస్మిత్ రెడ్డి భక్తుల కోసం బాబా దర్శనానికి ఏర్పాట్లను ఎస్పి రవీంద్రారెడ్డితో అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. అన్నదాన కార్యక్రమంలో భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. అలాగే కడప రోడ్డు నందు టిడిపి నాయకులు చింబిలి వెంకట రమణ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గురుపార్ణమి వేడుకల్లో ఎమ్మెల్యే జెసి అస్మిత్ రెడ్డి పాల్గొన్నారు. అలాగే పట్టణంలోని శివాలయం రోడ్డులో ఉన్న సాయిబాబా ఆలయంలో గురు పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. భక్తులు సౌకర్యార్థంగా స్వామివారి దర్శించుకోవడానికి ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేశారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని బాబాను దర్శించుకుని, మొక్కులు చెల్లించుకున్నారు. అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబుకు స్వాగతం పలికిన ఎమ్మెల్యే



కదిరి, మేజర్ న్యూస్ : రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కొత్తచెరువులో విద్యార్థుల తల్లిదండ్రులతో నిర్వహిస్తున్న ఆత్మీయ సమావేశానికి రావడం జరిగింది. ముఖ్యమంత్రి రాక సందర్భంగా పుట్టపర్తి విమానాశ్రయం నందు ముఖ్యమంత్రి చంద్రబాబుకు కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ స్వాగతం పలికారు. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబుతో పాటు ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ కొత్తచెరువు మండల కేంద్రానికి తరలి వెళ్లారు.

## ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేయడం పట్ల ఎస్పీ కృతజ్ఞతలు



పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్ : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పర్యటన విజయవంతం చేయడం పట్ల జిల్లా పోలీస్ యంత్రాంగం, అధికారులు, ప్రజాప్రతినిధులు మీడియా ప్రతినిధులకు జిల్లా ఎస్పీ వి .రత్న కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ శ్రీ సత్యసాయి జిల్లా కొత్తచెరువులో గురువారం జూనియర్ కళాశాల బాలుర , బాలికల పాఠశాలల్లో జరిగిన మెగా పేరెంట్స్ ,తల్లికి వందనం కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం పర్యటనలో పటిష్టమైన పోలీస్ భద్రత ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. ఎక్కడ ఎటువంటి సమస్యలు తలెత్తకుండా భద్రతపరంగా అన్ని చర్యలు చేపట్టామన్నారు ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా జిల్లా పోలీసు యంత్రాంగం , అన్ని శాఖల అధికారులు ,సహకారంతో సీఎం పర్యటన విజయవంతం కావడం పట్ల ఎస్పీ కృతజ్ఞతలు తెలిపారు.

## గురు పౌర్ణమి సందర్భంగా ఆలయాలలో ప్రత్యేక పూజలు



హిందూపురం కల్చరల్ మేజర్ న్యూస్:–స్థానిక పట్టణంలోని సాయిబాబా ఆలయాలను ప్రత్యేకంగా పుష్పాలతో అలంకరించారు. భక్తులు ఉదయం నుండే పెద్ద ఎత్తున షిరిడి సాయి ఆలయాలకు పోటెత్తారు, భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు భక్తులకు ప్రత్యేకంగా అన్నదానం, ప్రసాద వితరణ కార్యక్రమాలను దేవాలయాల వద్ద అందించారు. ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పోలీసు బందోబస్తు నిర్వహించారు.సాయిబాబా ఆలయాలతో పాటు అన్ని ఆలయాలలోనూ భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## 24వ వార్డులో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం



కదిరి టౌన్, మేజర్ న్యూస్ :పట్టణంలోని 24వ వార్డులో అవార్డు కౌన్సిలర్ అల్ఫా ముస్తఫా గురువారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఆదేశాల మేరకు వార్డు లో సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని కౌన్సిలర్ అల్ఫా ముస్తఫా తెలిపారు. వార్డు పరిధిలో ఇంటింటికి వెళ్లి సంవత్సర కాలంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, వివరించినట్లు ఆయన పేర్కొన్నారు. రానున్న రోజుల్లో కదిరి మున్సిపాలిటీ మరింత అభివృద్ధి చెందడానికి ఎమ్మెల్యే చర్యలు చేపట్టారని ఆయన తెలిపారు. ఇంటింటా కరపత్రాలను కౌన్సిలర్ టిడిపి నాయకులు పంపిణీ చేశారు.

## యువతి అదృశ్యం.. 24 గంటలలో ఛేదించిన ఎస్సై

పెద్దవడుగూరు మేజర్ న్యూస్ మండల పరిధిలోని క్రిష్టిపాడు గ్రామానికి చెందిన యువతి అదృశ్యం అయినట్లు బుధవారం యువతి తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఎస్ఐ ఆంజనేయులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. గజరాంపల్లి గ్రామ పరిధిలోని గ్రీన్ వ్యాలీ గార్మెంట్ ఫ్యాక్టరీలో పనిచేస్తున్న బీహార్ కి చెందిన వ్యక్తితో యువతి సన్నితంగా ఉండటంతో అతని మాయమాటలతో అతడితో కలిసి వెళ్లినట్లు గుర్తించిన పోలీసులు సాంకేతిక పరిజ్ఞానంతో కర్ణాటక రాష్ట్రంలోని ఆసన గ్రామ సమీపంలో ఉన్నట్లుగా తెలుసుకొని ప్రత్యేక బృందాన్ని పంపి యువతిని రక్షించి గురువారం సాయంత్రం తాసిల్దార్ ఉషారాణి సమక్షంలో వారి తల్లిదండ్రులకు అప్పగించారు. ఎస్సై ఆంజనేయులుకి అమ్మాయి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలియజేశారు

## విద్యార్థులకు బహుమతులు ప్రదానం



తనకల్లు, మేజర్ న్యూస్ :మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థి కొండ్ల చంద్రమోహన్ తన తల్లి పేరు మీద గల కొండ్ల జయమ్మ ట్రస్ట్ ద్వారా తను చదివిన పాఠశాల లో ప్రతి ఏడాది 10 తరగతిలో ఉత్తీర్ణులైన ముగ్గురి ని ఎంపిక చేసి మొదటి బహుమతి రూ. 10వేలు, 2వ బహుమతి రూ. 7 వేలు, 3వ బహుమతి రూ.5 వేలు ప్రోత్సాహం కింద గురువారం తహశీల్దార్ షాబుద్దీన్, ఎంపీడీవో రామా నాయక్, ట్రస్ట్ ప్రతినిధి యోగి, ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు వెంకట చలపతి చేతుల మీదుగా అందించారు. ఉపాధ్యాయులు, విద్యార్థుల, తదితరులు పాల్గొన్నారు.

# అనంతలో వడ్డీ వ్యాపారుల మాయాజాలం

### – రూ.లక్షల స్కూల్ ఫీజులు కట్టలేక.. ఐదవ తరగతికే 10.వేల రూపాయల పుస్తకాలు. కొనలేక.. వడ్డీ వ్యాపారుల దగ్గర అప్పు తీసుకుని ఇబ్బందులు పడుతున్న తల్లిదండ్రులు...

**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ :** భావిభారత పౌరులుగా తీర్చిదిద్దాలని ఉద్దేశంతో తమ పిల్లలను ప్రకటనల చూసి వారి బంగారు భవిష్యత్తు బాగుంటుందని ప్రైవేట్ పాఠశాలల్లో చేర్పించిన తర్వాత వారు అడిగే లక్షల పేజీలు కట్టలేక వడ్డీ వ్యాపారులో డప్పు తీసుకొని తీవ్ర ఇబ్బందుల పడుతున్న పరిస్థితి అనంతపురం నగరంలో చోటు చేసుకుంటుంది.

ఒకటో తరగతికి 50,000 ఐదో తరగతికి 75000 పదో తరగతికి లక్ష రూపాయలు సి బ్యాచ్ ఐపీఎల్ మ్యాచ్ ఇలా మోసపూరిత ప్రకటనలతో తల్లిదండ్రుల నడ్డి విధిస్తూ ప్రైవేట్ కళాశాలలో తల్లిదండ్రులను నిండా ఉంచుతున్నాయి చేసేదేమీ లేక ఎక్కడ అప్పు తెచ్చి ఫీజులు చెల్లిస్తూ తల్లిదండ్రులు ఇబ్బందులు పడుతున్నారు కచ్చితంగా ఫీజు కడితేనే పుస్తకాలు అంటూ మరోవైపు తల్లిదండ్రులను ఇబ్బందులకు గురి చేస్తున్న పరిస్థితి అనంతపురం నగరంలో ఉంది మీ విద్యార్థి ఐఐటీ జేఏఈ సీటు సంపాదించాలంటే కచ్చితంగా స్పెషల్ క్లాసులు తీసుకోవాలని స్పెషల్ పుస్తకాలను తీసుకోవాలని ఎనిమిదో తరగతి విద్యార్థికి 25 వేల రూపాయలు పుస్తకాలను అంటగడుతూ సొమ్ము చేసుకుంటున్నారు అనంతపురం జిల్లాలోనే కోటానుకోట్ల పుస్తకాల వ్యాపారం జరుగుతుంది. ఎవరికి మొరపెట్టుకోవాలో తెలియక తల్లిదండ్రులు సతమతమవుతున్నారు తొలుత ప్రైవేట్ పాఠశాలల్లో చేర్పిస్తే విద్యార్థులు ఉన్నత స్థాయికి వెళ్తారని ఆశించిన తల్లిదండ్రులకు ఆశాభంగం చోటు చేసుకుంటుంది ఇటు స్కూల్ ఫీజులు పెట్టలేక పుస్తకాలు కొనలేక తెచ్చిన వడ్డీలు కట్టలేక ఎంత మంది తల్లిదండ్రులు తమ పిల్లలను స్కూలు మానిపించే పరిస్థితి కూడా ఏర్పడుతుంది ప్రభుత్వ స్కూల్లో అన్ని అవకాశాలు ఉన్నప్పటికీ ప్రైవేటు పాఠశాలలో చేరితేనే పిల్లలు ఉన్నత స్థాయికి వెళ్తారని తల్లిదండ్రుల మనసులో ఉండటం తీవ్ర కలంకం.

# మండలంలో ఘనంగా పిటిఎం 2.0 కార్యక్రమాలు



అమరాపురం మేజర్ న్యూస్ : మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో మరియు కళాశాలలో విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రుల ఆత్మీయ సమ్మేళన 2.0 కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ నాయక్ అధ్యక్షతన, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ హనుమన్న ఆధ్వర్యంలో పేటీఎం 2.0 ఆత్మీయ తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. కళాశాల తదితర ప్రభుత్వ పాఠశాలలకు మండల కన్వీనర్ కృష్ణమూర్తి మరియు ఎస్సీ సెల్ అధ్యక్షుడు జయకుమార్ వారు సన్నిహితులతో కలిసి హాజరయ్యారు. అనంతరం అమరాపురం జడ్పీ హెచ్ ఎస్ పాఠశాలలో మెగా పీటీఎం 2.0 కార్యక్రమం ప్రధానోపాధ్యాయుడు రవీంద్ర ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల చైర్మన్ దేవరాజు హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కన్వీనర్ కృష్ణమూర్తి మాట్లాడుతూ తల్లికి వందనం పథకం ద్వారా లబ్ధిపొందిన తల్లులు, విద్యార్థులతో సంక్షేమ పథకాల గురించి వివరించారు. అనంతరం విద్యార్థుల ప్రోగ్రెస్ కార్డులు పరిశీలించి విద్యార్థులు, తల్లిదండ్రులకు పలు సూచనలిచ్చారు. అలానే అంబేద్కర్ గురుకుల పాఠశాల నందు ప్రిన్సిపాల్ అపర్ణ మరియు చైర్మన్ గౌడన కుంట కవిత ఆధ్వర్యంలో పేటీఎం 2.0 కార్యక్రమం నిర్వహించి, కార్యక్రమానుద్దేశించి విద్యార్థుల తల్లిదండ్రులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా ఎంపీపీ ఈరన్న, జడ్పిటిసి స్వారక్క నరసింహమూర్తి, మాజీ మండల కన్వీనర్ గణేష్, మాజీ మండల కన్వీనర్ శివ రుద్రప్ప,డీలర్ సంఘం అధ్యక్షుడు తిప్పేస్వామి, డీలర్ సంఘం ఉపాధ్యక్షుడు స్టూడియో హనుమంతరాయ, విరుపసముద్రం కృష్ణమూర్తి, కస్తూర్బా గాంధీ పాఠశాల ప్రిన్సిపాల్ జానకి దేవి చైర్మన్ రాధమ్మ, వైస్ చైర్మన్ కేంకేర గిరీష్, శివరాం రమేష్, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ శ్రేణులు దాడులు చేయడం హేయమైన చర్య

### ఎమ్మెల్యే –బండారు శ్రావణి శ్రీ



బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్:మండలం, చెన్నంపల్లి గ్రామ వైసీపీ శ్రేణులు టీడీపీ నాయకులు పై దాడులు చేయడాన్ని నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ తీవ్రంగా ఖండించారు. బుక్కరాయసముద్రం మండలం చెన్నంపల్లి గ్రామంలో గురు పౌర్ణమి వేడుకలు జరుగకూడదన్న ముఖ్య ఉద్దేశ్యంతోనే టీడీపీ నాయకుల పై వైసీపీ నాయకుల దాడి చేశారని పేర్కొన్నారు.వైసీపీ నాయకులు గ్రామంలో బాణాసంచా కాల్చి, డిజే కి పోలీసుల పరిమిషన్ లేకున్నా సంబరాలు చేస్తూ భయభ్రాంతులకు గురి చేశారు. చెన్నంపల్లి గ్రామంలో దాదాపు 20 సంవత్సరాలు టీడీపీ నాయకుల జయరాం రెడ్డి సొంత స్థలంలో సాయిబాబా మందిరం నిర్మించుకొని ప్రతి సం. గురు పౌర్ణమి సందర్భంగా అన్నదాన కార్యక్రమాలు చేస్తుంటారు. ఈ సంవత్సరం కూడా గురుపౌర్ణమి వేడుకలను ముస్తాబు చేస్తూ, అన్నదాన కార్యక్రమానికి ఏర్పాట్లు చేస్తున్న సమయంలో ఉద్దేశ్యపూర్వకంగా టీడీపీ నాయకుల పై వైసీపీ నాయకులు దాడి దాడి చేసి అనంతరం నాగప్ప ఇంటికి వెళ్లి దాడి చేయడం హేమమైన చర్య అని తెలిపారు. గ్రామాలలో ప్రజలు ప్రశాంతంగా పండుగ జరుపుకోవడం కూడా వైసీపీ నాయకులకు నచ్చడంలేదు, గడచిన ఐదేళ్లలో వైసిపి పాలనలో ఏనాడు పండగలు జరుపుకోనియ్యలేదని ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కూడా ఇలా దౌర్జన్యాలు చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న జయప్ప,చంద్ర శేఖర్ రెడ్డి విజయకుమార్ రెడ్డి మభీమిజయరామిరెడ్డి, టీడీపీ నాయకులను ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పరామర్శించారు. టీడీపీ నాయకులు పై దాడి చేసిన వైసీపీ శ్రేణులు పై పోలీసు డి.యస్.పి. వెంకటేసులు, సి.ఐ. పుల్లయ్య చర్యలు తీసుకోవాలన్నారు.

## క్రమశిక్షణతో కూడిన విద్య ఎంతో అవసరం




పామిడి, మేజర్ న్యూస్: విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్య ఎంతో అవసరమని పూర్వ విద్యార్థి, వాలీబాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఎంహెచ్ లక్ష్మీనారాయణ రెడ్డి పేర్కొన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం నిర్వహిం చిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీక సమావేశంలో ఆయన పై విధంగా స్పందించారు. ప్రస్తుతం విద్యార్థులను స్మార్ట్ ఫోన్లకు దూరంగా ఉంచాలన్నారు. అవస రానికి మాత్రమే స్మార్ట్ఫోన్లను ఇవ్వాలని సూచించారు. తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తి 0చి విద్యనభ్యసిస్తే ఉత్తమ ఫలితాలు సాధ్యపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ తేజోత్స్న, తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి బొల్లు శ్రీనివాసరెడ్డి, నాయకులు బొమ్మా మోహనకృష్ణ, కుమార్, తల్లిదండ్రులు, అధ్యాపకులు, విద్యార్థులు తదిత రులు పాల్గొన్నారు.

# ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు

**- వేలాదిమంది భక్తులతో షిర్డీసాయి సాయినాథుడి ఆలయాలు**

**-పాదదర్శనం కోసం క్యూకట్టిన భక్తులు**





**ధర్మవరం మేజర్ న్యూస్:** పట్టణంలోని షిర్డీసాయిబాబా ఆలయాల్లో గురు పౌర్ణమి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. పుట్టపర్తిప్రదాన రహదారి ప్రక్కన గల షిర్డీసాయిబాబా ఆలయంలో ఆలయ సేవాసమితి ఆధ్వర్యంలో ఉదయ నుండి రాత్రి వరకు గురుపౌర్ణమి వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహిం చారు. ముందుగా ఉదయం 5గంటలకు కాకడహారతి, 6గంటలకు అభిషేకం, 7గం టల నుంచి ఓంసాయి ఓంసాయి జయజయసాయి నామసంకీర్తన చేశారు. ఉదయ%శీ% 8గంటల నుండి రాత్రి 8గంటల వరకు బాబా పాద దర్శనం నిర్వహించగా పాదదర్శనానికి భక్తులు వేలాది మంది భక్తులు క్యూకట్టారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కల్గకుండా వలంటీర్లను ఏర్పాటుచేసి పాదదర్శనం చేయించారు. భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. సేవాసమితి ప్రతినిధులు బందనాదం సూర్యప్రకాశ్, వీరనారాయణ, రాంప్రసాద్, హేమంత్ కుమార్, జీసీనాయుడు, సూర్య నారాయణ,రామలింగయ్య, ఆలయంలో ఏర్పాట్లను పర్యవేక్షించారు. వందనాల మంది భక్తులు క్యూ లైన్ వేచి ఉండి బాబా దర్శనాన్ని భాగ్యాన్ని కల్పించు కున్నారు. అదేవిధంగా పోతుకుంట, కొత్తపేట ,సిద్ధయ్యగుట్టలో కూడా షిరిసాయిబాబా ఆలయాల్లో గురుపౌర్ణమి వేడుకలను నిర్వాహకులు నిర్వహించారు. వన్ టౌన్, టూటౌన్ సీఐలు నాగేంద్రప్రసాద్, రెడ్డప్పల ఆధ్వర్యంలో ఆలయాల వద్ద పోలీసుబందోబస్తు నిర్వహించారు.

# ముగ్గురు దేవుళ్లను కలిపి మెగా పీటీఎంని నిర్వహించుకున్నాం

**- క్రమశిక్షణతో కూడిన చదువు శాశ్వతం**

**- ఇలాంటి ఆలోచన చేసిన మంత్రి నారా లోకేష్ ప్రతి పిల్లవాని మదిలో గుర్తుంటారు**



**ధర్మవరం మేజర్ న్యూస్:** మాతృదేవోభవా, పితృదేవోభవా, ఆచార్యదేవోభవా అని పలికే ముగ్గురు దేవుళ్లను ఒక్క చోట చేర్చాలా మెగా పీటీఎం కార్యక్రమాన్ని నిర్వహించే ఆలోచన చేసిన మంత్రి నారా లోకేష్ కి ప్రత్యేకంగా ధన్యవాదాలు అంటూ.. ధర్మవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. ధర్మవరం పట్టణంలోని గుట్టకిందపల్లిలో ఉన్న మోడల్ స్కూల్లో జరిగిన మెగా పీటీఎం 2.0 కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఉపాధ్యాయులతో మాట్లాడి అక్కడ సౌకర్యాల గురించి కూడా తెలుసు కున్నారు. ఈ కార్యక్రమంలో ఒకటో పట్టణ సిఐ నాగేంద్రప్రసాద్, ఎంఈఓ ఇతర టిడిపి నాయకులు స్థానిక పెద్దలు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులకు మొక్కలు పంపిణీ చేసి వారికి గ్రీన్ పాస్ పోర్టులు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ ఎలాంటి స్వార్థం లేకుండా మన భవిష్యత్తు గురించి ఆలోచించేది, మనం బాగుండాలని కోరుకునేది, తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయులు మాత్రమేనన్నారు. ఒకప్పుడు పాఠశాలకు వెళ్లాలంటే నాలుగైదు కిలోమీటర్లు నడిచి వెళ్లే వారని.. కానీ ఇప్పుడు మన వద్దకే పాఠశాలలు వచ్చాయన్నారు. గతంలో సెల్ ఫోన్లు లేని కాలంలో కూడా తాము చదువుకున్నామని.. ఇప్పుడు ప్రతి విద్యార్థికి కంప్యూటర్ పరిజ్ఞానం ప్రభుత్వ పాఠశాలల్లో అందు బాటులోకి తెచ్చారన్నారు. టెక్నాలజీ, కమ్యూనికేషన్, మేనేజ్మెంట్ స్కిల్స్ వంటి వాటితో కరికులం రూపొందించారంటే.. ఇందులో మంత్రి నారా లోకేష్ గురించి ప్రత్యేకంగా చెప్పాలన్నారు. సర్వేపల్లి రాధాకృష్ణ పేరుతో విద్యా కానుక కిట్లు అందజేశారని.. అలాంటి మహనీయుల గురించి తెలుసుకునే అవకాశం ఈ విధంగా కల్పించారన్నారు. ప్రస్తుతం తల్లి పేరుతో ఇస్తున్న మొక్కను మన అమ్మలాగా చూసుకోవాలని శ్రీరామ్ సూచించారు ఇందుకు సంబంధించిన వివరాలన్నీ గ్రీన్ పాస్ పోర్ట్ బుక్ లో ఉంటాయన్నారు. పర్యావరణ పరిరక్షణలో మనం కూడా భాగం కావాలన్న ఉద్దేశ్యంతోనే ఈకార్యక్రమం చేపట్టినట్టు చెప్పారు.

## మంత్రి సవితమ్మకు కృతజ్ఞతలు

**- సింగల్ విండో అధ్యక్షులు చంద్ర**



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి వర్యులు సవితమ్మ ఆశీస్సులతో గోరంట్ల మండలం పాలసముద్రం సింగల్ విండో అధ్యక్షులుగా బెల్లాల చెరువు చంద్ర (జయచంద్ర)ని నియమిం చినందుకుగాను మంత్రి సవితమ్మను, సవితమ్మ భర్త వెంకటేశ్వర రావు లను కలిసి ధన్యవాదములు తెలియజేశారు. ఈ సందర్భంగా చంద్రకు మిఠాయిలు తినిపించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గోరంట్ల మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొనడం జరిగింది.

## విద్యార్థులు క్రీడల్లో కూడా రాణించాలి

**-సిఐ శ్రీ హర్ష**



**రాప్తాడు మేజర్ న్యూస్** :పాఠశాల విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని సిఐ శ్రీహర్ష విద్యార్థులకు సూచించారు గురువారం స్థానిక ఆదర్శ పాఠశాలలో పాఠశాల ప్రిన్సిపల్ అంజలీదేవి ఆధ్వర్యంలో మెగా పి టి ఏం 2.0 కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక సీఐ శ్రీహర్ష మండల కన్వీనర్ పంపు కొండప్ప హాజరయ్యారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు ఆత్మీయ కలయిక ప్రభుత్వం నిర్వహించడం గర్వించదగ్గ విషయమన్నారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ సాకే తిరుపాల్, పాఠశాల కమిటీ చైర్మన్ రత్న , ఉపాధ్యాయులు విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

## ఉత్తమ గురువులకు ఘన సన్మానం



**తాడిమర్రి మేజర్ న్యూస్** గురుపౌర్ణమి పర్వదినాన్ని పుంస్కరించుకుని, బారతీయ జన తా పార్టీ అద్వర్యంలో మండ ల కన్వినర్ దేవర రామోహన్ , మండల నాయకులు బిల్లే చంద్ర మోహన్ మండ లం లోని ఉత్తమ గురువులకు ఘన సన్మానం నిర్వహించారు ఈ సందర్భంగా, 40 మంది ఉత్తమ గురువులను ఎంపిక చేసి, వారికి శాలువాతో సత్కరించి, జ్ఞాపికలను అందజేశారు. సన్మానం అందుకున్న గురువులు శ్రీవాణి మాట్లాడుతూ, తమకు లభించిన ఈ గౌరవం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు , కార్యకర్తలు విద్యార్థులు, తల్లిదండ్రులు, ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సమస్యలపై ముఖ్యమంత్రికి జర్నలిస్టుల విన్నపం



**పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్ :-** శ్రీ సత్య సాయి జిల్లా పర్యటనలో భాగంగా పుట్టపర్తికి విచ్చేసిన సీఎం చంద్ర బాబును మర్యాదపూర్వకంగా కలిసిన ఐజేయు , ప్రతినిధులు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి త్రిసభ్య కమిటీ వేసినందుకు ఈ సందర్భంగా సీఎం చంద్రబాబుకు జర్నలిస్టుల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేయడం జరిగినది. అదేవిధంగా సత్య సాయి జిల్లా కేంద్రంలో ప్రెస్ క్లబ్ ఏర్పాటు తో పాటు జర్నలిస్టుల ఇంటి పట్టాలు, స్వగృహాల నిర్మాణాల సమస్య త్వరితగతిన పరిష్కరించడం తోపాటు సీనియర్ జర్నలిస్టులకు పెన్షన్ పథకాన్ని అమలు చేయాలని విజ్ఞప్తి చేయడం జరిగినది. సీఎం కలిసిన వారిలో ఐజెయు నేషనల్ కౌన్సిల్ నెంబర్ అయ్యన్న గారి శ్రీనివాసులు, ఏపీడబ్ల్యూజే సత్యసాయి జిల్లా అధ్యక్షులు పుల్లయ్య కార్యదర్శి బాబు ఇతర జర్నలిస్టులు పాల్గొన్నారు.

## శిరిడి సాయినాథుని దివ్య దర్శనం పొందడం ఎంతో అనుభూతినిస్తోంది

**- మంత్రి సత్య కుమార్ యాదవ్**



**ధర్మవరం మేజర్ న్యూస్:** గురుపౌర్ణమి పవిత్రదినాన్ని పురస్కరించుకుని, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ధర్మవరం పట్టణంలోని శ్రీ సాయిబాబా ఆలయాన్ని సందర్శించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేశ ప్రజలందరినీ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో నడిపించమని భగవంతుణ్ణి ప్రార్థించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ శాంతియుత భక్తి వాతావరణం మధ్య శ్రీ సాయిబాబా దివ్యదర్శనం పొందడం మహదానందాన్ని కలిగించింది. గురుపౌర్ణమి పర్వదినాన భక్తులతో కలిసి ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొనడం ఒక అపూర్వ అనుభూతి. అన్నారు. ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులతో కలిసి ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో భక్తులు, ఆలయ కమిటీ మెంబర్లు, మండలాల అధ్యక్షులు, బిజెపి సీనియర్ నాయకులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు

**- భక్తులతో కిక్కిరిసిన శిరిడి సాయిబాబా దేవాలయాలు**

**- పాదదర్శనం లో పాల్గొన్న పరిటాలశ్రీరామ్**



**ధర్మవరం మేజర్ న్యూస్:** గురుపౌర్ణమి వేడుకల సందర్భంగా నియో జకవర్గ టీడీపీ ఇన్చార్జ్ పరిటాలశ్రీరామ్ పట్టణంలోని షిర్డీసా యినా థున్ని దర్శిం చుకున్నారు. ఈ సంద ర్భంగా ఆలయ కమిటి నిర్వాహకులు బంధ నాథం సూర్యప్రకాశ్, వీరనారాయణ, జీ.సీ. నాయుడు , తదితరులు పరిటాలశ్రీరామ్ పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం భక్తులతో కలిసి షిర్డీసాయిబాబా పాదదర్శనం చేసుకున్నారు. షిర్డీసాయిబాబాకు ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పరి టాలశ్రీరామ్ పాల్గొని ప్రారంబించారు.ఆయన వెంట ఏపీసీడ్స్ రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ కమతంకాటమయ్య, సందా రాఘవ, నియోజకవర్గ క్లస్టర్ ఇన్చార్జ్ చింతల పల్లిమహేశ్ చౌదరి, టీడీపీ పట్టణ అద్యక్షుడు పరిశేసుధాకర్, మాజీ జెడ్పిటిసి మేకల రామాంజనేయులు నాయకులు కొత్తపేట ఆది,రేనాటి శీనా,జింకల రాజన్న, చీమల రామాంజి, బొట్టుకిష్ట ఉన్నారు.

## విద్యార్థుల భవిష్యత్తు ఉన్నతంగా ఉండాలనే మెగాపేటియం

**-రామ్మూర్తి నాయుడు**



**రామగిరి మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం, విద్యార్థుల భవిష్యత్ ఉన్నంతంగా ఉండాలనే లక్ష్యంతో, ప్రభుత్వ పాఠశాలల్లో నూతన ఒరవడికి శ్రీకారం చుట్టి, ఈరోజు ప్రతిస్టాత్మకంగా రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న మెగా పీటీఎం2.0లో (పేరెంట్స్ టీచర్స్ మీటింగ్) భాగంగా, రాప్తాడు నియోజకవర్గం, రామగిరి మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో మండల టిడిపి సీనియర్ నాయకులు రామ్మూర్తి నాయుడు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా రామ్మూర్తి నాయుడు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం విద్య కోసం ఎంతో కృషి చేస్తుందని విద్యార్థుల భవిష్యత్తు ఉన్నతంగా ఉండాలని ఉద్దేశంతో తల్లికి వందనం విద్యార్థులకు అవసరమైన నోటు పుస్తకాలు యూనిఫామ్ అందించడం జరిగిందని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కస్తూరిబా పాఠశాల ఎస్ఓ సౌమ్య లత, పాఠశాల సిబ్బంది విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మెగా పీటీఎం 2.0 కార్యక్రమం



**చెన్నై కొత్తపల్లి. మేజర్ న్యూస్** మండలంలోని మేడాపురం గ్రామంలో తల్లికి వందనం పథకం ద్వారా లబ్ధిపొందిన తల్లులు, విద్యార్థులతో మండల విద్యాధికారి మున్వర్ భాష ముఖాముఖి అయ్యారు. అనంతరం విద్యార్థుల ప్రోగ్రెస్ కార్డులు పరిశీలించి విద్యార్థులు, తల్లిదండ్రులకు పలు సూచనలిచ్చారు. డిజిటల్ తరగతి గదిలో విద్యార్థులతో ముచ్చటించారు. సహజ వనరులు, పునరుద్పాదక వనరుల గురించి విద్యార్థులకు పాఠం చెప్పారు.

## తల్లికి వందనం డబ్బులకు పంగనామం పెడుతున్న ఏస్బీఐ బ్యాంకు అధికారులు




శింగనమల,మేజర్ న్యూస్ :తల్లికి వందనం పేరుతో ప్రభుత్వం ఓక్కో విద్యార్థికి తల్లుల అకౌంట్ కి 13వేలు జమ చేస్తే బ్యాంకు అధికారులు మాత్రం తల్లి బకాయిలకు తల్లికి వందనం డబ్బులు జమ చేస్తున్నారు. శింగనమల మండలం సలకం చెరువు గ్రామంలో ఉన్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధికారులు ఇష్టానుసారం వ్యవహస్తున్నారని సిపిఎం నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ తల్లికి వందనం పథకం కింద 13వేలు ప్రభుత్వం అందించిన డబ్బులను పాత బకాయిలకు అధికారులు జమ చేస్తున్నారు. అధికారులు ప్రభుత్వం స్పందించి తల్లికి వందనం ఇద్దరు పిల్లల డబ్బులు 26 వేల రూపాయలు జమ చేసుకోవడానికి అనుమతి ఇవ్వాలని వారు డిమాండ్ చేస్తున్నారుసలకం చెరువు ఏస్సీ కాలనీకి చెందిన బందెల రాములమ్మకు ప్రభుత్వం వారి పిల్లలకు చెందిన తల్లికి వందనం పథకం కింద 26 వేలు ప్రభుత్వం జమ చేయడం జరిగింది.అయితే రాములమ్మ మహిళా సంఘంలో అప్పు ఉందని తల్లికి వందనం డబ్బులు ఆమెకు అందించకుండా స్టేట్ బ్యాంక్ అధికారులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని రాములమ్మ కుటుంబ సభ్యులు బ్యాంకు వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు.వారికి సిపిఎం పార్టీ నాయకులు తమ మద్దకు తెలియజేశారు.బ్యాంకు అధికారులు వెంటనే స్పందించి తల్లికి వందనం డబ్బులు డ్రా చేసుకునేలా తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు భాస్కర్ ,సుంకన్న, కుళ్లాయప్ప, రామకృష్ణ,వెంకటేష్ , నాగయ్య,మునయ్య తదితరులు పాల్గొన్నారు.

## పేరెంట్స్ మీటింగ్‌లో పాల్గొన్న తెదేపా కన్వీనర్..



మడకశిర మేజర్ న్యూస్:సత్య సాయి జిల్లా మడకశిర మండల పరిధిలోగల కల్లుమర్రి,ఎల్లోటి,గ్రామాలలోని హై స్కూల్లలో గురువారం రోజు పేరెంట్స్ టీచర్స్ విద్యార్థిని విద్యార్థుల ఆత్మీయ సమావేశం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మడకశిర మండల తెదేపా కన్వీనర్, ,కల్లుమరి నాగరాజు,,మరియు స్కూల్ కమిటీ అధ్యక్షులు, సూరప్ప, బద్రి మూర్తి, నారాయణ గౌడ్,మధుసూదన్, నాగభూషణం, మారుతీ రెడ్డి, రంగనాథ్,శివ గోవిందప్ప, సదశివారెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, కల్లుమర్రి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


## ఉపాధ్యాయినులకు సన్మానం



నల్లమాడ, మేజర్ న్యూస్ :స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో మెగా పేరెం ట్స్ డే గురు పౌర్ణమి సందర్భంగా ప్రిన్సిపాల్ ఉపాధ్యాయురాళ్ల ను స్థానిక నాయకులు పూల మాలలు వేసి, దుశ్యాలువులతో సన్మానించారు. వారు మాట్లాడుతూ స్థానిక కస్తూరిబా బాలికల విద్యాలయంలో పదవ తరగతి, ఇంటర్మీడియట్ లో అధిక శాతం ఉత్తీర్ణత సాధించడం తోపాటు పాఠశాల లో అత్యధిక మార్కులు సాధించడానికి విశేష కృషి చేసిన అధ్యాపక బృందానికి వారు తెలియజేశారు. భవిష్యత్తు లో ఈ పాఠశాలలో మెరుగైన ఫలితాలు సాధించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ప్రభుత్వం అన్ని సదుపాయాలు కల్పిస్తుంది. అందుకు అనుగుణంగా నే ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సన్మాన కార్యక్రమం లో మండల కన్వీనర్ మైలే శంకర,డాక్టర్ బుట్టి నాగభూషణ్ నాయుడు,గ్యాస్ అంజి ,నరసింహులు ఉన్నారు.

## భక్తి శ్రద్ధలతో గురుపౌర్ణమి వేడుకలు

### – హాజరైన ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల



**మడకశిర, మేజర్ న్యూస్ : స్థానిక పట్టణంలోని ప్రసిద్ధి చెందిన శ్రీ** శిరిడి సాయిబాబా దేవాలయంలో గురువారం గురుపౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు స్థానిక ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు కుటుంబ సభ్యులు అదేవిధంగా తెదేపా మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి హాజరయ్యారు.గురుపౌర్ణమి సందర్భంగా దేవస్థానంలోని సాయిబాబా విగ్రహానికి వారు పాలాభిషేకం చేశారు. అనంతరం అర్చకులతో సాయిబాబాకు ప్రత్యేక పూజులు నిర్వహించారు. అనంతరం. ఆలయ అర్చకులు ఎం.ఎస్.రాజు ను కుటుంబ సభ్యులను, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, టీడీపీ రాష్ట్రకార్యదర్శి శ్రీనివాసమూర్తి కీ వారు హారతిని ఇచ్చి, తీర్థప్రసాదాలను అందజేసి ఆశీర్వదించారు. అనంతరం దేవాలయంలో అన్నదాన కార్యక్రమంలో భాగంగా అన్నప్రసాదాలను వారు అక్కడకు వచ్చిన భక్తులకు అందజేశారు.

## ప్రభుత్వ సహాయాన్ని తల్లిదండ్రులు మరవకూడదు

నల్లమాడ, మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తల్లికి వందనం కార్యక్రమంలో భాగంగా మెగా పేరెంట్స్ డే కార్యక్రమాన్ని గురువారం మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ఉపాధ్యాయులు నిర్వహిం చారు. ఈ సందర్భంగా నే పలు పాఠశాలల్లో సాంస్కృతిక కార్యక్రమాలు ముగ్గుల పోటీలు తాడులాగుట, పోటీలు నిర్వహించడం జరిగింది. ఇందు లో గెలుపొందిన ముగ్గురికి ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయుల ద్వారా వారికి బహుమతులు అందజేయడం జరిగింది. ఆశ్రమ పాఠశాల లో ప్రధానోపాధ్యాయుడు సతీష్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి వారి తల్లిదండ్రులు గౌరవించినప్పుడే వారికి అన్ని విద్యలు లభిస్తాయన్నారు. తల్లిదండ్రులను గౌరవించలేని వారు సమాజంలో ఉన్న ప్రయోజనం లేదని ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తు పెట్టుకుని పిల్లల తల్లిదండ్రులు విద్యార్థులు కూడా ఈ విషయాలను అర్థం చేసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. భవిష్యత్తు తరాల కోసం విద్య ఎంతో అవసరమని తెలిపారు. కొట్టాలపల్లి ప్రాథమిక పాఠశాలలో ఈ కార్యక్రమాలు ప్రధానోపాధ్యాయుడు చాంప్లా నాయక్, కస్తూ రిబా గాంధీ బాలికల విద్యాలయంలో ఎస్ ఓ లక్ష్మి, శోభారాణి, జూనియర్ కళాశాల లో ఉదయ్ కుమార్ నిర్వహించారు.



అతిథులుగా ఎంఈఓ వేమ నారాయణ, స్థానిక తెలుగుదేశం నాయకులు హాజరయ్యారు. ప్రభుత్వం చేపట్టిన అనేక సంక్షేమ కార్యక్రమా లను విద్యార్థులు తల్లిదండ్రులకు వివరిం చారు. భవిష్యత్తులో తెలుగుదేశం ప్రభుత్వం ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాల లో విద్య ను కొనసాగించేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ,పుట్టపర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు పల్లె సింధూర రెడ్డి కృషితో అనేక సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు, నాయకులు పాల్గొన్నారు.

## విద్యతోనే దేశాభివృద్ధి సాధ్యం – ఎంవీఐ

కదిరి, మేజర్ న్యూస్: ప్రతి విద్యార్థి బాగా చదువుకొని ఉన్నత స్థానాల్లో స్థిరపడిన పుడే దేశాభివృద్ధి సాధ్యమని కదిరి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వర ప్రసాద్ పేర్కొన్నారు. గురువారం కదిరి రూరల్ పరిధిలోని ఎరుకల వాండ్ల పల్లి సమీపంలో ఉన్న హరీష్ పాఠశాలలో గురువారం మెగా పేరెంట్స్–టీచర్స్ మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంవీఐ తో పాటు చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ సి.వి. మదన్ కుమార్, మాజీ సర్పంచ్, టీడీపీ నాయకులు కుపేంద్ర రెడ్డి, యర్ర దొడ్డి పంచాయతీ కార్యదర్శి రాజశ్రీ, కదిరి సచివాలయం మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్మెంట్ వార్డు అమిని టీస్ సెక్రటరీ బాలాజీ నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏపీ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన పేరెంట్స్–టీచర్స్ మీటింగ్ కారణంగా తల్లిదండ్రులు తమ పిల్లల చదువు విషయమై ఉపాధ్యాయులతో చర్చించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి విద్యార్థి బాగా కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించి తల్లిదండ్రులు, గురువు ల పేరు నిలబెట్టాలని సూచించారు. విద్యార్థులు సమాజంలో క్రమశిక్షణతో మెలిగితే చదువు వాటంతట అదే వస్తుందన్నారు. ప్రమాదాల బారిన పడకుండా ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబం ధనలు పాటించాలని ఎంవీఐ సూచించారు.




పాఠశాల ప్రిన్సిపాల్ యం.యస్. కిరణ్ మాట్లాడుతూ మెగా పేరెంట్స్–టీచర్స్ మీటింగ్ కు హాజరైన అతిథులకు, తల్లిదం డ్రులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ప్రతి విద్యార్థి కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని, అప్పుడే మంచి ఫలితాలు సాధించవచ్చని సూచించారు. తొలుత విద్యార్థినీ విద్యార్థులు తల్లుల పాదాలను నీటితో కడిగి, పసుపు, కుంకుమ పూసి వారి ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం తల్లులకు మ్యూజికల్ చైర్స్, తండ్రులకు తాడులాగే పోటీలు నిర్వహించారు. గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రుల ఆత్మీయ సమ్మేళనం



నల్లచెరువు, మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాల యందు విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమ్మేళనం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ప్రధానోపాధ్యాయులు విజయలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించారు. పలువురు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభు త్వం కార్పొరేట్ విద్య లతో దీటుగా ప్రభుత్వ పాఠశాల లో విద్యార్థులకు అన్ని సదుపాయాలు కల్పిస్తూ వారికి అండగా ఉంటూ,తల్లికి వందనం పథకాన్ని అమలు పరుస్తూ వారికి అండగా ఉన్నారని, ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో కూడిన విద్య ను అలవర్చుకోవడం ఉన్నత స్థాయికి వెళ్ళగలరన్నారు. విద్యార్థులు అభ్యున్నతికి తల్లిదండ్రుల సహకారం తోపాటు పర్యవేక్షణ ఉండాలని, బాల్య దశలోనే చెడు అల వాట్లకు విద్యార్థులు బానిస కాకుండా వాటిని నియంత్రించే విధానాన్ని వారికి అవగాహన కల్పించాలన్నారు. అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులతో ఆటల పోటీలు నిర్వహించి పాల్గొన్న వారికి బహుమతులు అందజేశారు. విద్యార్థుల నృత్యాలు అందరినీ ఆనందింప చేశాయి. కార్యక్రమంలో తహసిల్దార్ జమనుల్లా ఖాన్, ఎంపీడీవో రఘునాథ్ గుప్త, వైద్యాధికారిణి అలేఖ్య, రెవెన్యూ ఇన్స్పెక్టర్ లక్ష్మీదేవి, సర్పంచ్ పంచరత్నమ్మ, ఎంపీటీసీ లక్ష్మి, కార్యదర్శి నరేష్, మాజీ జడ్పిటిసి అబ్దుల్ ఖాదర్, నాగ భూషణ్ నాయుడు, రామనాథం శెట్టి, వ్యాయామ ఉపాధ్యాయులు షఫీ, సచివాలయ సిబ్బంది నూరుద్దీన్, ఉపాధ్యా యులు, తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## బదిలీ అయిన ఉపాధ్యాయునికి ఘన సన్మానం



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్: మండలంలోని డబురు వారిపల్లి ప్రాథమిక పాఠశాలలో గురువారం పాఠశాలలో పని చేసి బదిలీపై అమరాపురం కు వెల్లిన ఉపాధ్యాయులు కే. నాగరాజు ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తల్లిదండ్రులు మాట్లాడుతూ గతంలో ఉపాధ్యాయుడు పాఠశాల అభివృద్ధికి విద్యార్థులు అభివృద్ధికి ఎంతో కృషి చేశారని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు సహబ్రినా భాను ,నాయకులు శివారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి,వెంకట శివారెడ్డి , రంగారెడ్డి, నారాయణరెడ్డి, అంగన్వాడీ కార్యకర్త ,కమిటీ చైర్మన్ చంద్ర, మహేష్ పాల్గొన్నారు.

## వీరాపురంకు స్మశాన వాటిక



అమరాపురం మేజర్ న్యూస్ : మండల పరిధిలోని వీరాపురం గ్రామం కు సంబంధించి స్మశాన వాటిక స్థలం గత కొన్ని సంవత్సరాలుగా ఎంత ప్రయత్నించినా గత ప్రభుత్వం పట్టించుకోక పోవడం నేటి వరకు అగమ్య గోచరంగా ఉన్న సమస్య తెలియజేయగానే స్పందించిన నేతలు అధికారులపై ఒత్తిడి తెచ్చి సర్వే నెంబర్ 64/4, 64/5 లెటర్ నందు 0:93 సెంట్ల స్థలం కేటాయింపచేసి ఇచ్చే విధంగా సంబంధిత అధికారులకు సూచనలు చేసి వీరాపురం గ్రామస్తులచిరకాల వంచను తీర్చారు. వీరాపురం గ్రామస్తుల తరపున అమరాపురం మండలం క్లస్టర్ కో కన్వీనర్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు చెన్నప్ప వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# కరువు నివారణకు శాశ్వత పరిష్కారం కనుగొందాం..

## - కేంద్ర వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్..

**పుట్టపర్తి. మేజర్ న్యూస్:** రాయలసీమ జిల్లాల్లో కరువు నివారణకు శాశ్వత పరిష్కారం కనుగొందామని కేంద్ర వ్యవసాయ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ పేర్కొన్నారు. గురువారం శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో దక్షిణ ఆంధ్రప్రదేశ్‌లోని కరువు పీడిత జిల్లాల సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కేంద్ర వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు, రాష్ట్ర వ్యవసాయ శాఖ డైరెక్టర్ ఢిల్లీరావు, రాష్ట్ర హార్టికల్చర్ అండ్ సిరికల్చర్ కమిషనర్ కే.శ్రీనివాసులు, శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్, అనంతపురం జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, శ్రీ సత్యసాయి జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, కర్నూలు జాయింట్ కలెక్టర్ నవ్య, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ మాట్లాడుతూ దక్షిణ ఆంధ్రప్రదేశ్‌లోని జిల్లాలలో కరువును శాశ్వతంగా పరిష్కరించాలన్నదే తమ ఉద్దేశం అన్నారు. వ్యవసాయ అనుబంధ రంగాల అధికారులు కలిసికట్టుగా కూర్చుని ఆలోచన చేయాలని, కేంద్రంతో కూడా కరువు నివారణకు ఎలాంటి చర్యలు తీసుకోవాలనేది ఆలోచించాలన్నారు. అధికారులు ఆయా జిల్లాల యంత్రాంగంతో కలిసి వివిధ కార్యక్రమాలు చేపట్టాలన్నారు. తమ ఆధ్వర్యంలో రూరల్ డెవ లప్మెంట్, ఎన్ఆర్ఈజీఎస్, వాటర్ షెడ్, తదితర వాటి కింద ఎలాంటి చర్యలు తీసుకోవచ్చు, ఇతర శాఖలకు సంబంధించి ఎలాంటి



సహకారం కావా లన్నా తాము అందించడం జరుగుతుందన్నారు. ఆయా శాఖల అధికారులు క్షేత్ర స్థాయిలో పనిచేస్తు న్నారని, ఎక్కడ ఎలాంటి లోపాలు ఉన్నాయి అనేది అధికారులకు క్షుణ్ణంగా తెలుసని, వాటిని ఏ విధంగా ఎదుర్కోవాలి, ఎలా అధిగమించవచ్చు అనేది కార్యాచరణ ప్రణాళిక తయారు చేయాలన్నారు. ఇందులో కేంద్ర ప్రభుత్వాన్ని కూడా భాగస్వామ్యం చేసి క్షేత్రస్థాయిలో కరువుకు శాశ్వత పరిష్కారం ఏ విధంగా తీసుకురావచ్చు అనేదానిపై దృష్టి పెట్టాల న్నారు. ఇప్పుడు ఏం చేయాలి, రేపు, భవిష్యత్తులో ఏం చేయాలి, వచ్చే పదేళ్లకు ఎలాంటి చర్యలు తీసుకోవాలి అనేదానిపై కార్యచరణ ప్రణాళిక తయారు చేయాలని సూచించారు. ఈ విషయం అధికారులు అంతా కలిసికట్టుగా కూర్చుని తగిన చర్యలు తీసుకోవాలని, ఇందుకోసం ఏమైనా ఆలోచనలు ఉంటే తెలియజేయాలన్నారు. ఇంటిగ్రేటెడ్ మోడల్ తయారుచేసి కరువు నివారణకు కృషి చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా కరువు నివారణ చర్యలపై దృష్టి పెట్టాలని, కేంద్రం కూడా ఇందుకు సహకారం అందిస్తుందన్నారు. ఈ సందర్భంగా శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ మాట్లాడుతూ జిల్లాలో వ్యవసాయ అనుబంధ రంగాలు, ఉద్యాన శాఖ పరిధిలో పరిస్థితుల గురించి తెలియజేశారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ డైరెక్టర్ ఢిల్లీరావు, రాష్ట్ర హార్టికల్చర్ అండ్ సిరికల్చర్ కమిషనర్ కే.శ్రీనివాసులు మాట్లాడుతూ రాయలసీమ జిల్లాలలో కరువు పరిస్థితి, వివిధ పంటల సాగు వివరాలు, ఇరిగేషన్ అంశాల గురించి ప్రజెంటేషన్ ద్వారా తెలియజేశారు. బుందేల?ండ్ రీజియన్ మాదిరిగా రాయలసీమ జిల్లాలకు కూడా ఆర్థిక సహాయం ప్రకటించాలని, సీమ అభివృద్ధికి అవసరమైన సహకారం అందించాలని కోరారు. ఈ సమావేశంలో రాయలసీమ జిల్లాల వ్యవసాయ, ఉద్యాన, అధికారులు, శాస్త్రవేత్తలు, పాల్గొన్నారు.

# పాఠశాలకు స్థలదానం చేసిన వారిని సన్మానించిన ముఖ్యమంత్రి..

పుట్టపర్తి./పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్: మండల కేంద్రమైన కొత్తచెరువులోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు స్థల దానం చేసిన బసన్న గారి సూర్య నారాయణ కుటుంబ సభ్యులను ముఖ్యమంత్రి చంద్ర బాబు సన్మానించారు. గురువారం కొత్తచెరువులో జరిగిన మెగా పీటీఎం కార్యక్రమంలో పాఠశాలకు స్థలాన్ని అందజేసిన సూర్య నారాయణ కుటుంబ సభ్యులకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నంది విగ్రహం అందజేసి శాలువాతో సన్మానించారు. దశా




బ్దాల క్రితమే పట్టణంలో విద్యాభివృద్ధి కోసం విలువైన స్థలాన్ని ఉచితంగా ఇవ్వడం గొప్ప విషయమని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కొనియాడారు. ఈ సందర్భంగా 4బంగారు కుటుంబాల కోసం ప్రశాంతి గ్యాస్ ఏజెన్సీ తరఫున సూర్యనారాయణ కుమారుడు రాజీవ్ 5 లక్షల రూపాయల చెక్కును ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అందజేశారు. 4 కుటుంబాల కోసం ఐదు లక్షల ఇచ్చిన రాజీవ్ ను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అభినందించారు.

# నియోజకవర్గ అభివృద్ధికి ఆర్థిక చేయూతనివ్వండి..

## - ముఖ్యమంత్రిని కోరిన ఎమ్మెల్యే పల్లె సింధూర

**పుట్టపర్తి. మేజర్ న్యూస్:** పుట్టపర్తి నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం నుంచి తగిన నిధులు విధులు చేసి ఈ ప్రాంత ప్రజలను ఆదుకోవాలని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని ప్రత్యేకంగా కోరారు. కొత్తచెరువులో జరిగిన మెగా పిటిఎం 2 కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని సత్యసాయి విమానాశ్రయంలో మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో కలిసి ఎమ్మెల్యే పల్లె సింధూర కలిసి విన్నవించారు. ఈ ఏడాది నవంబర్ 23న జరిగే సత్య సాయిబాబా శత జయంతి సందర్భంగా పుట్టపర్తి అభివృద్ధి కోసం ప్రభుత్వం నుంచి తగిన నిధులు మంజూరు చేయాలని కోరారు. గత టిడిపి హయాంలో అప్పటి మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ప్రత్యేక చొరవతో బుక్కపట్నంలో మంజూరైన డిగ్రీ కళాశాల మరియు మహాత్మా జ్యోతిరావు పూలే బాలికల వసతి గృహం నిర్మాణ పనులు వైసీపీ ప్రభుత్వ హయాంలో నిధులు మంజూరు చేయక అర్ధాంతరంగా పనులు



ఆగిపోయాయని, వీటిని సకాలంలో పూర్తిచేసేలా ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు చేయాలని ప్రత్యేకంగా కోరారు. కొత్తచెరువు ,బుక్కపట్నం, పుట్టపర్తి కేంద్రంగా రింగురోడ్డు నిర్మాణానికి 2014 నుంచి 2019 వరకు కొనసాగిన మన ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రిగా మీరు ఇచ్చిన హామీ మేరకు ఈ రింగ్ రోడ్డు నిర్మాణ పనులకు నిధులు మంజూరు అయ్యేలా చూడాలని ఎమ్మెల్యే కోరారు.బుక్కపట్నం, కొత్తచెరువు, పుట్టపర్తి కేంద్రంగా జాతీయ రహదారులను అనుసంధానిస్తూ నూతన రహదారుల నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని కోరారు.బుక్కపట్నం చెరువు కింద ముంపు రైతులకు ప్రభుత్వం నుంచి తగిన పరిహారం మంజూరు చేయాలని ముఖ్యమంత్రిని కోరారు.నూతనంగా ఏర్పడిన శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రంలో క్రీడాకారుల సౌకర్యార్థం స్టేడియాన్ని మంజూరు చేయాలని,ఓడి చెరువు మండల కేంద్రంలో శిథిలావస్థకు చేరిన ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ గా మార్పు చేసి నూతన భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి కోరారు. నూతనంగా ఏర్పడిన సత్యసాయి జిల్లా కేంద్రంలో జిల్లా స్థాయి ఆర్టీసీ బస్టాండ్ ఏర్పాటుచేసి నిధులు మంజూరు చేయాలని ప్రత్యేకంగా కోరారు. పుట్టపర్తి నియోజకవర్గాన్ని హర్టికల్చర్ హబ్ గా గుర్తించి దానిమ్మ, మామిడి,అరటి,చీని పండ్ల తోటల రైతులకు ప్రత్యేక రాయితీ ఇచ్చి మార్కెట్ సౌకర్యం కల్పించాలని ముఖ్యమంత్రిని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేకంగా కోరారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కళ్యాణదుర్గం, శెట్టూరు, కుందుర్పి,
కంబదూరు, విడపనకల్లు, వజ్రకరూరు

# విద్యాభివృద్ధికి అధిక ప్రాధాన్యత

## - మీ దీవెనలు ప్రభుత్వం పై ఉండాలి

## - మెగా పేరెంట్స్ సమావేశంలో ఎమ్మెల్యే కందికుంట

కదిరి, మేజర్ న్యూస్: ప్రభుత్వ విద్యకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతోందని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ తెలియ జేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన మెగా పేరెంట్స్ ఆత్మీయ సమావేశం గురు వారం



పట్టణంలోని ప్రభుత్వ చెప్పి ఉన్నత పాఠశాల, బాలుర వేమన పాఠశాలలో నిర్వహించిన ఆత్మీయ సమావేశాలకు శాసనసభ్యుడు కందికుంట వెంకట ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రులకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, అదే విధంగా రాష్ట్ర విద్యా మంత్రి నారా లోకేష్ బాబు విద్యకు ఇస్తున్న ప్రాధాన్యత వివరించడం జరిగింది. తల్లికి వంద నం అనే కార్యక్రమం ద్వారా పిల్లలు చదువుతుంటే అంత మంది పిల్లలకు ఒక్కొక్కరికి 13 వేల రూపాయలు తల్లుల ఖాతాలో నేరుగా వేసిన ఘనత ముఖ్యమంత్రి కి దక్కుతుందన్నారు. అదేవి ధంగా డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం కింద నాణ్యమైన భోజనాన్ని అందిస్తున్నటువంటి రాష్ట్ర ప్రభుత్వానికి మీ ఆశీర్వాదాలు, చల్లని దీవెనలు కావాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరారు. మెగా పేరెంట్స్ ఆత్మీయ సమావేశంలో కదిరి ఆర్డీవో వీవీఎస్ శర్మ, ప్రధానోపాధ్యాయులు ఎన్. లియాకత్ అలీ, మున్సి పల్ చైర్పర్సన్ కె ఎస్ దిల్షాదున్నిసా బహావు ద్దీన్, మున్సిపల్ కౌన్సిలర్లు కిన్నెర కళ్యాణ్ కుమార్, సి ఏ ఇస్మాయిల్, షానవాజ్, నాయకులు గంగయ్య నాయుడు, రాజేంద్ర నాయుడు, ఉపాధ్యాయులు, పిల్లల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# మారెమ్మ ఆలయంలో ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు

-ముఖ్య అతిథిగా జియం శేఖర్



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల పంచాయతీ పరిధిలోని గుమ్మయ్య గారిపల్లి మారెమ్మ దేవాలయంలో గురుపౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారతీయ జనత పార్టీ (బిజెపి) జిల్లా అధ్యక్షులు జియం శేఖర్ విచ్చేశారు ప్రతి ఏట ఆషాడ మాసం గురు పౌర్ణమి పురస్కరించుకుని గుమ్మయ్య గారి పల్లి గ్రామంలో వెలిసిన మారెమ్మ దేవాలయంలో వ్యాస మహర్షి పూజ గురుపౌర్ణమి వేడుకలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది ఇందులో భాగంగా ఈ ఏడాది గురుపౌర్ణమి కార్యక్రమం ఆలయ ప్రధాన అర్చకులు డాక్టర్ దేవి స్వామి సారధ్యంలో ఘనంగా ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమానికీ ముఖ్య అతిథిగా విచ్చేసిన జియం శేఖర్ ను మారెమ్మ దేవాలయం ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ దేవరాజు దుశాలవతో పూలమాలతో ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ సందర్బంగా జియం శేఖర్ మాట్లాడుతు భారతదేశం సనాతన ధర్మం హిందువుల సంస్కృతి సంప్రదాయాల గొప్పదనం గురించి వివరించారు. అలాగే ప్రతి ఏటా హిందువులు ఎంతో భక్తి శ్రద్దలతో జరుపుకొనే గురుపౌర్ణమి విశిష్టత గురించి జియం శేఖర్ ఎంతో చక్కగా వివరించారు. గురుపౌర్ణమి సందర్బంగా మారెమ్మ దేవాలయానికి భక్తులు మహిళలు పెద్దఎత్తున తరలి వచ్చారు. ఈ కార్యక్రమంలో మారెమ్మ దేవాలయం ట్రస్ట్ చేర్మెన్ డాక్టర్ దేవి స్వామి, బిజెపి కన్వీనర్ శ్రీనివాస్, మండల బిజెపి అధ్యక్షులు లక్ష్మీనారాయణ, ఎస్ఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# తాడిమర్రిలో ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు

- ప్రత్యేక పూజల్లో పాల్గొన్న భక్తులు



**తాడిమర్రి ,మేజర్ న్యూస్ :** గురుపౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని గురువారం సాయిబాబా ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. గురువులను పూజించే ఈ పవిత్రమైన రోజున, భక్తులు సాయిబాబాకు ప్రత్యేక అల%శీ%కరణ పూజలు, అభిషేకాలు నిర్వహించి తమ భక్తిని చాటుకున్నారు. తెల్లవారుజాము నుంచే భక్తులు సాయిబాబా ఆలయాలకు చేరుకుని క్యూలైన్లలో నిలబడి బాబా దర్శనం కోసం వేచి ఉన్నారు. ఆలయాల్లో ప్రత్యేకంగా అలంకరించిన సాయిబాబా విగ్రహాలకు పాలాభిషేకాలు, పంచామృత అభిషేకాలు, కుంకుమార్చనలు, పుష్పార్చనలు నిర్వహించారు. భక్తులు తమ ఇంటి వద్ద నుంచే తెచ్చుకున్న పూలు, పండ్లు, ప్రసాదాలతో బాబాకు నివేదనలు సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణాల్లో సాయి భజనలు, సాయి నామస్మరణ కార్యక్రమాలు మార్మోగాయి.. పిల్లలు, పెద్దలు ఈ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. సాయిబాబా ఆలయంలో గురుపౌర్ణమి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. మండల నలుమూలల నుంచి వేలాది మంది భక్తులు షిర్డీ సాయి బాబా ఆలయానికి తరలివచ్చి బాబాను దర్శించుకున్నారు. ఆలయ కమిటి భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు గురుపౌర్ణమి రోజున సాయిబాబాను పూజించడం వల్ల సకల శుభాలు కలుగుతాయని, గురువుల అనుగ్రహం లభిస్తుందని భక్తులు ప్రగాఢంగా విశ్వసిస్తారు. ఈరోజు జరిగిన ప్రత్యేక పూజల ద్వారా సాయిబాబా ఆశీస్సులు పొందినందుకు భక్తులు ఆనందం వ్యక్తం చేశారు. మల్లప్పగారి కేశవ రెడ్డి అద్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందిస్తా

- మరూరు సొసైటీ అధ్యక్షుడిగా గోనుగుంట్ల గోపాల్ బాధ్యతల స్వీకరణ



**రాప్తాడు మేజర్ న్యూస్ :** మరూరు సొసైటీ అధ్యక్షుడిగా రైతులకు ప్రజలకు ఎల్లప్పుడూ అందు బాటులో ఉండి మెరుగైన సేవలు అందిస్తానని సొసైటీ అధ్యక్షుడు గోనుగుంట్ల గోపాల్ అన్నారు . గురువారం మండల పరిధిలోని మరూరుసహకార సంఘం కార్యాలయంలో నూతన అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన గోనుగుంట్ల గోపాల్ బాధ్యతలు స్వీక రించారు. అనంతరం ఆయనను సహకార సంఘం సిబ్బంది అ భినందించి సన్మానించారు అదేవిధంగా రాప్తాడు తెదేపా నాయ కు లు సాకే జయరాముడు మానులు కోసే కేశవ సాకే నారా యణ స్వామి తదితరులు పుష్పగుచ్చాలు అందజేసే శుభాకాంక్షలు తెలియ జేశారు

## రమణ మహర్షి ఆశ్రమంలో ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు

**ధర్మవరం మేజర్ న్యూస్:** ధర్మవరం పట్టణంలోని మార్కెట్ యార్డ్ నందుగల సైతం వ్యవసాయ క్షేత్రం నందు నెలకొల్పిన రమణ మహర్షి ఆశ్రమం నందు గురువారం గురు పౌర్ణమి వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు. ఆశ్రమ నిర్వాహకులు చిప్పల వెంకప్ప ఆధ్వర్యంలో రమణ మహర్షి చిత్రపటానికి ప్రత్యేక అలంకరణ నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ముఖ్యంగా మహిళ భక్తులు భారీగా తరలివచ్చి పూజలతో పాటు వివిధ సంకీర్తనలు ఆలపించారు.



## తోలుబొమ్మల కళకు జీవం పోసిన పద్మశ్రీ చలపతిరావు

- మన గతానికి,భవిష్యత్తుకు మధ్య వారధిగా నిలుస్తారు
- మంత్రి సత్యకుమార్ యాదవ్



**ధర్మవరం మేజర్ న్యూస్:** తోలుబొమ్మల కళకు జీవం పోసిన నిమ్మకకుంట కళాకారుల్లో దళవాయీ చలపతి రావు మొదటివరుస లో నిలుస్తారని రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ పేర్కొన్నారు .నిమ్మలకుంట గ్రామంలో పర్యటించి, తోలుబొమ్మల కళలో అజరామర కీర్తిని సంపాదించిన పద్మశ్రీ అవార్డు గ్రహీత దళవాయి చలపతిరావుని వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు చలపతిరావుని శాలువాతో సత్కరించి, ఆయన జీవితంలో తోలుబొమ్మల కళను కాపాడేందుకు చేసిన సేవలను కొనియాడారు. దళవాయి చలపతిరావు అంతరిక్షాన్నే ఆకట్టుకునే కళ%–%అత్యంత ప్రాచీనమైన, అపురూపమైన తోలుబొమ్మలాటను సమర్పణతో ముందుకు తీసుకువచ్చిన మహోన్నత కళాకారుడన్నారు. దళవాయి చలపతిరావు ఒక కళాకారుడే కాదు %–% మన సంస్కృతికి వారసుడు, భవిష్యత్ తరాల కోసం సజీవంగా ఉంచే బ్రాండ్ అంబాసిడర్ అని కొనియాడారు. నిమ్మలకుంట గ్రామాన్ని తోలు బొమ్మల గ్రామం గా గుర్తు చేస్తూ, దళవాయి గ్రామ సాంస్కృతిక ప్రతీకగా గుర్తింపు ప్రభుత్వ ప్రోత్సాహంతో సాంప్రదాయ కళలను కాపాడేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు చంద్ర, రూరల్ అధ్యక్షులు చంద్ర, గోనుగుంట్ల భూషణ, ఓబులేష్, నబి రసూల్, శ్యామ్ రావు, గిర్రాజు నగేష్, రాజారెడ్డి, పోతుకుంట రాజు, కొండయ్య, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీసాయికృపజూనియర్ కళాశాలలో మెగా తల్లిదండ్రుల సమావేశం

**ధర్మవరం మేజర్ న్యూస్:** పట్టణంలోని ఎల్పీ సర్కిల్లో గల శ్రీసాయికృజూనియర్ కళాశాలలో మెగా తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశాన్ని గురువారం నిర్వహించారు.ఈ సందర్బంగా తల్లికివందనం ప్రాముఖ్యత గురించి కళాశాల కరస్పాండెంట్ డోలా పెద్దిరెడ్డి వివరించారు. కళాశాలలో ఉత్తమ విద్యార్థినిలకు.మంచి ప్రతిభ కనబరచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమం లో కళాశాల పాల్గొన్నారు. డైరెక్టర్ భగవంతరెడ్డి, పురుషోత్తంరెడ్డి, చంద్రశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు

## విద్య కోసం ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుంది

మైనారిటీ సెల్ అధ్యక్షుడు షేక్ దాదా పీరా



**రామగిరి మేజర్ న్యూస్** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం, విద్యార్థుల భవిష్యత్ ఉన్నంతంగా ఉండాలనే లక్ష్యంతో, ప్రభుత్వ పాఠశాలల్లో నూతన ఒరవడికి శ్రీకారం చుట్టి, ఈరోజు ప్రతిస్టాత్మకంగా రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న మెగా పీటీఎం2.0లో (పేరెంట్స్ టీచర్స్ మీటింగ్) భాగంగా, రాప్తాడు నియోజకవర్గం, రామగిరి మండలం, పేరూరు పాఠశాల నందు స్థానిక నేతలు, రామగిరి మండల మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్ దాదాపీరా రామగిరి మండలం సోషల్ మీడియా కోఆర్డినేటర్ వడ్డే కన్నా ,ఉపాధ్యాయులు హెడ్మాస్టర్ రామాంజనేయులు, ఇర్ఫాన్ మరియు స్కూల్ కమిటీ చైర్మన్ షేక్ నబీరసూల్,తదితరులతో కలసి పాల్గొనడం జరిగింది....

## సాయినాధునికి ప్రత్యేక పూజలు..



**రామగిరి మేజర్ న్యూస్:** గురు పౌర్ణమి పర్వ దినాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని శ్రీ శిరిడి సాయిబాబా దేవస్థానం అందంగా ముస్తాబయింది. ఈ సందర్భంగా మండల టిడిపి నాయకులు భక్తులు గురు వారం సాయినాధుని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ ముత్యాలు మాట్లాడుతూ విద్యాభివృద్ధి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని ఆయన తెలిపారు సాయిబాబా దేవాలయంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## బిజెపిలో చేరిన మహిళలు



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** శ్రీ సత్య సాయి జిల్లా బిజెపి అధ్యక్షులు జిఎం శేఖర్ సమక్షంలో గోరంట్ల పట్టణానికి చెందిన పార్వతి బాయి, లక్ష్మి, శాంతమ్మ,తో పాటు పలువురు మహిళలు భారతీయ జనతా పార్టీలో చేరారు. బిజెపిలో చేసిన మహిళలకు ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు జియం శేఖర్ కాషాయ కండువా కప్పి పార్టీలో స్వాగతం పలికీ ఆహ్వానించారు. ఈ సందర్బంగా భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్ మాట్లాడుతు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సూపరిపాలనకు అయన అందిస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులైన ప్రభావితమైన మహిళలు బిజెపిలోకి చేరుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాజపా పార్టీ మండల అధ్యక్షులు బోయ లక్ష్మీనారాయణ, అసెంబ్లీ కన్వీనర్ మేదర శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి భజంత్రీ శంకర, జయరాం నాయక్, మహిళా నాయకురాలు రామాంజినమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సుపరిపాలనపై టిడిపి ఇంటింటా ప్రచారం



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి ఏడాది కాలంలో ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలు అభివృద్ధి గురించి వివరించేందు తెలుగుదేశం పార్టీ ప్రతిష్టత్మకంగా చేపట్టిన సూపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు గురువారం నాడు గోరంట్ల పట్టణంలోని ఒకటో వార్డు పరిధిలో ఉన్న 231బూత్ ఏరియాలో సుపరిపాలన తొలి అడుగులో భాగంగా ఇంటింటా ప్రచారం చేస్తూ కరపత్రలు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరి, గిరిధర్ గౌడ్, అజ్మతుల్లా, వేణు, రాయల్, బొబ్బిలి రామ్మోహన్, ఆగిశం నాగరాజు, విక్రమ్ గౌడ్ మరియు మండల నాయకులు బూత్ కన్వీనర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ నాయకులు అధికారాన్ని గ్రామ అభివృద్ధికి వినియోగించాలి

-వైఎస్ఆర్సిపి కార్యకర్తలపై దాడులు చేయడం మానుకోవాలి
- దాడులకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి
- శింగనమల నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ సాకే శైలజానాథ్



**బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ :** శింగనమల నియోజక వర్గంలోని బుక్కరాయసముద్రం మండల కేంద్రంలో వైఎస్ఆర్సిపి శ్రేణులతో కలిసి మాజీ మంత్రి, నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ సాకే శైలజానాథ్ మీడియా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూబుక్కరాయసముద్రం మండలం చెన్నంపల్లి గ్రామంలో వైఎస్ఆర్సిపి కార్యకర్తలపై టీడీపీ నాయకులు మారణాయుధాలతో దాడి చేసిన ఘటనను తీవ్రంగా ఖండించారు. మహిళలను కూడా చూడకుండా ఇళ్లలోకి చొరబడి, కట్టెలు, గొడవలతో దాడి చేయడం దుర్మార్గమని అన్నారు.

హింసకు గురయ్యే వారు పేద ప్రజలే అని, దాడిలో గాయపడినవారు అందరూ పేదవారేనని తెలిపారు. ముగ్గురి పరిస్థితి విషమంగా ఉందని చెప్పారు.టీడీపీ నాయకులు అధికారాన్ని గ్రామాభివృద్ధికి వినియోగించుకోవాలని సూచించారు. హింసకు, ఫ్యాక్షన్‌కు ప్రోత్సాహం ఇవ్వడం మంచిపద్ధతి కాదన్నారు.చెన్నంపల్లి గ్రామం సమస్యాత్మక గ్రామమని పదేపదే అధికార యంత్రాంగానికి చెప్పినా పట్టించుకోలేదని విమర్శించారు.ప్రజా సమస్యలపై మండల కార్యాలయాల వద్ద ప్రజలతో కలిసి నిరసనలు చేయకుండా చూడాలని, అవినీతి చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.దాడి చేసిన వారిపై పోలీసులు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.అధికారులు నిష్పక్షపాతంగా పని చేయాలని, మండల చరిత్రను పరిశీలించాలని సూచించారు.నియోజకవర్గంలో ఉపాధి హామీ పథకంలో అనేక అవినీతి జరుగుతోందని ఆరోపించారు. పనికి వెళ్ళని వారికి పని దినాలు వేసుకుని ప్రజాధనాన్ని దోచుకుంటున్నారని, జిల్లా యంత్రాంగం పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు.గత పాలనలో గ్రామాల్లో ఫ్యాక్షన్ లేకుండా చేశామని, ప్రస్తుత కూటమి పాలనలో మళ్లీ ఫ్యాక్షన్ రాజ్యం వస్తోందని అన్నారు.గ్రామాల్లో హింసకు పాల్పడే ముందు ఒక్కసారి తమ కుటుంబాలను గుర్తుకు తెచ్చుకోవాలని సూచించారు.చెన్నంపల్లి గ్రామంలో జరిగిన దాడి చివరిదాడిగా ఉండాలని ఆకాంక్షించారు.ఇలాంటి దాడులు కొనసాగితే చట్టం తన పని తాను చేసుకుంటుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మేజర్ పంచాయతీ సర్పంచ్ పార్వతి,వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షులు గువ్వల శ్రీకాంత్ రెడ్డి, సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, పూల నారాయణస్వామి, అన్నే ర అది, మాజీ మండల కన్వీనర్ నరేష్,నారాయణ స్వామి, లక్ష్మినారాయణ, రంగా ప్రజా ప్రతినిధులు, జిల్లా విభాగాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తాడిమర్రిలో తల్లిదండ్రుల,అధ్యాపకుల ఆత్మీయ సమావేశం

**తాడిమర్రి ,మేజర్ న్యూస్ :** తాడిమర్రి మండలంలో విద్యాయాలలో గురువారం తల్లిదండ్రుల-అధ్యాపకుల సమావేశం ఘనంగా జరిగింది. విద్యార్థుల విద్యా ప్రగతి, వ్యక్తిత్వ వికాసంపై చర్చించడానికి, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మధ్య సమన్వయం పెంపొందించడానికి ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఈ సమావేశంలో మండల తాసిల్దార్ బాస్కర్ రెడ్డి బిజేపి నియోజకవర్గ ఇంచార్జ్ గంగలకుంట గోపాల్ రెడ్డి ముఖ్య అతిథిలుగా పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ, పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని ఉద్ఘాటించారు. కేవలం విద్యా విషయాల్లోనే కాకుండా, పిల్లల నైతిక విలువలు, సామాజిక బాధ్యతలను పెంపొందించడంలో ఇరువురి సహకారం అవసరమని నొక్కి చెప్పారు ప్రతి విద్యార్థి యొక్క ప్రస్తుత విద్యా స్థాయి, వారు ఎదుర్కొంటున్న సవాళ్లు, వాటిని అధిగమించడానికి తీసుకోవాల్సిన చర్యలపై ఉపాధ్యాయులు తల్లిదండ్రులకు వివరించారు. విద్యార్థులలో ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు, సృజనాత్మకత పెంపొందించడానికి ఉపాధ్యాయులు అనుసరిస్తున్న పద్ధతులను తెలియజేశారు. పాఠశాలలో నిర్వహించబోయే కొత్త విద్యా కార్యక్రమాలు, సహ-పాఠ్య కార్యక్రమాల గురించి వివరించారు. విద్యార్థుల అభివృద్ధికి సంబంధించి తల్లిదండ్రులు తమ అభిప్రాయాలు, సూచనలను తెలియజేయడానికి అవకాశం కల్పించారు. విద్యార్థుల తల్లిదండ్రులకు ఆటల పోటీలు నిర్వహించారు. అనంతరం విజేతలకు



బహుమతులు ప్రదానం చేశారు కేజిబివి పఎస్ ఓ.శ్రీవాణి మాట్లాడుతూ ఈ సమావేశం విద్యార్థుల మెరుగైన భవిష్యత్తుకు మార్గం సుగమం చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఒకరికొకరు సహకరించుకోవడం ద్వారా పిల్లల సమగ్రాభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. ఈ సమావేశానికి తల్లిదండ్రులు అధిక సంఖ్యలో హాజరై, తమ పిల్లల భవిష్యత్తు పట్ల వారికున్న నిబద్ధతను చాటారు. ఈ సమావేశం తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మధ్య సత్సంబంధాలను పెంపొందించడమే కాకుండా, విద్యార్థుల విద్యా, వ్యక్తిత్వ వికాసానికి అవసరమైన ఒక సమగ్ర వేదికను ఏర్పాటు చేసింది. ఇటువంటి సమావేశాలు తరచుగా నిర్వహించడం ద్వారా విద్యార్థుల భవిష్యత్తును మరింత ఉజ్వలంగా తీర్చిదిద్దవచ్చని వారు అభిప్రాయపడ్డారు.

# తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం

**గుమ్మగట్ట ,మేజర్ న్యూస్:** గుమ్మగట్ట మండల కేంద్రం లోని కలుగోడు పాఠశాలలో గురువారం పాఠశాల ఉపాధ్యాయుడు అధ్యక్షతన మెగా విద్యార్థులు తల్లితండ్రులు గురువుల సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా టిడిపి క్లస్టర్ ఇంచార్జి కాలవ సన్నన్న , హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల గురి కల్గిన వారే నిజమైన గురువులని అన్నారు. విద్యార్థులు చిన్నతనం నుండే క్రమశిక్షణ,సంస్కారం వంటి సద్గుణాలను అలవర్చుకోవాలని హితబోధ చేశారు.తల్లితండ్రుల కష్టాన్ని,గురువుల శ్రమని వృథా చేయకుండా సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు.ఈ విధ్యా సంవత్సరం లో జిల్లాలోనే కలుగోడు పాఠశాల ప్రథమ స్థానం లో నిలిచేలా ఫలితాలను సాధించాలని విద్యార్డులకు,ఉపాధ్యాయులకు సూచించారు.విద్య పట్ల ప్రభుత్వాలు అత్యధికంగా నిధులు కేటాయించి , ప్రాధాన్యతలను ఇస్తున్నాయని అన్నారు. కూటమి ప్రభుత్వం ఏడాది పాలన లో అమ్మ ఒడి అనేక కార్యక్రమాలు ప్రభుత్వ వినూత్న సంస్కరణలతో అనేక పథకాలు ద్వారా విద్య పరిమాణాలు పెంచేందుకు శ్రమిస్తున్న ఏపీ విద్యాశాఖ మంత్రి కృషిని తల్లిదండ్రులకు విద్యార్థులకు వివరించి మొక్కలు నారడం జరిగింది. కార్యక్రమంలో బిపి చైర్మన్ కాలవ నాగరాజు, విద్యా కమిటీ ఉపాధ్యక్షుడు రామంజి, సీనియర్ నాయకులు నీరగంటి తిమ్మప్ప, గోవిందప్ప,





రామాంజనేయులు మల్లికార్జున టిడిపి నాయకులు కార్యకర్తలు ఉపాధ్యాయుల బృందం విద్యార్థి తల్లిదండ్రులు ఇతరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మెరుగైన విద్య, వసతులు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం

- రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల లక్ష్మీనరసింహులు



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మెరుగైన విద్య, వసతులు కల్పించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కృషి చేస్తున్నారని రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ కోతుల లక్ష్మీనరసింహులు పేర్కొన్నారు.గురువారం స్థానిక ప్రభుత్వ హైస్కూల్ నంబర్ 2 పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఓంకార్ అధ్యక్షతన పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పూర్వ విద్యార్థి,ఆంధ్రప్రదేశ్ పద్మశాలి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పోతుల లక్ష్మీనరసింహులు హాజరై విద్యార్థులతోనూ, తల్లిదండ్రులతో సమావేశమై మాట్లాడారు. నారా లోకేష్ ఆలోచనలు ద్వారా పిల్లల భవితకు అద్భుతంగా సత్ఫలితాలను అందివ్వడం జరుగుతుందని కొనియాడారు. పిల్లలు తమకు ఇస్తున్న ఏకరూప దుస్తులు,బూట్లు,బెల్టులు మంచి నాణ్యతతో అందిస్తున్నారని తెలిపారు. డొక్కా సీతమ్మ పేరుతో మధ్యాహ్న భోజనం పథకం ద్వారా పౌష్టికాహారాన్ని అందువడం జరుగుతుందని తెలిపారు. ఎంతమంది పిల్లలు ఉంటే అందరికీ కూడా తల్లుల అకౌంట్లలోకి “తల్లికి వందనం” అందించడంలో కూటమి ప్రభుత్వం సక్సెస్ అయిందని విద్యార్థుల తల్లిదండ్రులు తెలుపుతుంటే చాలా ఆనందంగా ఉందని అన్నారు. పిల్లలతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులకు కూడా ఆటపాటలను నిర్వహించి,బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# గురువుల సేవలో దగ్గుబాటి సౌభాగ్య



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** గురు బ్రహ్మ గురు విష్ణు గురు సాక్షాత్ పరబ్రహ్మ అని పూర్వీకుల నుంచి వచ్చిన సంప్రదాయాన్ని అందరూ గౌరవించాలని భారతీయ జనతా పార్టీ బెలుగుప్ప ఇన్చార్జి, జిల్లా మహిళా మోర్చా నాయకురాలు దగ్గుపాటి సౌభాగ్య అన్నారు. గురువారం గురు పౌర్ణమి దినాన్ని పురస్కరించుకొని దగ్గుపాటి సౌభాగ్య నియోజకవర్గంలోని బెలుగుప్ప మండల కేంద్రంలో శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి వారిని పార్టీ శ్రేణులతో కలిసి దర్శించుకున్నారు. అనంతరం వీరబ్రహ్మేంద్రస్వామి మోటాధిపతి ఈశ్వర్ రెడ్డి స్వామిని శాలువాతో పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. భాజపా పార్టీ ఆదేశాల మేరకు, జిల్లా అధ్యక్షుల వారి పిలుపు అనుసరించి గురువుల సత్కార కార్యక్రమంలో పాల్గొన్నట్లు తెలిపారు. మఠాధిపతి మాట్లాడుతూ ప్రతినెల పౌర్ణమి రోజున భక్తాదులకు భోజన సదుపాయం అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. ఇక్కడ తాత, తండ్రి నుంచి గురు పరంపర కొనసాగుతున్నట్లు చెప్పారు. ప్రధాని నరేంద్ర మోడీ హిందుత్వం పట్ల చూపిస్తున్న ఆదరణ, గౌరవం ఎన లేనిదని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో దగ్గుబాటి శ్రీరాములు, సంధి రెడ్డి నారాయణస్వామి, బెలుగుప్ప సుంకన్న, మనోహర్, పార్టీ మండల అధ్యక్షులు మధు, వెంకటేశులు, ఉమాపతి నాయక్, మాజీ అధ్యక్షులు వన్నూరు స్వామి పాల్గొన్నారు.

# పేరెంట్, టీచర్ మీటింగుకు విశేష స్పందన





## పండుగ వాతావరణాన్ని తలపించిన మెగా పీటీఎం 2.0 కార్యక్రమం

### ప్రత్యేక అతిథులుగా పాల్గొన్న రాష్ట్ర ఆర్థిక మంత్రి కేశవ్, జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల వేదికగా గురువారం నిర్వహించిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం పండుగ వాతావరణంలో జరిగింది. ఈ కార్యక్రమానికి విద్యార్థులు వారి తల్లిదండ్రులు పెద్ద ఎత్తున హాజరు కావడంతో మెగా పీటీఎంకు విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమానికి హాజరైన విద్యార్థులు, వారి తల్లిదండ్రులను ఆర్థిక మంత్రి కేశవ్ ఆత్మీయంగా పలకరించారు. తల్లికి వందనం పథకం ద్వారా లబ్ధి పొందిన తల్లులు మంత్రికి కృతజ్ఞతలు తెలిపి ఆనందాన్ని వ్యక్తం చేశారు. మన పిల్లలు చదువులో ఉత్తమంగా రాణించాలంటే పాఠశాల – ఇల్లు మధ్య సహకారం తప్పనిసరి అని తెలిపారు. అనంతరం మంత్రి కేశవ్, జిల్లా కలెక్టర్ విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. అంతకుముందు రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల మాట్లాడుతూ రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ విద్యాభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తున్నట్లు చెప్పారు. బడులు తెరిచే నాటిక విద్యార్థులకు సర్వేపల్లి రాధాకృష్ణ పేరుతో నాణ్యమైన విద్యార్థి మిత్ర కిట్లు అందజేసినట్లు తెలిపారు. వాటిపై ఎవరి బొమ్మలు వేయకుండా పంపిణీ చేసినట్లు గుర్తు చేశారు. పేదరికం కారణంగా ఎవరు చదువుకు దూరం కాకూడదని ఉద్దేశంతో ఎంతమంది పిల్లల్ని చదివిస్తే అంతమందికి రూ 13 వేలు చొప్పున పాఠశాల విద్యార్థుల తల్లుల ఖాతాల్లో జమ చేశామని గుర్తు చేశారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజనం పథకం ద్వారా పిల్లలకు పోషక విలువలు, రుచి,శుచి కలిగిన ఆహారం అందిస్తున్నట్లు వివరించారు. గత ప్రభుత్వం నిలిపేసిన ఇంటర్ విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, మధ్యాహ్నం భోజన పథకాన్ని తిరిగి ప్రారంభించినట్లు పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం ఆవశ్యకతను విద్యార్థులకు తెలిసేలా అమ్మ పేరుతో ఒక మొక్క నాటే కార్యక్రమాన్ని చేపట్టి విద్యార్థుల చేత మొక్కలు నాటించి, వారికి గ్రీన్ పాస్ పోర్ట్ లను మంత్రి కేశవ్, కలెక్టర్ వినోద్ కుమార్ అందజేశారు. తల్లిదండ్రులను గౌరవించి వారి పాదాలకు విద్యార్థులు నమస్కరించే కార్యక్రమం అందరినీ ఆకట్టుకుంది. కలెక్టర్ మాట్లాడుతూ సమాజ భాగస్వామ్యంతోనే విద్య – వికాసం సాధ్యమని, స్వర్ణాంధ్ర 2047 కలల సాకారానికి బడివైపు ఓ అడుగు వేసి విద్యార్థుల భవితకు బాటలు వేయాలని విద్యార్థుల తల్లిదండ్రులకు జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ తిప్పే నాయక్, తాహసిల్దార్ ఎస్. మహబూబ్ బాషా, ఎంపీడీవో రవి ప్రసాద్, సీఐ మహానంది, బాలికల , బాలుర జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ను వి.హెచ్ షాషావలి, కృష్ణమూర్తి, హెచ్ఎం సత్యనారాయణ, ఎంఈఓ లు హెచ్ ఈశ్వరప్ప, రమాదేవి, తేదేపా నాయకులు పార్టీ మండల కన్వీనర్ విజయభాస్కర్, దేవినేని పురుషోత్తం, రేగాటి నాగరాజు, జంగడి గోవిందు, ప్యారం కేశవానంద, ఎర్రగుంట్ల వెంకటేశులు, మోపిడి కేశన్న, వరప్రసాద్, మాజీ వైస్ ఎంపీపీ పెద్దకోట్ల రాజేష్, వార్డు సభ్యులు నిరంజన్ గౌడ్, రామాంజనేయులు, శంకర్ సుదర్శన్, పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ బి గోపాల్, విద్యార్థిని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

# జిల్లాలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి..

### పి - 4 మోడల్ సర్వే పకడ్బందీగా చేపట్టాలి...

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్. వి

**అనంతపురం కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** జిల్లాలో పారిశుధ్య కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టిని సారించి వ్యాధులను ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వి ఐఏఎస్ ఆదేశించారు. గురువారం రాష్ట్ర సచివాలయం నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వివిధ శాఖల కార్యదర్శిలతో స్వర్ణాంధ్ర పి4, సంక్షేమ వసతి గృహాల నిర్వహణ సీజనల్ వ్యాధుల జాగ్రత్త చర్యలు తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లు జాయింట్ కలెక్టర్లు సంబంధిత శాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి వారు ఆదేశాలు సూచనలు జారీ చేశారు. అనంతపురం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుత వర్షాకాలంలో అంటూ వ్యాధులు ప్రబలకుండా జిల్లాలో పారిశుధ్య కార్యక్రమాలను పటిష్టంగా అమలు చేయాలన్నారు. ముఖ్యంగా సంక్షేమ వసతి గృహాలలో పారిశుధ్యం పనులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఎప్పటికప్పుడు పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు. డెంగు డయేరియా వంటి వ్యాధులు ప్రబలకుండా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. వార్త దినపత్రికల్లో వచ్చే వార్తలపై ఆయా శాఖల అధికారులు స్పందించి వెంటనే సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. పి 4



(పబ్లిక్ ప్రైవేట్ పీపుల్స్ పార్ట్నర్షిప్) మోడల్ సర్వే పై అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ముఖ్యంగా పేదరికంతో మగ్గుతున్న కుటుంబాలను బంగారు కుటుంబాలుగా భావిస్తూ వారికి చేయూతనిచ్చే విధంగా ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతున్నందున మార్గదర్శకాలకు అనుగుణంగా కుటుంబాల ఎంపికను వీలైనంత త్వరగా గుర్తించి పనులను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అంతకుముందు హిట్ అండ్ రన్ చట్టం యొక్క ప్రాధాన్యత పై సంబంధిత శాఖ అధికారులతో సమావేశం నిర్వహించి రహదారి భద్రత విధానమును పటిష్టంగా అమలు చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా జవాబు దారి తనంతో బాధితులకు న్యాయం మరియు బాధ్యతారహిత డ్రైవింగ్ ను నిరోధించడం వంటి అంశాలలో చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లలో వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మెగా పేరెంట్స్ మీటింగ్‌లో పాల్గొన్న కౌన్సిలర్ మహబూబ్ బాషా

**తాడిపత్రి,మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ చాలా ప్రత్యేకమైనది కౌన్సిలర్ హుస్సేన్ భాష అన్నారు. ఈ సందర్భంగా ఆయన 21వ వార్డు టైలర్స్ కాలనీ లో ప్రకాశం మున్సిపల్ హై స్కూల్, ఆర్పిజే పాఠశాల నందు గురువారం ఏర్పాటుచేసిన పేరెంట్స్ మీటింగ్లో ఆయన పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు మరియు గురువుల మధ్య బంధాన్ని బలపరుస్తుంది. ఈ సమావేశం ద్వారా మీ పిల్లల అభ్యాసం, ప్రవర్తన, ప్రగతి వంటి విషయాలపై విద్యార్థుల



తల్లిదండ్రులతో ఉపాధ్యాయులు చర్చించడం జరుగుతుందన్నారు. గురువులు మీ పిల్లల బలాలు, బలహీనతల గురించి వివరంగా చెబుతారు. తల్లిదండ్రులు మీ పిల్లలవిద్య అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమాంలో నిర్వహించిన ఉపాధ్యాయులకు, అధికారులు పాల్గొన్నారు.




## ఘనంగా కేజీబీవీ విద్యాలయంలో తల్లి తండ్రుల ఆత్మీయ సమావేశం

### ఎస్ ఓ శిల్పా అధ్యక్షతన విద్యాలయంలో ఆత్మీయ సమావేశం

**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రం లో ని కేజీబీవీ విద్యాలయంలో ఎస్ఓ శిల్పా అధ్యక్షుతన గురువారం ఘనంగా విద్యార్థులు తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం నిర్వాయించారు.ఈ సందర్భంగా శిల్పా మాట్లాడుతా రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన తల్లిదండ్రుల సమావేశానికి పెద్ద ఎత్తున విద్యార్థులు తల్లిదండ్రులు హాజరయ్యారు.. ఈ నేపథ్యంలో కేజీబీవీ విద్యాలయాన్ని అనంతపురం జిల్లాలోని అగ్రస్థానంగా నిలబడి మే లక్ష్యం అంటూ ప్రిన్సిపల్ వ్యాఖ్యానించారు. హీరేహాళ్ మండల కేజీబీవీ విద్యాలయన్ని అనంత జిల్లాలో అగ్రగామిగా నిల్పడం నా శక్తి వంచన మేర కృషి చేస్తానని తెలిపారు.అనంతరం పూర్వ విద్యార్థులకు సన్మానం చేసారు. ఈ కార్యక్రమం లో కేజీబీవీ సిబ్బంది విజయలక్ష్మి, వీర కుమారి, జయమ్మ, సుగుణ, ఏ ఎన్ ఏం గిరిజ, పీ ఈ టీ కేశమ్మ, సి ఆర్ టీ సిబ్బంది, విద్యార్థుల తల్లి తండ్రుల పాల్గొన్నారు.

## ఓటిపిఆర్ఐలో ఘనంగా గురుపూజోత్సవం..




అనంతపురం విద్య మేజర్ న్యూస్ : జేఎన్టీయూఏ అనుబంధ తైల సాంకేతిక, ఔషధ పరిశోధనా సంస్థ నందు గురు పూర్ణిమ ( వ్యాస పూర్ణిమ) పర్వదిన విశిష్టతను పురస్కరించుకొని, గురు పూర్ణిమ పర్వదినాన్ని సంస్థసంచాలకులు ఆచార్య జీవి సుబ్బారెడ్డి నేతృత్వంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆచార్య జీవి సుబ్బారెడ్డి గురువు యొక్క విశిష్టతను తెలుపుతూ,ప్రతి విద్యార్థి యొక్క అభ్యున్నతిలో, బాల్యం నుండి విద్యాభ్యాసం పూర్తయ్యే వరకు మరియు తదనంతర జీవితంలో కూడాఉపాధ్యాయుల బోధనలు ఆ విద్యార్థి యొక్క జీవితాన్ని సంపూర్ణంగా ప్రభావితం చేస్తాయని, తద్వారా ఉపాధ్యాయులు ఒక సౌభాగ్యవంతమైన సమాజాన్ని మరియు దేశాన్ని నిర్మించడంలో ఎనలేని పాత్రను నిర్వహిస్తారని తెలిపారు. విద్యార్థులు తమ విద్యాభ్యాసంలో మంచి క్రమశిక్షణ ను అలవరచుకుని విలువలతో కూడిన విద్యను అభ్యసిస్తూ.. ప్రస్తుత పరిస్థితులకు అవసరమైన మెలకువలను నేర్చుకొని తద్వారా తమకు తమ తల్లిదండ్రుల కు, తమ చుట్టూ ఉన్న సమాజానికి దేశానికి ఖ్యాతిని తీసుకురావాలని ఉద్బోధించారు. ప్రస్తుత సమాజ పరిస్థితి దృష్ట్యా విద్యార్థులుతమ ఎంతో విచక్షణతో మెలుగుతూ జీవితాన్ని సుసంపన్నం చేసుకోవాలని ఉద్బోధించారు. తదనంతరం ప్రిన్సిపల్ డాక్టర్ సి. గోపీనాథ్ మాట్లాడుతూ.. గురువు యొక్క విశిష్టమైన పాత్రను సోదాహరణంగా వివరించారు. ఈ సందర్భంగా ప్రదర్శించిన ఒక దృశ్య శ్రవణ కార్యక్రమము విద్యార్థులందరిని ఎంతగానో అలరించింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ సి గోపీనాథ్, బి దుర్గాప్రసాద్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎస్ లహరి, ఇతర బోధన బోధనేతర సిబ్బంది , విద్యార్థిని విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.



## సాయి విజ్ఞాన్‌లో మెగా పిటిఎం,
# గురు పౌర్ణమి వేడుకలు

**అనంతపురం విద్య మేజర్ న్యూస్** అనంతపురం మూడవ రోడ్డు సాయి విజ్ఞాన్ పాఠశాలలో మెగా పేరెంట్ టీచర్ మీట్, గురు పౌర్ణమి వేడుకలలో పాఠశాల డైరెక్టర్లు ఎం.పీ శ్రీనివాసులు, సి.కరుణాకర్ బాబు, ప్రిన్సిపల్ జి.లావణ్య రామ్, పాఠశాల బృందం, సచివాలయ సిబ్బంది,విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు. అలాగే పూర్వ విద్యార్థులు సామాజిక సేవ కార్యకర్తలుగా ఈ కార్యక్రమంలో పాల్గొనడం విశేషం. ఇందులో భాగంగా పాఠశాల యాజమాన్యం వారు తల్లిదండ్రుల నుండి సలహాలు సూచనలు తీసుకున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన గో గ్రీన్ కార్యక్రమంలో భాగంగా పరిసరాల పరిశుభ్రత గురించి చెప్పుకొని రాష్ట్ర ప్రభుత్వం వారు అందించిన మొక్కలను తల్లితండ్రులకు పంపిణీ చేసి, పాఠశాల ఆవరణలో తల్లిదండ్రులు చేత కొన్ని మొక్కలు నాటించారు. చివరిగా పాఠశాల యాజమాన్యానికి ఉపాధ్యాయ బృందం మరియు తల్లిదండ్రులు గురు పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. పై కార్యక్రమంలో పాల్గొన్న తల్లిదండ్రులు తమ పిల్లలకి పరిసరాల పట్ల ఆధ్యాత్మిక విషయాల పై అవగాహన కల్పించినందుకు పాఠశాల యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.

## పాఠశాలలకు ప్రతిరోజు హాజరు కావాలి



**అనంతపురం, మేజర్ న్యూస్ :** తల్లిదండ్రులకి అవగాహన సదస్సు జరపడము ఝాన్సీ లక్ష్మీబాయి స్కూల్ నందు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ కమిషనర్ మేడం గారు అతిథిగా వచ్చారు కార్పొరేటర్ మాజీ రాజారావు ఆధ్వర్యంలో మున్సిపల్ హై స్కూల్ ఉన్న టీచర్స్ అంగన్వాడి వర్కర్స్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు తల్లిదండ్రులకి అవగాహన తెలియజేశారు ప్రతిరోజు స్కూల్ కి హాజరుకావాలని 75% ప్రజెంట్ ఉండాలని అమ్మబడి డబ్బులు ఇంటి లోపల ఎంతమందికి ఉంటే అంతమందికి అమౌంట్ వేశారని వారికి స్కూల్ నందు యూనిఫాము బుక్స్ స్కూల్ నందు రాగి జావా చెక్కిలో ఎగ్ భోజనము స్కూల్ పిల్లలకి అందచేస్తారు అని తెలియజేయడము తప్పకుండా అంగన్వాడి స్కూల్ కి ఎలిమెంటరీ స్కూల్ కి హాజరు తప్పకుండా పంపించాలని తల్లిదండ్రులకి తెలియజేయడమైనది వర్కర్స్ అంగన్వాడి వర్కర్స్ జమున సౌజన్య సింధు సంధ్య ఈ కార్యక్రమం కి హాజరైనారు.



తపోవనంలో జడ్పీ హైస్కూల్లో తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశంలో ప్రసంగిస్తున్న రాయల్ మురళి. పాఠశాలల అభివృద్ధి పట్ల విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రత్యేక దృష్టి సారించారన్నారు.

అనంతపురం విద్య మేజర్ న్యూస్

## ఉపాధ్యాయులు తల్లిదండ్రులతో
# ఆత్మీయ సమావేశం

### - అతిథిగా పాల్గొన్న మండల విద్యాధికారి నాగరాజు




**తాడిపత్రి మేజర్ న్యూస్:** ఉపాధ్యాయులు తల్లిదండ్రులతో ఆత్మీయ సమావేశం పట్టణంలోని 11వ వార్డు ఉర్దూ మున్సిపల్ హైస్కూల్ నందు ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాశాఖ అధికారి నాగరాజు, వైఎండి జిలాను, కమిటీ చైర్మన్ సాజిత కార్టూన్,వైస్ చైర్మన్ మహబూబ్ బాషా పాల్గొన్నారు. సమావేశాన్ని ఉద్దేశించి నాగరాజు మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లల ని ప్రతిరోజు పాఠశాలకు పంపాలని పాఠశాల నుండి ఇంటికి వచ్చిన తర్వాత ఏం చదువుకున్నారు అని ఒకసారి పరిశీలించాలని తెలిపారు. అనంతరం ఎస్ఎంసి చైర్మన్, వైస్ చైర్మన్ మహబూబ్ బాషా మాట్లాడుతూ పిల్లలు క్రమశిక్షణతో మెలగాలని చక్కగా చదువుకోవాలని,పిల్లలు పాఠశాలకు వచ్చేటప్పటికి ప్రతిరోజు స్నానం చేసి శుభ్రంగా వచ్చి ఉపాధ్యాయులు బోధించే విషయాన్ని చక్కగా అర్థం చేసుకోవాలని తెలియజేశారు. జిలాని మాట్లాడుతూ పిల్లలు ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని అలాగే విద్య పట్ల ఆసక్తి కలిగి ఉండాలని తల్లిదండ్రుల యొక్క ఆలోచనకు అనుగుణంగా మెలగాలని సూచించారు. ప్రధానోపాధ్యాయులు రఘురాం రెడ్డి మాట్లాడుతూ ప్రతిరోజు క్రమం తప్పకుండా పాఠశాలకు రావాలని పిల్లలకి ఇచ్చినటువంటి యూనిఫామ్ షూస్ శుభ్రముగా ఉంచుకోవాలని సూచించిరి తల్లిదండ్రులకు పచ్చదనం పరిశుభ్రత పైన అవగాహన కల్పించారు. అనంతరం ప్రతి ఇంటి వద్ద ఒక మొక్కను నాటాలని మొక్కలు పంపిణీ చేశారు. తల్లిదండ్రులకు మ్యూజికల్ చైర్స్ తదితర పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అస్మి, ఖతిజ, సాజీర సుల్తానా, ఒనురప్ప అంజనాదేవి తదితరులు పాల్గొన్నారు.



## విశ్వమాత ఆశ్రమంలో
# గురుపౌర్ణమి వేడుకలు

**రాయదుర్గం, మేజర్ న్యూస్:** మండలంలోని మల్లాపురం గ్రామ పరిధిలో వెలిసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం విశ్వమాత ఆశ్రమంలో గురువారం వ్యాసపూర్ణిమ, గురుపౌర్ణమి వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయకమిటీ గౌరవాధ్యక్షులు రామమూర్తి స్వామీజి ఆధ్వర్యంలో లక్ష్మీసమేత నరసింహస్వామి సపరివార దేవతలకు ఉదయం పుణ్యాహం, పంచామృతాభిషేకం, పుష్పాలంకరణ, నైవేద్య పూజలు నిర్వహించారు. అనంతరం విశ్వమాత ఆశ్రమంలో శ్రీ సూక్త త్రిపుద్యహోమం, శ్రీహరీ రుద్రహోమం, గాయత్రీ హోమం, దత్తాత్రేయ హోమం,, పూర్ణాహుతి అనంతరం గురుపూజమహోత్సవం నిర్వహించారు. భక్తబృందం చేత అన్నవితరణ గావించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు బీటీ తిప్పేస్వామి, ఉపాధ్యక్షులు ధర్మన్న, సభ్యులు సత్యనారాయణ, జీఎన్ నరసింహులు, గురుప్రసాద్, వెంకటేశులు మరియు భక్తులు పాల్గొన్నారు.



## ఎల్ ఆర్ జి కళాశాలలో
## విద్యార్థుల అధ్యాపకుల ఆత్మీయ సమావేశం

**హిందూపురం కల్చరల్ మేజర్ న్యూస్:** రూరల్ మండల పరిధిలోని కిరికెర సమీపంలో గల ఎల్ ఆర్ జి కళాశాలలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ 2.0 ఆత్మీయ వాతావరణం లో జరిగింది. గురువులను గౌరవిస్తూ క్రమశిక్షణతో విద్యార్థులు నేర్చుకున్నప్పుడే విద్యార్థులు అనుకున్న లక్ష్యాలను సాధిస్తారని కళాశాల సెక్రటరీ బాల సుందరం తెలియజేశారు. తల్లిదండ్రులు ఎల్లప్పుడూ పిల్లల ప్రవర్తనను వారి ప్రవర్తనలో వచ్చే మార్పులను గమనించి చరవాణిలను ,చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా దూరంగా ఉన్నప్పుడే విద్యార్థులు ఉన్నత పౌరులుగా ఎదుగుతారని సంస్థల డైరెక్టర్ ప్రసాద్ తెలియజేశారు. ఈ సమావేశంలో ప్రిన్సిపల్ మాట్లాడుతూ పిల్లలు తమ కోరుకున్న జీవితం కావాలంటే సబ్జెక్టును కష్టపడి కాకుండా ఇష్టపడి నేర్చుకోవాలని అప్పుడు వారు ఆ రంగంలో విజయం సాధించడానికి అనుకూలంగా ఉంటుందని తెలియజేశారు. ఈ సమావేశంలో విద్యార్థుల తల్లిదండ్రులు ,విద్యార్థిని విద్యార్థులు, అధ్యాపక బృందం పాల్గొని అధ్యాపకులతో తమ పిల్ల యొక్క ప్రవర్తన వాళ్ళు చదువుతున్న విధానాన్ని అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ గా బ్రహ్మచారి పదవి బాధ్యతలను స్వీకరించారు.



## మహాత్మ గాంధీ జ్యోతిబా పూలే బాలుర గురుకుల పాఠశాలలో తల్లితండ్రుల ఉపాధ్యాయుల సమావేశం.

**మడకశిర మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, విద్యాశాఖ ఆదేశాల మేరకు మండల పరిధిలోని గుండుమల గ్రామంలో ఉన్న మహాత్మా జ్యోతిబా రావు పూలే బాలుర గురుకుల పాఠశాల లో గురువారం పాఠశాల ప్రిన్సిపాల్ రాజశేఖర్ ఆధ్వర్యంలో రెండవ తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, విద్యావ్యవస్థను మెరుగు పరచడానికి సమాజ భాగస్వామ్యం ముఖ్యంగా తల్లిదండ్రులు తమ పిల్లల విద్యా పురోగతి,ప్రవర్తన మరియు సామాజిక సమస్యలపై అవగాహనను చేసుకోవడానికి తల్లిదండ్రుల-ఉపాధ్యాయుల సమావేశాలు సహాయపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధి గా పాల్గొన్న గుండుమల మాజీ సర్పంచ్ చంద్రప్ప మాట్లాడుతూ, త్వరితగతిన మన గురుకుల పాఠశాల సొంత భవనాన్ని పూర్తిచేయి స్తానని విద్యార్థుల తల్లిదండ్రులకు హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ హనుమంతరాయుడు, వైస్ ఛైర్మన్, మరియు కమిటీ సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు,భోదన, భోదనేతర సిబ్బంది పాల్గొన్నారు

## ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసిన వడ్డే సిమెంట్ పోలన్న



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ నాయకుడు, వడ్డెర సంక్షేమ సంఘం నాయకులు వడ్డే సిమెంట్ పోలన్న పుట్టపర్తి ఎయిర్‌పోర్టులో ముఖ్యమంత్రి పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని మర్యాదపూర్వకంగా కలసి స్వాగతం పలికారు. వడ్డె సిమెంట్ పోలన్న వడ్డెర కులానికి సంబంధించిన సమస్యలను ముఖ్యమంత్రికి వివరించారు. ముఖ్యంగా గత ఐదేళ్లుగా వడ్డెర వర్గానికి జరిగిన అన్యాయాలను, విద్య, ఉపాధి, సామాజిక సంక్షేమ కార్యక్రమాల్లో అనుదినంగా ఎదురవుతున్న వివక్షను వివరించారు. వడ్డెర్లకు ప్రత్యేక అభివృద్ధి పథకాలు, విద్యా వృత్తి నిపుణులుగా వారిని ప్రోత్సహించేందుకు ప్రత్యేక కార్పొరేషన్‌లు, పదవులలో హక్కుదారులకు ప్రాధాన్యత లభించేలా చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆప్యాయంగా స్పందిస్తూ, వడ్డెర సమాజ అభివృద్ధికి తెలుగుదేశం పార్టీ కట్టుబడి ఉందని, తగిన చర్యలు తప్పక తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు సమాచారం.










# కొత్తచెరువులో ముఖ్యమంత్రి పర్యటన దృశ్యాలు














## ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు



నల్లచెరువు, మేజర్ న్యూస్ :మండల వ్యాప్తంగా గురు పౌర్ణమి వేడు కలు ఘనంగా జరి గాయి. శ్రీ గీతా మంది రం యందు పౌర్ణమి సందర్భంగా శ్రీకృష్ణ నికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆడి అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు దాదెం వెంకట శివారెడ్డి ఆధ్వర్యంలో అన్న దానం నిర్వహించారు. మండల కేంద్రంలోని శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో గురు పౌర్ణమి వేడుకలో భాగంగా స్వామి వారి ప్రతిరూపానికి ప్రత్యేక అలంకరణ, ప్రత్యేక పూజలు నిర్వహించి విచ్చేసిన భక్తులకు స్వామివారి దర్శన భాగ్యం కల్పించారు. ఆలయ కమిటీ ఆధ్వ ర్యంలో పలు కార్యక్ర మాలు నిర్వహించి విచ్చేసిన భక్తాదులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆల య అభివృద్ధికి అన్న దానానికి పలువురు విరాళాలు అందజేశారు. హరీష్ శెట్టి, కరే రవి శంకర్, పతి, రాజు, మాజీ సర్పంచ్ బొమ్మిరెడ్డి నరసింహారెడ్డి, హొటల్ రేఖ బాబు,రాజులతో పాటు పలువురు పాల్గొన్నారు.

## సాయిబాబా ఆలయంలో ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ ప్రత్యేక పూజలు



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:గురుపౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని నగరంలోని శ్రీ షిరిడీ సాయి బాబా దేవస్థానంలో స్వామివారిని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ గురువారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె టిడిపి నాయకులతో కలిసి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ అధ్యక్షులు జయచంద్ర చౌదరి, కమిటీ సభ్యులు ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు.

## శాసనకోట ఉన్నత పాఠశాలలో ఘనంగా మెగా పీటీఎం



పరిగి మేజర్ న్యూస్:శ్రీ సత్య సాయి జిల్లా పరిగి మండలం శాసన కోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్ ప్రధానోపాధ్యాయులు శ్రీధర్ మూర్తి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా పిల్లలు చేసిన నృత్యాలు సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి, ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మాలతి, పంచాయతీ కార్యదర్శి భాస్కర్ రెడ్డి పాఠశాల కమిటీ చైర్మన్ హనుమంతు, విద్యార్థిని విద్యార్థులకు బహుమతులను అందజేశారు, ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది డి లక్ష్మీనారాయణ, నరసప్ప, షేక్షావలి, పాండురంగప్ప, శ్రీనివాసులు, రోహిణి, లోకేశ్వరి,విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కోడిపల్లిలో ఆత్మీయ సమావేశం

లేపాక్షి, మేజర్ న్యూస్: లేపాక్షి మండలం లోని కోడి పల్లి గ్రామ పాఠశాలలో గురు వారం మెగా పేరెంట్స్ టీచర్స్ డే కార్యక్రమం ఘనంగా నిర్వహిం చడం జరిగింది. ఈ కార్యక్రమానికి దాతలు సాయంతో ఆటల పోటీలో విజయం సాధించిన విద్యార్థులు తల్లిదండ్రులకు పాఠశాలకు విచ్చేసి నా పేరెంట్స్ అందరికి బహుమతులు, విద్యా ర్థులకు పుస్తకాలు మిఠాయిలు అంద జేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి స్థానిక ఎంపీటీసీ, గంగాధర్, ఎక్స్ సర్పంచ్ నాగరాజు, బద్రీనాథ్, డీలర్ రాజశేఖర్ రెడ్డి, కూటమి నాయకులు ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు పాల్గొ న్నారు.



# "సూపర్" వైద్య సేవలను అందించండి

## – ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఆత్మారాం

అనంతపురం, మేజర్ న్యూస్ : నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి అనుబంధంగా కొనసాగుతున్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో రోగులకు వైద్య సేవలను మరింతగా చేరువ చేయాలని వైద్యులను, వైద్య సిబ్బందిని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఆత్మారాం తెలిపారు. గురువారం ఉదయం సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఇటీవల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన క్యాజువాలిటీలో వసతులపై ఆరా తీశారు. డి ఎం ఈ ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన నేపథ్యంలో మరింత మెరుగైన వైద్య సేవలను అందించేందుకు కృషి చేద్దామని పిలుపునిచ్చారు. వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలను అందించే దిశగా తమ సేవలను మార్చుకోవాలని సూచించారు. ఆయా వార్డులకు సంబంధించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వాటిని త్వరితగతి నా పరిష్కరించేందుకు పెద్ద ఎత్తున చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అన్ని వర్గాల సహకారంతో మరింత మెరుగైన వైద్య సేవలను అందించేందుకు కృషి చేద్దామని పిలుపునిచ్చారు. ప్రస్తుతం సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో ఏర్పాటు చేయనున్న వివిధ విభాగాలకు సంబంధించి జరుగుతున్న పనులను ఆయన ఆరా తీశారు. సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న ప్రత్యేక వైద్య విభాగానికి సంబంధించి ప్రస్తుత పరిస్థితి పై ఆరా తీశారు. అదేవిధంగా క్యాన్సర్ యూనిట్లో రేడియో కోబాల్ట్



యూనిట్ త్వరలో ఏర్పాటు చేయనున్న మెరుగైన వైద్య సేవలపై సంబంధిత అధికారులతో ఆయన ప్రత్యేకంగా మాట్లాడారు. ఈ సందర్భంగా త్వరితగతిన పనులను పూర్తి చేసి రోగులకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. ఈ అంశానికి సంబంధించి నిర్లక్ష్యం వహించకుండా పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. అదేవిధంగా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో ఓపి సేవల మెరుగుకు ఆయా నర్సింగ్ కళాశాల నుంచి వచ్చే ట్రైనీ అభ్యర్థులకు ప్రత్యేకంగా వారిని సూపర్ స్పెషాలిటీకి కేటాయించి ఓపి అవస్థలను తగ్గించాలన్నారు. త్వరలోనే పనులను ప్రారంభించి అందుబాటులోకి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఎం ఓ డాక్టర్ రామకృష్ణ, నర్సింగ్ సూపరింటెండెంట్ నాగమణి పాల్గొన్నారు.

## పాంచజన్య పాఠశాలలో ఘనంగా మెగా పేరెంట్స్ మీటింగ్ 2.0

హిందూపురం మేజర్ న్యూస్: – రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన కార్యక్రమమే తల్లికి వందనం, మెగా పేరెంట్స్ మీటింగ్ 2.0 ను హిందూపురం పట్టణం లో గల పాంచజన్య పాఠశాలలో అధ్యక్షులు శ్రీనివాసులు, కరస్పాండెంట్ నందకుమార్ అధ్యక్షతన హెల్త్ సెక్రటరీ పద్మ లీలా విశిష్ట అతిథిగా పాల్గొని ఉదయం 10 గంటలకు తల్లిదండ్రుల మరియు విద్యార్థుల కరతాళ ధ్వనుల నడుమ మెగా పిటిఎం 2.0 కార్యక్రమం ప్రారంభించారు. పాఠశాల అధ్యక్షులు సభను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి తొలి గురువు తల్లి, ఆ తర్వాత స్థానం ఉపాధ్యాయుడిదే. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కలిసి చర్చించుకుని విద్యార్థుల సామర్థ్యాన్ని పెంచాలన్నదే. పాఠశాలలో సాంకేతికంగా విద్యార్థుల పరిజ్ఞానాన్ని పెంచాలన్న ఉద్దేశంతో ఏ ఐ, కమ్యూనికేషన్స్ స్కిల్స్, ఐ ఐ టి మొదలైన సబ్జెక్టులను ప్రవేశపెట్టామని తెలియజేశారు.పాఠశాల



అధ్యక్షులు ఆధ్వర్యంలో తల్లికి వందనం, పీ టీ ఎం 2.0 సమావేశం ద్వారా తల్లిదండ్రులలో ఉత్సాహాన్ని నింపినారు. మ్యూజికల్ చైర్స్, టగ్ ఆఫ్ వార్ ఆటలను నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులను అందజేసారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఎం గాయత్రి , ఏ ఓ భాస్కర్ , సూపరింటెండెంట్ విజయేంద్ర, ఏ హెచ్ ఎం లు శశికళ, సతీష్ కుమార్,షేక్ అబ్దుల్ రజాక్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొని జయప్రదం చేసినారు.

## ఏఎంసిలో హై టెన్షన్ విద్యుత్ ఏర్పాటుకు ప్రత్యేక కమిటీ



అనంతపురం, మేజర్ న్యూస్ : ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని ఏఎంసీలో ప్రత్యేకంగా విద్యుత్ అంతరాయం లేకుండా నిరంతర విద్యుత్ ఏర్పాటు చేసేందుకు గత ఏడాది నుంచి అన్ని విధాలుగా సౌకర్యాలు ఉన్న ఆలస్యం అయినందుకు నూతనంగా కమిటీని నియమించి విద్యుత్ సరఫరా ఏర్పాటుకు కృషి చేస్తున్నామని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఆత్మారాం తెలిపారు. ఈ సందర్భంగా కమిటీలో డాక్టర్ భీమ్సేన ఆచారి, డాక్టర్ శ్రీనివాసులు, నర్సింగ్ సూపరింటెండెంట్ నాగమణి, బయో మెడికల్ ఇంజనీర్ గురు బసవ, ఎలక్ట్రికల్ సూపర్వైజర్ హరిప్రసాద్ లను నియమించడం జరిగిందన్నారు. వారు ఆయా పరిస్థితులను బట్టి రోగులను ఇతర వార్డుకు షిఫ్ట్ చేసి అనంతరం వేగవంతంగా విద్యుత్ పనులను పూర్తి చేయాలని ఆదేశించడం జరిగిందన్నారు. త్వరలోనే పనులను ప్రారంభిస్తామని ఆయన స్పష్టం చేశారు.

## విద్యాబుద్ధులు నేర్పిన గురువుకు సన్మానం

తాడిపత్రి మేజర్ న్యూస్ : భారతీయ జనతా పార్టీ పిలుపు మేరకు గురు పౌర్ణమి సందర్భంగా విద్యాబుద్ధులు నేర్పినటువంటి నా గురువులు నరసయ్య (ప్రభుత్వ ఉపాధ్యాయులు) ని శాలువా మరియు పూల మాలతో సత్కరించి పాదాభివందనం చేసి ఆయన ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మైదుకూరు ఆంజనేయులు, రాంబాబు, శేషనంద రెడ్డి, ఈశ్వరాజు,వెంకట సుబ్బయ్య, ఓబిరెడ్డి పాల్గొన్నారు..

## పేరెంట్స్ మీటింగ్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి

తాడిపత్రి మేజర్ న్యూస్: విద్యార్థుల భవిష్యత్తు,విద్యాభివృద్ధి, కోసం మెగా పేరెంట్స్ మీటింగ్ కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగిందని ఎమ్మెల్యే జేసియాస్మిన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన పట్టణంలోని మెయిన్ బజారు బాలికల ఉన్నత పాఠశాల మరియు పుట్లూరు రోడ్డు బైపాస్ లో ఉన్న కేజీబీవీ పాఠశాల నందు ఏర్పాటు చేసిన పేరెంట్స్ మీటింగ్లో ఆయన పాల్గొన్నారు. పాఠశాలలో కావాల్సిన మౌళిక వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. కేజీబీవీ పాఠశాల విద్యార్థులు ల్యాబ్ కావాలని అడగడంతో తొందర్లో ఏర్పాటు చేయిస్తామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులలో నైపుణ్యం పెంచడానికి , సృజనాత్మకత పెంచడానికి, విద్యార్థులకు భవిష్యత్తుకు బంగారు బాట వేయడానికి ఈ మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. కూటమిప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యా వ్యవస్థలో అనేక మార్పులు తీసుకురావడం జరిగిందన్నారు.అందులో భాగంగా నిర్వహించిన మెగా పీటీఎం 2.0 కార్యక్రమంలో ప్రతి విద్యార్థి తల్లిదండ్రులు పాల్గొనడం సంతోషకరమన్నారు..విద్యార్థుల భవిష్యత్తు ఉన్నతంగా ఉండాలనే లక్ష్యంతో, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల మధ్య సమన్వయం నెలకొల్పడానికి మెగా పీటీఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తు న్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యాధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, పాల్గొన్నారు.





## ఘనంగా ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సమావేశం

గాండ్లపెంట, మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో గురువారం ఘనంగా విద్యార్థుల తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రజా ప్రతినిధులు,విద్యాధికారులు, మండల అధికారులు పాల్గొని పాఠశాలల్లో అందిస్తున్నటువంటి సౌకర్యాలు వివరించారు. స్థానిక ఉన్నత పాఠశాలలో విద్యార్థుల తమ తల్లులకు వందనం చేసి ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేటు పాఠశాలలో దీటుగా మౌలిక వసతులను కల్పించడం జరిగిందని, మునుపెన్నడూ లేని విధంగా విద్యా వ్యవస్థ కు పెద్దపీట వేయడం జరిగిందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ బాబురావు, ఎంపీపీ సోమశేఖర్ రెడ్డి. సర్పంచ్ రహమతుల్లా, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు కేశవ రెడ్డి, విద్యాధికారులు కృష్ణా నాయక్, శ్రీనివాసు లు, మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు వెంకటరమణ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ప్రసాద్, పాఠశాల కమిటీ చైర్మన్ రెడ్డె నాయక్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి మహేశ్వర మారుతి, అక్రమ్ బాషా, దోని కొండ ఆనంద్,మాజీ కో ఆప్షన్ సికిందర్, ఉపాధ్యాయులు ముంతాజ్ అలీ , పలువురు ఉపాధ్యాయులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులతో ఆత్మీయ సమ్మేళనం

నల్లచెరువు, మేజర్ న్యూస్ :రాష్ట్ర ప్రభుత్వాదేశాల మేరకు మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాల యందు విద్యార్థుల తల్లిదం డ్రులు, ఉపాధ్యా యుల ఆత్మీయ సమ్మే ళనం నిర్వహించారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపా ధ్యాయులు విజయ లక్ష్మి ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళ కార్య క్రమాన్ని నిర్వహించా రు. పలువురు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభు త్వం కార్పొరేట్ విద్య లతో దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థు లకు అన్ని సదు పాయాలు కల్పిస్తూ వారికి అండగా ఉం టూ,తల్లికి వందనం పథకాన్ని అమలు పరుస్తూ వారికి అండ గా ఉన్నారని, ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో కూడిన విద్యను అలవర్చుకోవడంతో ఉన్నతస్థాయికి వెళ్ళ గలరన్నారు. విద్యా ర్థులు అభ్యున్నతికి తల్లిదండ్రుల సహకారంతోపాటు పర్యవేక్షణ ఉండాలని, బాల్య దశలోనే చెడు అలవాట్లకు విద్యార్థు లు బానిస కాకుండా వాటిని నియంత్రించే విధానాన్ని వారికి అవ గాహన కల్పించాల న్నారు. అనంతరం విద్యార్థుల తల్లిదం డ్రులతో ఆటల పోటీలు నిర్వహించి పాల్గొన్న వారికి బహుమతులు అందజేశా రు. విద్యార్థినిల నృత్యాలు అందరినీ ఆనందింప చేశాయి. కార్యక్రమంలో తహ సిల్దార్ జమునల్లా ఖాన్, ఎంపీడీవో రఘునాథ్ గుప్త, వైద్యాధికారిని అలేఖ్య, రెవెన్యూ ఇన్స్పెక్టర్ లక్ష్మీదేవి, సర్పంచ్ పంచర త్నమ్మ, ఎంపీటీసీ లక్ష్మి, కార్యదర్శి నరేష్, మాజీ జెడ్పిటిసిలు అబ్దుల్ ఖాదర్, నాగ భూషణ్ నాయుడు, రామనాథం శెట్టి, వ్యాయామ ఉపాధ్యాయులు షఫీ, సచివా లయ సిబ్బంది నూరు ద్దీన్, ఉపాధ్యాయు లు, తల్లిదండ్రులు, గ్రామస్తులు తది తరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు మంచి క్రమశిక్షణతో విద్యాభివృద్ధిలో రాణించాలి

### - మున్సిపల్ చైర్ పర్సన్ డి.ఈ.రమేష్ కుమార్

హిందూపురం మేజర్ న్యూస్: - రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మెగా పేరెంట్స్ మీటింగ్ 2.0 రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పాఠశాలలో తల్లిదండ్రులు ఉపాధ్యాయులు ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. స్థానిక పట్టణం పరిధి కొట్నూరు లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, దుర్గాబాయి దేశ్ముఖ్ మునిసిపల్ పాఠశాలల్లో గురువారం ఏర్పాటుచేసిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఆత్మీయ సమావేశంలో ముఖ్య అతిథిలుగా మున్సిపల్ చైర్ పర్సన్ డి.ఈ. రమేష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున హాజరయ్యారు. ఈ సందర్భంగా మునిసిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ విద్యార్థులు మంచి క్రమశిక్షణతో విద్యాభివృద్ధిలో రాణించాలని , తల్లిదండ్రులు పిల్లల చదువు విషయంలో సమయం కేటాయించి ప్రత్యేక శ్రద్ధ వహించాలని, విద్యార్థుల చదువుల పట్ల, వారి ప్రవర్తన పట్ల ఉపాధ్యాయులతో చర్చించినప్పుడే విద్యార్థుల్లోని ప్రతిభ తెలుస్తుందని పేర్కొన్నారు. విద్యార్థులు కూడా క్రమశిక్షణతో విద్యను అభ్యసించినప్పుడే జ్ఞానాన్ని సంపాదించి వారిలో ఉన్న సృజనాత్మకత తెలుస్తుందని.విద్యార్థి దశ నుండే విజ్ఞానంను పెంపొందించుకోవచ్చని నేటి బాలలే రేపటి పౌరులు, రేపటి పౌరులే దేశాన్ని నిర్మించే రథసారథులని, భవిష్యత్ లో విద్యార్థులందరూ ఉన్నత స్థాయిలో స్థిరపడతారని తెలియజేశారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించే బాధ్యత మనందరిదని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మల్లికార్జున గౌడ్, ఎమ్.ఈ.ఓ. లు గంగప్ప, ప్రసన్న లక్ష్మీ, జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నరసింహులు, దుర్గాబాయి దేశ్ముఖ్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సూర్యనారాయణ, విద్యా కమిటీ చైర్మన్ లు నవీద్, రెహమాన్, వార్డు ఇంచార్జీ చంద్రశేఖర్, టిడిపి నాయకులు కిష్టప్ప, సురేష్, అశోక్ కుమార్, వేణు, నరసప్ప, ప్రభాకర్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# మహిళా సంఘాల చేయూతతో మరింత ప్రగతి సాధించాలి : కేంద్రమంత్రి



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : మహిళలు ఆర్థికంగా సామాజికంగా అన్ని రంగాలలో అభివృద్ధి సాధించినప్పుడే ఆర్థిక స్వాలంబన రాజ్యమవుతుందని కేంద్రం వ్యవసాయ రైతు గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ పేర్కొన్నారు. ఆయన రెండు రోజులు పర్యటనలో భాగంగా పుట్టపర్తికి విచ్చేసి. గురువారం పుట్టపర్తి మండల పరిధిలోని పెడపల్లి గ్రామంలో మహిళా సంఘాలు, వ్యవసాయ, జిల్లా గ్రామీణ శాఖ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి అచ్చం నాయుడు సెల్ప్ సీఈవో వాకాటి అరుణ, ఆంధ్రప్రదేశ్ చీఫ్ సెక్రటరీ , కలెక్టర్ , జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ ,డి ఆర్ డి ఏ పిడి నర్సయ్య, వ్యవసాయ శాఖ ఏడి సుబ్బారావు పెడపల్లి సర్పంచ్ మంగిలి బాయ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళా సంఘాలకు శ్రీనిధి ద్వారా 437 కోట్లు చెక్కును అందజేశారు. అంతకుమునుపు టెర్రకోట కళా ఉత్పత్తులు ప్రదర్శన మరియు అమ్మకం, విద్యానంద్ మిల్లెట్స్, మ్యాజిక్ చిరుధాన్యాల ఆహార ఉత్పత్తులు, వ్యవసాయ శాఖ, వితనోత్పత్తి, గ్రామీణ అభివృద్ధి సంస్థ వెలుగు స్వయం సహాయక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్టాళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు తయారు చేసిన ఉత్పత్తులను కేంద్ర రాష్ట్ర మంత్రులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి చౌహాన్ మాట్లాడుతూ నేడు మనమంతా రసాయన ఎరువులు వాడకం వలన భూములు సారవంతం కోల్పోతున్నాయని, వ్యవసాయ ఉత్పత్తులు తగ్గిపోతున్నాయి అందువలన రైతులు సేంద్రియ వ్యవసాయ పద్ధతుల ద్వారా ఘన జీవామృతం, ద్రవ జీవామృతం మీ మాంస, వంటి వ్యవసాయ పద్ధతులను వినియోగించి పంటలు దిగుబడి పెంచుకోవడంతో పాటు ప్రజలు ఆరోగ్యవంతంగా జీవించవచ్చునని తెలిపారు. అంతేకాకుండా మహిళా సంఘాల ద్వారా ఆంధ్ర రాష్ట్రంలో ఇప్పటికే చాలామంది మహిళలు ఆర్థిక ఎదుగుదల సాధిస్తున్నారని వారు మరింత మెరుగుపడి లక్షాధికారులు కావాలన్నదే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమన్నారు. మండల సమైక్యల ద్వారా సంఘాలకు ప్రభుత్వ సంస్థల ద్వారా మరింత రుణ సౌకర్యం కల్పించి ఆదుకొని, అన్ని రంగాలలో అభివృద్ధి సాధించాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వ్యవసాయ శాఖ అధికారులు, సెర్ప్ సిబ్బంది, మహిళా సంఘ నాయకులు, రైతులు, పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలో కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ పాఠశాలలు

### - అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో క్రీడల పై ప్రత్యేక శిక్షణ ఏర్పాటు చేస్తాం



లేపాక్షి, మేజర్ న్యూస్: మండల కేంద్రంలో గల మహాత్మా గాంధీ జ్యోతిబాపూలే పాఠశాల మెగా పేరెంట్స్ మీటింగ్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లేపాక్షి మండల అధ్యక్షులు అభిలాష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులను వారి తల్లిదండ్రుల ను ఉద్దేశించి వారు మాట్లాడుతూ నేడు కార్పొరేట్ పాఠశాలలకు ఏ మాత్రం తీసిపోకుండా ప్రభుత్వ పాఠశాలల్లో ఆధునిక వసతులతో పాటు విద్యా ప్రమాణాలు మెండుగా ఉన్నాయ ని, యువ నాయకులు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి లోకేష్ బాబు ప్రభుత్వ విద్యకు అధిక ప్రాధాన్యత ను ఇస్తున్నారని గుర్తు చేశారు. ప్రభుత్వ పాఠశాలలో డొక్కా సీతమ్మ గారి నాణ్యమైన మధ్యాహ్న భోజనం, ఉచితంగా పుస్తకాలు, ఉచితంగా యూనిఫాం, షూస్ అందిస్తున్నారని, అదేవిధంగా ప్రతి విద్యార్థికి తల్లికి వందనం కింద 13వేలు జమ చేయడం జరిగిందని తెలియజేశారు. దేశంలో మరే ఇతర రాష్ట్రంలో కూడా ఈ విధంగా ప్రభుత్వ విద్యను అభివృద్ధి చేస్తున్న ప్రభుత్వాలు లేవని చెప్పారు. తాను కూడా ప్రభుత్వ పాఠశాలలో చదివి ఈ స్థాయికి వచ్చాన ని గుర్తు చేశారు. చదువుతో పాటు ఆటపాటల్లో విద్యార్థులు రాణించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థులకు జీవితంలో కష్టాలు ఎదుర్కొనే శక్తి అధికంగా ఉంటుందని పేర్కొన్నారు. గురువు లను ఆదర్శంగా తీసుకుని ఉన్నత శిఖరాలకు వెళ్లాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల తెలివితేటలు పెంచేందుకు త్వరలో ప్రతి పాఠశాల లో క్రీడల పై ప్రత్యేక శిక్షణ ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో లేపాక్షి మండల కో ఆర్డినేటర్ ఈ జయప్ప, మాజీ ఎంపీపీ ఆనంద్, ప్రకాష్, జానసేనా పార్టీ మండల కన్వీనర్ బాలాజీ గౌడ్,బీజేపీ పార్టీ మండల కన్వీనర్ నరసింహమూర్తి, మల్లికార్జున, బీజేపీ నాయకులు నరసింహమూర్తి,శంకరా, శివ శంకర్ గౌడ్ గోవిందు, మంజు, శ్రీ రామప్ప,మూర్తి ఆదినారాయణ, నాగరాజు,పేరెంట్స్ కమిటీ అధ్యక్షులు సఫివుళ్ళ, విద్యా ర్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# శాంతినికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో మెగా ఆత్మీయ సమావేశం




కదిరి టౌన్, మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వ ఆదే శాల మేరకు స్థానిక శ్రీ శాంతినికేతన్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో గురువారం సంస్థ అధినేత మోమిన్ సలీం భాషా ఆధ్వ ర్యంలో తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రిటైర్డ్ ఉపాధ్యాయుడు వీరాస్వామి హాజ రయ్యారు. ఆయన మాట్లాడుతూ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన ఈ కార్య క్రమం ఎంతో ప్రతిష్టా త్మకమైనదన్నారు. ముఖ్యమంత్రి ప్రతి విద్యార్థికి 13 వేలు ఇచ్చినందుకు ఆయన కృతజ్ఞతలు తెలియ జేశారు. మొదట విద్యార్థులు వారి తల్లు లకు పాదాభివందనం చేసి, విద్యాబుద్ధులు సత్ప్రవర్తనతో ఉన్నత స్థాయికి చేరాలని, ఈ సందర్భంగా తల్లులు విద్యార్థులను దీవిం చారు. ఈ సందర్భంగా సంస్థ అధినేత మోమి న్ సలీం భాషా మాట్లా డుతూ తల్లిని మించి న దైవం లేదన్నారు. అదే విధంగా ఉపాధ్యా యులు గురుబ్రహ్మణి కూడా అన్నారు. చాలామంది పిల్లలు తమ తల్లులను స్మరిం చుకోవడం లేదని, ఆయన ఆవేదనని వ్యక్తం చేశారు. దైవ సమానులైన తల్లి దండ్రుల గొప్పతనం గురించి ఆయన విద్యార్థులకు వివరిం చారు. ఉపాధ్యా యులు తల్లిదండ్రుల మెగా పేరెంట్స్, అమ్మ కు వందనం వంటి బృహత్తర కార్యక్రమా న్ని పాఠశాల ప్రవేశ పెట్టిన ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ లకు సలీం భాష కృతజ్ఞ తలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు తల్లిదండ్రులు, ఉపా ధ్యాయులు పాల్గొ న్నారు.



## శ్రీ షిరిడి సాయి దేవాలయంలో ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు

శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండల కేంద్రంలోని చెరువు కట్టపైన వెలసిన శ్రీషిరిడి సాయిబాబా మందిరంలో బాబా భక్తాదుల ఆధ్వర్యంలో గురుపౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేకువ జాము నుంచే భక్తులు పెద్ద ఎత్తున ఆలయానికి చేరుకొని సాయిబాబాను దర్శించుకోవడం జరిగింది.దీంతో సాయిబాబా ఆలయం భక్తులతో రద్దీగా మారిపోయింది.తెల్లవారు జామునుండే బాబాకు ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక పూలతో బాబాను అలంకరించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించినట్లు ఆలయ అర్చకులు హరి స్వామి తెలియజేశారు.బాబాగుడి అంతా నూతన బెలూన్స్ మరియు ప్రత్యేక పూలతోను విద్యుత్ దీపాలతో అలంకరించడం జరిగింది.సాయిబాబా ఆలయానికి భారీగా భక్తులు పోటెత్తారు.సాయిబాబా ని దర్శించుకొని తన్మయానికి గురయ్యారు. తమ గురువు తమ దైవం శ్రీషిరిడీ సాయినాధుడిని దర్శించుకుని పావనమయ్యారు.పూజలలో పాల్గొన్న భక్తాదులకు తీర్థ ప్రసాదాలతో పాటు ప్రత్యేక అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో శ్రీషిరిడీ సాయి ఆలయ కమిటి సభ్యులు మరియు బాబా భక్తబృందం,సాయి బంధువులు తదితరులు పాల్గొన్నారు.

## 12న తాడేపల్లిలో మందకృష్ణ ఆత్మీయ సన్మాన సభకు తరలిరండి

### - ఎంఈఎఫ్ జాతీయ అదనపు ప్రధాన కార్యదర్శి బండారు శంకర్





అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ కు ఈనెల 12 న గుంటూరు జిల్లా తాడేపల్లిలోని సి ఎస్ఆర్ కళ్యాణ మండపంలో ఎస్సీ ,ఎస్టీ గెజిటెడ్ అధికారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఆత్మీయ సన్మాన సభకు రాష్ట్రంలోని ఎస్సీ ఎస్టీ గెజిటెడ్ అధికారులు, ఎంఈఎఫ్ జాతీయ, రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి నాయకులు, మాదిగ ఉద్యోగులు తరలివచ్చి విజయవంతం చేయాలని ఎం ఈ ఎఫ్ జాతీయ ఆదనపు ప్రధాన కార్యదర్శి బండారు శంకర్ గురువారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. మంద కృష్ణ మాదిగ 30 ఏళ్ల పాటు పోరాడి ఎస్సీ వర్గీకరణ సాధించి మాదిగ, ఉపకులాలకు వెయ్యేళ్ళ భవిష్యత్తును అందించారని కొనియాడారు. ఎస్సీ ఉద్యోగుల పదోన్నతుల్లోనూ ఎస్సీ వర్గీకరణ అమలు చేయించిన ఘనత మంద కృష్ణ మాదిగకే దక్కుతుందన్నారు. గతంలో ఉద్యమాలు నిర్వహించి ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులకు పదోన్నతుల్లో కూడా రిజర్వేషన్లను అమలు చేయించారని, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ ను నిర్వీర్యం చేయడానికి ప్రభుత్వాలు కుట్రలు పన్నితే ఢిల్లీ స్థాయిలో జాతీయ ఉద్యమాలను నిర్వహించి అట్రాసిటీ యాక్ట్ ను పరిరక్షించిన నాయకుడు మంద కృష్ణ మాదిగ అని కొనియాడారు.ఎస్సీ ఎస్సీ వర్గాల హక్కుల కోసం గళం ఎత్తి సేవలను గుర్తిస్తూ నిర్వహించనున్న సన్మాన సభకు తరలి రావాలని పిలుపునిచ్చారు.

## నూతన అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరణ

చిలమత్తూరు, మేజర్ న్యూస్: చిలమత్తూరు మండలం కోడూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడి గా నాగార్జున గురువారం పదవీ బాధ్యతలు స్వీకరణ చేశారు. అదే విధంగా పర్సన్ మెంబెర్స్ గా కొల్లమ్మ, పంది పర్తి నారాయణప్ప, బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ శ్రీనివాసులు, ఎస్సీ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ బేకిరి గంగాధర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీలో కష్టపడి పనిచేస్తే పదవులు తప్పకుండా వస్తాయనే వాటికీ ప్రత్యక్ష ఉదాహరణ నాగార్జున అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కోడూరు, టేకులోడు సర్పంచులు మురళిమోహన్, బయప రెడ్డి,శ్రీదేవి, చెన్నమ్మ, సీనియర్ నాయకులు, మాజీ ఎంపీపీ గౌరిశంకర్, లక్ష్మీనారాయణ యాదవ్, నారాయణప్ప, సూర్య నారాయణ, పంది పర్తి గంగాధర్, హెూటల్ చంద్ర , అరటికాయ వెంకటేష్, కోడూరు పంచాయతీ నాయకులు, మండల తెలుగుదేశం పార్టీ నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

## వాస్తు పండిత్ ధనుంజయ స్వామికి ఘన సన్మానం



మడకశిర, మేజర్ న్యూస్: స్థానిక పట్టణ పరిధిలోని పెనుగొండ ప్రధాన రహదారి వద్ద ఉన్న శ్రీ భూమా నంద ఆశ్రమంలో గురువారం గురు పౌర్ణమి సందర్భంగా శ్రీ భూమానంద ఆశ్రమ వ్యవస్థాపకులు ప్రముఖ వాస్తు పండిట్ ధనుంజయ స్వామిని కిసాన్ మోర్చా రాయలసీమ జోనల్ ఇంచార్జ్ చంద్రశేఖర్ ధనుంజయ స్వామికి శాలువా కప్పి పూలమాలవేసి ఘనంగా సత్కరించారు. అనంతరం ఆశ్రమంలో గురుపౌర్ణమి సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి కిసాన్ మోర్చా రాయలసీమ జోనల్ ఇంచార్జ్ చంద్రశేఖర్, అసెంబ్లీ ఇన్చార్జ్ డాక్టర్ కె ఆర్ వి గుప్తా, గ్రామ కమిటీల ఇన్చార్జి మెలవాయి నాగరాజు, మార్కెట్ యార్డ్ కన్వీనర్ సుబ్బారాయుడు, జిల్లా కార్యవర్గ సభ్యులు సి ప్రభు, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా ఉట్ల పరుష

### - కేరింతలు కొడుతూ చిందేసిన యువకులు - ఉట్లు పగల కొట్టేందుకు పోటీ

పామిడి, మేజర్ న్యూస్: పట్టణంలోని రంగసుభే పిర్కా భావసార క్షత్రియ సమాజ్,డబ్బిధార్ ఫిర్కా భావసార క్షత్రియ సమాజ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవ వేడుకల్లో భాగంగా గురువారం చేపట్టిన ఉట్ల పరుష వైభవంగా జరిగింది. పెద్ద పాండురంగస్వామి దేవాలయం నుంచి ఒక ఉట్టిని, రంగ సుభేఫిర్కా భగవాన్ దాస్ విఠోబస్వామి దేవాలయం నుంచి ఒక ఉట్టిని భక్తులు మేళతాళాలతో భక్తి గీ తాలాపన చేసుకుంటూ తీసుకువచ్చి ఉట్లమానుకు కట్టారు. ఉట్లమాను ప్రాంతంలో వందలాది మంది యువత కేరింతలు కొడుతూ చిందేశారు. చూపరులను సైతం ఉత్తేజపరిచారు. ఉట్లు కొట్టేందుకు యువకులు పోటీ పడ్డారు. పగిలిన ఉట్లు నుంచి జాలువారే ప్రసాదం కోసం భక్తులు తువాళ్లు, చేతులు అడ్డం పెడుతూ పోటీపడ దంతో తోపులాట జరిగింది. ఉట్ల పరుషలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా సీఐ యుగంధర్ తన సిబ్బందితో తగిన చర్యలు తీసుకున్నారు.



మంగళవాలుద్యాల నడుమ భజనలు చేస్తూ వివిధ పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించిన బ్రహ్మరథోత్సవంపై రుక్మిణి సమేతంగా విఠోబస్వామి వారిని పట్టణ పురవీధుల గు ండా ఊరేగించారు.

### విఠోబస్వామికి బ్రహ్మరథోత్సవం

పట్టణంలోని శ్రీ రంగ సుభేఫిర్కా భగవాన్ దాస్ విఠోబస్వామి దేవాలయంలో రంగ సుభేఫిర్కా భగవాన్ దాస్ విఠోబ దేవాలయ నిర్వాహకులు, రంగ సుభేఫిర్కా భావ సార క్షత్రియ సమాజ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. స్వామి వారికి అభిషేకములు, అర్చనలు చేశారు.



## కొత్తూరు పాఠశాలలో ఘనంగా తల్లిదండ్రుల ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : తల్లిదండ్రుల ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం గురువారం కొత్తూరు ఉన్నత పాఠశాలలో అట్టహాసంగా ప్రధానోపాధ్యాయులు నాగరాజు ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ.. తల్లిదండ్రులు తమ పిల్లలు విద్యాపరంగా, ప్రవర్తనాపరంగా ఏ స్థాయిలో ఉన్నారో సమాజం శాల పట్ల ఎలాంటి అవగాహన కలిగి ఉన్నారో తెలుసుకునడంతోపాటు, అర్థం చేసుకోవడానికి ఈ మెగా పీటీమ్ ఉపయోగపడుతుంది. విద్యార్థుల ప్రయోజనాల కోసం ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల నుండి ఎలాంటి సహకారం కోరుకుంటున్నారు, అదే విధంగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయ నుండి ఎలాంటి సహకారం కోరుకుంటున్నారు. పరస్పరం తెలుసుకునేందుకు ఒక మంచి వేదిక ఇది అన్నారు.

సమాజ భాగస్వామ్యమై ఉననప్పుడే ఏ రంగమైన అభివృద్ధి చెందుతుందని, బలంగా విశ్వసించే మన ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర అభివృద్ధిలో కూడా సమాజం కీలక భాగస్వామి కావాలన్నదే వారి ప్రధాన ఆకాంక్షని, ముఖ్యంగా తల్లికి వందనం ఇవ్వడంలో ముఖ్యమంత్రి చొరవ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రోత్సాహంతో ఈరోజు ఒకటవ తరగతిలో చేరిన పిల్లలకు, ఇంటర్మీడియట్ చేరిన పిల్లలకు సైతం తల్లికి వందనం



పథకాన్ని అమలుపరిచి ఇవ్వాలే విద్యార్థి తల్లి అకౌంట్లోకి డబ్బులు జమ కావడం జరిగింది ఇవాళ శుభదినమని మోరేపల్లి మల్లికార్జున అప్ప, మాజీ సర్పంచ్ గోవిందరెడ్డి సభాముఖంగా తెలియజేశారు.

విద్యార్థులు వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పాఠశాల యాజమాన్య కమిటీ, ప్రజా ప్రతినిధులు, అధికారులు, పూర్వ విద్యార్థులు దాతలు వీరందరి తోడ్పాటుతోనే విద్యా వికాసం సాధ్యమవుతుందని ప్రైమరీ స్కూల్ హెడ్మాస్టర్ డేగవత్ రవీంద్రనాథ్ కొనియాడారు. కార్యక్రమంలో ఇతర ఉపాధ్యాయులు ఆదినారాయణ, అపర్ణ, ఝాన్సీ లక్ష్మి, గణేష్, గోవిందరాజులు, బాలరాజు, షణ్ముఖ, సునీత, మల్లారెడ్డి, రామాంజనేయులు, కృష్ణ, సుహాసిని భాయ్ తో పాటు మాజీ స్కూల్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ లు గోవిందప్ప, ఈశ్వర్ విధంగా ప్రస్తుత ఎంపీటీసీ మిద్ది నరసింహులు, మాజీ స్కూల్ కమిటీ చైర్మన్ నాగప్ప పాల్గొన్నారు.

## గుమ్మగట్టలో ఘనంగా పెద్ద పీర్ల స్వామి వేడుకలు

### భారీ ఎత్తున తరలివచ్చిన భక్తులు

గుమ్మగట్ట ,మేజర్ న్యూస్: గుమ్మగట్ట మండలం గుమ్మగట్ట గ్రామంలో పెద్ద పీర్ల స్వామి పండుగ ఘనంగా నిర్వహించారు. స్వామి అలంకరించి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం రాత్రి 10 గంటలకు నుండి స్వామి అగ్నిగుండ ప్రవేశం కన్నుల పండుగగా జరుగుతుంది. ఈ వేడుకను తిలకించడానికి భారీ ఎత్తున భక్తులు తరలివచ్చారు. ప్రజలకు ప్రధాన మహమ్మద్ , చదివింపులు చేస్తారు. (ఫహేహా) కురాకుల సాయి , కురుబ వన్నూరప్ప, గౌడ, అగ్నిగుండంలో ప్రవేశించడం జరుగుతుంది. ఆయనతోపాటు పలువురు భక్తులు కూడా అగ్నిగుండంలో ప్రవేశిస్తారు. పెద్ద పీర్ల స్వామి అగ్ని



గుండ ప్రవేశం చేయగానే సం దర్భంగా పెద్ద ఎత్తున భక్తు లు తరలివచ్చి మొక్కుబ డులు చేస్తారు. ఈ కార్యక్రమంలో రాధాకృష్ణ ,గురుమూర్తి, కే తిప్పే స్వామి, సి మల్లి, రాఘ వేంద్ర, టి మంజునాథ, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతున్న వైఎస్ఆర్‌సీపీ కార్యకర్తలకు పరామర్శ

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్: బుక్కరాయసముద్రం మండలం చెన్నంపల్లిలో బుధవారం రాత్రి టీడీపీ వర్గీయుల దాడిలో గాయపడిన వైసీపీ కార్యకర్తలను బీకేఎస్ మండల అధ్యక్షుడు గువ్వల శ్రీకాంత్‌రెడ్డితో కలిసి వైసీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు సాకే చంద్రశేఖర్ గురువారం అనంతపురం సర్వజనాస్పత్రిలో పరామర్శించారు. వారికి అందుతున్న వైద్య సేవలపై డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. ధైర్యంగా ఉండాలని, పార్టీ అండగా ఉంటుందని బాధితులకు భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో వైసీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు సాకే చంద్రశేఖర్, ఉపాధ్యక్షుడు దాదాఖలందర్, నగర ఉపాధ్యక్షుడు వినీత్, నాయకులు నరేంద్ర, సాయిప్రదీప్ పాల్గొన్నారు.



# గురు పౌర్ణమి వేళ ఆత్మీయ సమావేశం

చిలమత్తూరు, మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో గురువారం ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో గురువారం గురు పౌర్ణమి వేళ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల కన్వీనర్ శ్రీనివాస్ యాదవ్ హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ పాఠశాల అనేది విద్య ను అందించే దేవా లయం, ఈ ఆధునిక దేవాలయాలను రక్షించుకునే బాధ్యత మన అందరిదీ తల్లిదండ్రులు తర్వాత ఉపాధ్యాయుడినే ఆరాధించడం మన సంప్రదాయం కుటుంబంలో ఉన్న ప్రతి పిల్లవాడిని, చదివించాలనే లక్ష్యంతో తల్లికి వందనం పథకాన్ని అందరికీ వర్తింప చేసేలా ఎమ్మెల్యే బాలయ్య చొరవ తీసుకున్నారన్నారు. ఎంతమంది ఉన్నా వారందరికీ ఈ పథకాన్ని అందించి ఆ కుటుంబాల్లో వెలుగు తీసుకొచ్చారు. నాణ్యమైన సన్న బియ్యం తో మధ్యాహ్న భోజనం ఉండేలా చర్యలు తీసుకున్నారు. విద్యా శాఖను మెరుగు పర్చడానికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల అందరి సూచనలు పొంది విద్యార్థుల్లో నైతిక విలువలు పెంచేలా కార్యక్రమాలు చేస్తారన్నారు. విద్యార్థుల లో అబ్దుల్ కలాం లాంటి వ్యక్తులు మనకు స్ఫూర్తి కావాలి ,ఐటీ వల్ల మన తెలుగు వాళ్లు దేశవిదేశాల్లో బాగా సంపాదించ గలుగుతున్నారు.పిల్లలను బాగా చదివిస్తే ఊహించని విధంగా వారి జీవితాల్లో మార్పు వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు లక్ష్మీనారాయణ యాదవ్, గౌరీ శంకర్, అశ్వర్థ ప్ప, విశ్వనాథ్ రెడ్డి, నాగరాజు, ముద్దన్న, గంగప్ప ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు

**- షిరిడి సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు**
**- అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్**



కదిరి రూరల్, మేజర్ న్యూస్ : గురు పౌర్ణమి మహోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం పట్టణం లోని వాణీ వీధిలో ఉన్న షిరిడి సాయి బాబా ఆలయం, కోనేరు వద్దనున్న షిరిడి సాయినాథుడి ఆలయంలో పెద్ద ఎత్తున పూజల నిర్వహించారు. ఉద యం నుంచి షిరిడి సాయిబాబా ఆలయాల్లో పెద్ద ఎత్తున పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం పట్టణానికి చెందిన మహిళలు, గ్రామీణ ప్రాంతాలకు చెందిన మహిళలు పెద్ద ఎత్తున షిరిడి సాయిబాబాను దర్శించుకోవడం జరిగింది. ఉదయం నుంచి రాత్రి వరకు భక్తులు సాయినా థుడిని దర్శించుకుని పునీతులయ్యారు. కదిరి మున్సిపల్ చైర్ పర్సన్ దిల్షాదున్నీసా బహావుద్దీన్ బాబా ఆలయాన్ని సంద ర్శించి, దర్శించు కోవడం జరిగింది. ఆలయ కమిటీ ఆలయ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమం లో మునిసిపల్ చైర్ పర్సన్ పాల్గొని భక్తులకు అన్నదానం చేశారు. ప్రతి సంవత్సరం గురు పౌర్ణమి సందర్భంగా పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహిం చడం జరుగుతోంది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులతోపాటు తాసిల్దార్ మురళీకృష్ణ, ఎంపీడీవో పోలప్ప, కౌన్సిలర్లు కళ్యాణ్ కుమార్, శానవాజ్ పలువురు నాయకులు పాల్గొన్నారు.

# ఎస్వీ కళాశాల విద్యార్థులకు ఇన్ఫోసిస్ కంపెనీ ఆధ్వర్యంలో శిక్షణ

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: నగరంలోని యస్వీ డిగ్రీ ,పిజి కళాశాలలో ఇన్ఫోసిస్ కంపెనీ ఆధ్వర్యంలో 15 రోజుల రోజుల శిక్షణా కార్యక్రమం గురువారం ఘనంగా ప్రారంభమైంది.ఈ కార్యక్రమంలో ఇన్ఫోసిస్ కంపెనీ అఫర్ చేసిన ప్రీమియర్ బ్యాంకర్ కోర్స్ గురించి ట్రైనర్ యం.శ్రీకాంత్ విద్యార్థులకు విపులంగా వివరించారు.కళాశాల వైస్ చైర్మన్ సి.చక్రధర రెడ్డి మాట్లాడుతూ అవకాశాలు ఊరికే దొరకవు మనమే సృష్టించుకోవాలన్నారు. విద్యార్థులకు ఇన్ఫోసిస్ కంపెనీ స్పాన్సర్ చేసే పదహైదు రోజుల శిక్షణా కార్యక్రమం ఇదొక గొప్ప సువర్ణ అవకాశంను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎన్.ఎ.వి.ప్రసాద్ మాట్లాడుతూ మనం విజయం సాధించాలంటే ప్రతి విద్యార్థి తమను తాము నమ్మాలన్నారు.మారుతున్న కాలానుగుణంగా ఎప్పటికప్పుడు కొత్త విషయాలను నేర్చుకుంటూ ముందుకెళ్లాలన్నారు. ఐక్యూఏసీ కోఆర్డినేటర్ ఏ.శ్రీనాథ్ మాట్లాడుతూ శిక్షణా కార్యక్రమం విద్యార్థులు వినడమే కాకుండా ఆచరణాత్మకంగా ఆచరిస్తే తమ భవిష్యత్తును తీర్చుదిద్దినవారవుతారని తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమంలో ప్లేసెమెంట్ అధికారి యస్ .సాయిరామ్ ,ఐసీటీ అకాడమీ ప్రతినిధులు ప్రశాంత్, ప్రవీణ్ కుమార్ మెంటార్స్ నాగలక్ష్మి,లక్ష్మీరంగమ్మ ,అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు.




# విద్యార్థులు తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం

తనకల్లు, మేజర్ న్యూస్ :మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ ఉన్న త పాఠశాలలో ఉన్న తాధికారుల ఆదేశాల మేరకు ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు వెంకట చలపతి ఆధ్వర్యంలో మెగా విద్యార్థుల తల్లిదం డ్రులు, ఉపాధ్యా యుల సమావేశం పండుగ వాతావరణం లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండ ల తహశీల్దార్ సయ్య ద్ సాబుద్దీన్, ఎంపీ డీవో రామనాయక్, తెలుగు యువత మండల అధ్యక్షులు కావాడి ప్రవీణ్ కుమార్ ముఖ్య అతిథులుగా హాజర య్యారు. ఈ కార్యక్రమం ఉద్దేశించి మండల అధికారులు మాట్లాడుతూ విద్యా వ్యవస్థను మెరుగుపర చడానికి ప్రభుత్వం నడుం బిగించి సమూ లమైన మార్పులతో పాటు మరింత మెరు గైన వసతుల కల్పనకు తల్లిదండ్రులు ఉపా ధ్యాయులు పాఠశాల మధ్య సంబంధాలను బలపరచుకొని పాఠశాలలను మరింత అభివృద్ధి పరిచేందుకే ఈ సమావేశం అన్నారు. అనంతరం తెలుగు యువత మండల అధ్యక్షులు ప్రవీణ్ కుమార్ మాట్లా డుతూ రాష్ట్రంలో ఏ ఒక్క పేద విద్యార్థి కూడా పేదరికంతో వారి చదువు ఆగిపో కుండా కొనసాగించే విధంగా ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ఆలోచించి తల్లికి వందనం పేరు తో కుటుంబంలో ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికి ఒకటో తరగతి నుండి 12వ తరగతి వరకు చదివే విద్యార్థులకు ఒక్కొక్కరికి 13000 చొప్పున వారి తల్లులు ఖాతాలోకి జమ చేశారు.

అంతే కాకుండా పాఠశాలలో అన్ని రకాల మౌలిక వస్తువులను కల్పించే విధంగా చర్యలు తీసు కున్నారు. విద్యార్థుల కు నాణ్యమైన భోజనం అందించా లన్న సంకల్పంతో డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజన పథకం ద్వారా నాణ్యమైన సన్న బియ్యంతో భోజనం చేసి పెట్టే విధంగా చర్యలు తీసుకున్నా రన్నారు. ప్రభుత్వం అందించే మౌలిక సదుపాయాలను వినియోగించుకొని ప్రతి ఒక్కరూ బాగా చదువుకొని ఉన్నత స్థానానికి ఎదిగి మీ తల్లిదండ్రు లకు, గురువులకు పాఠశా లకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచిం చారు. ఈ కార్యక్రమం లో డిటి మల్లికార్జున, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, పాఠశాల యాజమా న్య కమిటీ చైర్మన్ రవిచంద్ర, వైస్ చైర్మన్ నాగమణి కమిటీ మెంబర్లు, విద్యార్థుల, తల్లిదండ్రులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పేదరికం నుండి బయటపడేసే శక్తి విద్యకు మాత్రమే ఉంది

**- గురువులు, తల్లిదండ్రులను గౌరవించడం ప్రతి విద్యార్థి బాధ్యత**
**- హాస్టళ్లలో విద్యార్థులకు పెట్టే ఆహారం నాణ్యతలో రాజీ పడొద్దు**
**- ఉపాధ్యాయుల,తల్లిదండ్రుల సమావేశంలో ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు,మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి**

మడకశిర మేజర్ న్యూస్:సమాజంలో ఒక వ్యక్తి విలువ వారి కుటుంబం విలువను పెంచే శక్తి కేవలం చదువుకు మాత్రమే ఉందని, ప్రతి విద్యార్థి పట్టుదలతో చదువుకుని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు విద్యార్థులకు సూచించారు. స్థానిక పట్టణంలోని గుడిబండ మహాత్మజ్యోతిబాపూలే బీసీవెల్ఫేర్ బాలికల పాఠశాల మరియు మడకశిర ప్రభుత్వ వృత్తివిద్య, జూనియర్ కళాశాలలో గురువారం తల్లిదండ్రుల- ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,. రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు, విద్యాశాఖ మంత్రి శ్రీ నారా లోకేష్ ఆదేశాల మేరకు ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య, సదుపాయాలు అందించాలనే లక్ష్యంతో విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తెస్తున్నారన్నారు.. దేశంలో ఎక్కడా లేనివిధంగా మన రాష్ట్రంలో తల్లితండ్రులను ఉపాధ్యాయుల ను అదేవిధంగా అధికారులను అనుసంధానం చేసి విద్యార్థుల బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పని చేస్తున్నారన్నారు.గురువుల గౌరవం పెంచేలా ప్రభుత్వం చర్యలు చేపడుతోందని వారు తెలిపారు.పురాణాలు, ఇతిహాసాలు కూడా గురువులను దైవంగా పేర్కొన్నాయన్నారు. గత ప్రభుత్వంలో ఉపాధ్యాయులను మద్యం షాపుల వద్ద కాపలాగా పెట్టడం, మరుగుదొడ్ల ఫోటోలు తీయించడం వంటి నీచమైన పనులు చేయించి గురువుల పరువు అ ప్రతిష్ట పాలన చేసిందని వారు తెలిపారు. కూటమి ప్రభుత్వంలో నేడు గురువుల గౌరవాన్ని నిలబెట్టే విధంగా మంత్రి నారా లోకేష్ చర్యలు తీసుకుంటున్నారన్నారు. ఉపాధ్యాయుల కోసం గతంలో ఉన్న యాప్ లు అన్నింటినీ రద్దు చేసి, కేవలం ఒకే యాప్ ను తీసుకొచ్చి ఉపాధ్యాయులపై పని భారాన్ని తగ్గించిందని వారు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు పేదరికంలో




ఉన్న మీ కుటుంబాలను ఉన్నతస్థాయికి తీసుకెళ్లే ఏకైక ఆయుధం విద్య అని వారు తెలిపారు.. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు అన్ని సౌకర్యాలను సదుపాయాలను కల్పిస్తోందన్నారు. నాణ్యమైన యూనిఫాం, బూట్లు, బ్యాగు, పుస్తకాలను అందించి మధ్యాహ్నం నాణ్యమైన పోషక హారంతో కూడిన నాణ్యమైన భోజనాన్ని అందిస్తోందని వారు తెలిపారు.. సమాజం మెచ్చేలా ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు తయారు కావాలన్నారు. విద్యార్థులు మంచి నడవడికతో కూడిన విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలకు ఎదగాలని విద్యార్థులకు వారు సూచించారు.. నియోజకవర్గంలోని .ప్రభుత్వ పాఠశాలలు, హాస్టళ్లు, కళాశాలలను నెలకు రెండుసార్లు తప్పకుండా తనిఖీ చేయడంతో పాటు విద్యార్థుల మౌలిక సదుపాయాలు, వసతుల కల్పనపై ప్రత్యేక చొరవ చూపుతానని ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు తెలిపారు.. తల్లిదండ్రులు కూడా తప్పకుండా మీ పిల్లల చదువు, ప్రవర్తన పై ఎప్పటికప్పుడు ఉపాధ్యాయుల ద్వారా తెలుసుకోవాలని, అదేవిధంగా సెలవుల సమయంలో ఇంటికి వచ్చిన పిల్లలకు సెల్ ఫోన్లను ఇవ్వవద్దని తల్లిదండ్రులకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి భాస్కర్, పోలీస్ అధికారులు, పాఠశాల ఉపాధ్యాయులు, బోధ నేతర సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎస్వీ కళాశాలలో ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: నగరంలోని ఎస్వీ డిగ్రీ, పీజీ కళాశాలలో సంస్కృత శాఖ ఆధ్వర్యంలో గురుపౌర్ణమి వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. కళాశాల వైస్ చైర్మన్ సి చక్రధర్ రెడ్డి పాల్గొని వ్యాస మహర్షి చిత్రపటానికి పుష్పమాలను సమర్పించి దీపప్రజ్వలనం చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.గురుపౌర్ణమి విశిష్టతను తెలియజేశారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వరప్రసాద్ మాట్లాడుతూ జ్ఞానానికి మూలం విద్య .ఆ విజ్ఞానాన్ని నేర్పేవాడే గురువు అని,మానవాళికి ఆధ్యాత్మిక సంస్కారాన్ని అందించిన వ్యాసుని పుట్టిన రోజే వ్యాస పౌర్ణమి అన్నారు. "సంస్కృత శాఖాధిపతి డాక్టర్ అంకె ఆదెప్ప మాట్లాడుతూ"సనాతన ధర్మంలో గురువును భగవం తునికి భక్తునికి మధ్య సంధాన కర్తగా భావిస్తారనీ, వేదవ్యా సునడు మానవజాతికి ఆద్యాత్మిక వారసత్వాన్ని మిగిల్చివెళ్ళారన్నారు.కాబట్టి ఆయనను మానవాళి కంతటికీ గురువుగా భావిస్తారన్నారు. ఈ



కార్యక్రమంలో హిందీ శాఖాధిపతి డాక్టర్ శ్రీనివాసులు , తెలుగు శాఖాధిపతి డాక్టర్ మురళీ , ఏ.ఓ శ్రీనాథ్ ,అద్యాపక బృందం పాల్గొన్నారు. అనంతరం గురుపౌర్ణమి మహోత్సవాన్ని పురస్కరించు కుని జరిపిన వ్యాస, వక్తృత్వ పోటీలలో పాల్గొని గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.



## విద్యార్థులకు తల్లితండ్రులే మొదటి గురువులు

**- క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత స్థానం సంపాదించాలి**

**- జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ**

రాప్తాడు మేజర్ న్యూస్ : విద్యార్థులకు తల్లితండ్రులని మొదటి గురువులని , విద్యార్థి దశ నుండి క్రమశిక్షణతో బాగా చదువుకొని విద్యార్థులు ఉన్నత శిఖరాలను చేరుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ శివన్నారాయణ శర్మ అన్నారు . గురువారం మండల కేంద్రంలోని స్థానిక ఉన్నత పాఠశాలలో జరిగిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థను బలోపేతం చేసేందుకు అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటుందని ముఖ్యంగా ప్రతి విద్యార్థి చదువుకోవాలని ఉద్దేశంతో తల్లికి వందనం పథకం ద్వారా ప్రతి ఒక్క విద్యార్థికి నగదును అందించిందని అదేవిధంగా విద్యార్థులు పాఠశాలల్లో వారి స్థితిగతులను వివరించేందుకు విద్యార్థులకు చదువుతోపాటు ఏయే క్రీడల్లో నైపుణ్యత ఉందో తెలుసుకోవడానికి తల్లిదండ్రులను భాగస్వాములను చేస్తూ మెగా పిటిఎం కార్యక్రమం నిర్వహించడం ఎంతో సంతోషదగ్గ విషయమని అన్నారు ఈ కార్యక్రమం ద్వారా ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థుల భవిష్యత్తుకు రూపకల్పన చేసుకునే అవకాశం ఉంటుందన్నారు ముఖ్యంగా విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించి పాఠశాల నుంచి వచ్చిన తర్వాత వారు చేస్తున్న కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు అనంతరం ప్రతి ఒక్క విద్యార్థి మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని అందరికీ మొక్కలను పంపిణీ చేశారు . ఈ కార్యక్రమంలో తాసిల్దార్ విజయ కుమారి , ఎంపీడీవో విజయలక్ష్మి ఎంఈఓ మల్లికార్జున ,ఈ ఓ ఆర్ డి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు .

## ఉత్తమ పరిశోధనలే లక్ష్యంగా బోధన

**- పోస్ట్ గ్రాడ్యుయేట్ వైద్య విద్యార్థుల రీసెర్చ్ నిర్వహణ నియమాలపై సదస్సు**

**- పరిశీలించిన వైద్య కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ షారోన్ సోనియా**



అనంతపురం, మేజర్ న్యూస్ : అనంత వైద్య కళాశాల 2024-2025 వ విద్యా సంవత్సరం పోస్ట్ గ్రాడ్యుయేట్లు వారు రెండు సంవత్సరాల పాటు చేయబోయే పరిశోధనలకు సంబంధించిన రీసెర్చ్ నిర్వహణ నియమాలపై మెడికల్ కళాశాల రీసెర్చ్ ఎథిక్స్ కమిటీ, సైంటిఫిక్ కమిటీ, థీసిస్ కమిటీ లు అవగాహన సదస్సులు మెడికల్ కళాశాల నుండి సుశ్రుత హాలు లో ప్రథమ సంవత్సరం పోస్ట్ గ్రాడ్యుయేట్ వైద్య విద్యార్థులకు నిర్వహించారు. ఈ సమావేశంలో పోస్ట్ గ్రాడ్యుయేట్ వైద్య విద్యార్థులు వారు చేయబోయే రీసెర్చ్ కు సంబంధించిన అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా విలువల కమిటీ కి వివరించారు. అందరి సంపూర్ణ అంగీకారం మేరకు వారు రీసెర్చ్ ను మొదలుపెట్టబోతున్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ ఎస్ షారోన్ సోనియా పి. జి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ పరిశోధనలను, నిజాయితీగా, విలువలతో, అత్యంత నాణ్యతతో, నూతన పద్ధతులను అవలంబించి కొనసాగించాలని అప్పుడే సమాజానికి మెరుగైన ఫలితాలను మనం అందించగలమని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ను ఆచార్య డాక్టర్ తెలుగు మధుసూదన్, ఆచార్య డాక్టర్ శంషాద్ బేగం, ఆచార్య డాక్టర్ శంకర్, సీనియర్ ప్రొఫెసర్లు ఆచార్య డాక్టర్ శాంతిరెడ్డి, ఆచార్య డాక్టర్ సరళ, కమిటీ సభ్యులు డాక్టర్ ప్రేమ్ కుమార్, డాక్టర్ ప్రవీణ్ , డాక్టర్ ఆశాలత, డాక్టర్ పద్మ శ్రావణి, డాక్టర్ శ్రావణి తదితరులు పాల్గొన్నారు

## దళితుల సమస్యలను పరిష్కరించండి..

**- ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్..**



పుట్టపర్తి. మేజర్ న్యూస్: మాదిగ, మాదిగ ఉపకులాల సమస్యలను పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ బేకరీ గంగాధర్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు విన్నవించారు. గురువారం మధ్యాహ్నం శ్రీ సత్య సాయి విమానాశ్రయంలో ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ బేకరీ గంగాధర్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని కలిసి ఎస్సీల పురోగతికి సంబంధించిన సమస్యలపై విన్నవించారు.

# బాగా చదివి మంచి పేరు తీసుకురండి

**- చదివే బాధ్యత మీది.. ఉద్యోగాలు ఇచ్చే బాధ్యత మాది**

**- రాప్తాడు నియోజకవర్గంలో జరిగిన మెగా పీటీఎంలో పరిటాల సునీత**

**- కొందరు గైర్హాజరు కావడంపై, పాఠశాలల్లో నిర్లక్ష్యంపై ఎమ్మెల్యే సునీత ఆగ్రహం**

రాప్తాడు మేజర్ న్యూస్: ప్రైవేటు పాఠశాలల కంటే ఎక్కువగా ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలు కల్పిస్తున్నాం.. వీటిని సద్వినియోగం చేసుకుని బాగా చదివి మీ తల్లిదండ్రులకు, మీ ఊరికి మంచి పేరు తీసుకురావాలని ఎమ్మెల్యే పరిటాల సునీత పిలుపునిచ్చారు. గురువారం ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన మెగా పీటీఎం 2.0 కార్యక్రమాలు రాప్తాడు నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో జరిగాయి. కనగానపల్లి మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాల, రామగిరి మండల కేంద్రంలోని ఏ.పీ.మోడల్ పాఠశాల , జూనియర్ కళాశాలలో జరిగిన పీటీఎం కార్యక్రమాల్లో ఎమ్మెల్యే సునీత పాల్గొన్నారు. ఆమెకు పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు ఘన స్వాగతం పలికారు. ముందుగా పాఠశాలలో ఉన్న పరిస్థితులన్నీ పరిశీలించారు. ఆతర్వాత విద్యార్థులు, ఉపాధ్యాయులతో ప్రత్యేకంగా మాట్లాడారు. ఎంత మంది పిల్లల తల్లిదండ్రులు వచ్చారన్నది ఆరా తీశారు. పిల్లలకు సంబంధించిన ప్రోగ్రెస్ కార్డులను పరిశీలించారు. అలాగే రామగిరి మోడల్ స్కూల్ లో వాటర్ ప్లాంట్ లేదని చెప్పగా పరిటాల రవీంద్ర మెమోరియల్ ట్రస్ట్ ద్వారా 10రోజుల్లో ఏర్పాటు చేస్తామన్నారు. అలాగే సీసీ రోడ్లు కూడా మంజూరు చేస్తామన్నారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో కలిసి ఆటల పోటీల్లో పాల్గొన్నారు. టగ్ ఆఫ్ వార్ లో ఎమ్మెల్యే సునీత తాడు లాగుతూ అందర్ని ఉత్సాహపరిచారు. పాఠశాల, కళాశాల టాపర్స్ కి 5వేల నుంచి 2వేల వరకు నగదు బహుమతి ప్రదానం చేశారు. ఆటల పోటీల్లో భాగంగా విజేతలకు బహుమతులు అందజేశారు. విద్యార్థులకు మొక్కలతో పాటు గ్రీన్ పాస్ పోస్టులను కూడా అందజేశారు. కనగానపల్లి కేజీబీవీలో ఉన్న పరిస్థితులపై ఎమ్మెల్యే సునీత ఒకింత అసహనం వ్యక్తం చేశారు. పిల్లల్లో క్రమశిక్షణ తక్కువగా ఉందని.. ఉపాధ్యాయులు కూడా నిర్లక్ష్యంగా ఉన్నారన్నారు. ఎక్కడైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకుని రావాలని చెప్పినా.. పట్టించుకోలేదన్నారు. ఇది వైసీపీ ప్రభుత్వం కాదని.. ఇక్కడున్నది ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్, ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నది గుర్తుంచుకోవాలన్నారు. విద్య కోసం ప్రభుత్వం ఎంతైనా ఖర్చు చేసేందుకు సిద్ధంగా ఉందని అదే సమయంలో నిర్లక్ష్యంగా ఉంటే సహించేది కూడా ఉండదన్నారు. మరోవైపు తల్లిదండ్రుల సమావేశం ఉందని ముందస్తుగానే సమాచారం ఇచ్చినా



కొందరు హాజరు కాకపోవడం పై అసంతృప్తి వ్యక్తం చేశారు. మీ పిల్లల భవిష్యత్ కోసం ఏడాదిలో ఒక్క రోజు కేటాయించలేరా అని ప్రశ్నించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ పిల్లలు ఎలా చదువుతున్నారు, వారి నడవడిక ఎలా ఉంది, వారు ఎందులో రాణిస్తున్నారు ఇలాంటి విషయాలు తెలుసుకునేందుకు మెగా పేరెంట్స్ మీట్ పెట్టారన్నారు. ఇక్కడ ఎవైనా లోపాలు ఉంటే తెలుసుకోవచ్చని.. మీ పిల్లలను కూడా మార్చే అవకాశం ఉంటుందన్నారు. తల్లికి వందనం ద్వారా ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉన్నా అందరికీ 13వేల చొప్పున సాయం అందించారన్నారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ పేరుతో విద్యా కానుక కిట్లు కూడా అందజేశామన్నారు. పిల్లలకు నాణ్యమైన భోజనం అందించాలని డొక్కా సీతమ్మ పేరుతో సన్న బియ్యంతోనే భోజనం అందిస్తున్నామన్నారు. ప్రభుత్వం ఇన్ని మంచి కార్యక్రమాలు చేస్తున్నప్పుడు విద్యార్థులు కూడా శ్రద్ధగా చదువుకోవాలన్నారు. మీ ధ్యాస చదువు, ఆటల మీద తప్ప మరే ఇతర వాటిపై ఉండకూదన్నారు. ముఖ్యంగా అమ్మాయిలు జాగ్రత్తగా ఉండాలని.. మీతో ఎవరైనా తప్పుగా ప్రవర్తిస్తే పాదరక్షలతోనే సమాధానం చెప్పాలని.. మీకు అండగా నేనుంటానన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కూడా వారి మీద నిరంతరం పర్యవేక్షణ ఉండాలన్నారు. కష్టపడి చదవడం మీ బాధ్యత అయితే.. మీరు చదివిన చదువులకు ఉద్యోగాలు కల్పించే బాధ్యత మాది అన్నారు. ఇందులో భాగంగానే రాప్తాడు ప్రాంతంలో రేమాండ్ పరిశ్రమ తీసుకొచ్చామని.. మండలానికి ఒకటి ఇలాంటివి తీసుకొస్తామన్నారు. విద్యార్థులకు ఏ చిన్న ఇబ్బంది లేకుండా చూసుకోవాల్సిన బాధ్యత ఉపాధ్యాయుల మీద ఉందని ఎమ్మెల్యే సునీత స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు, అధికారులు ,కార్యకర్తలు ఎంపీటీసీలు సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## పండుగ వాతావరణంలో మెగా పీటీఎం కార్యక్రమం



శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ ఉన్నత పాఠశాలలో పండుగ వాతావరణంలో మెగా పీటీఎం కార్యక్రమం సాగింది. ఈ మెగా పీటీఎం కార్యక్రమంనకు మండల స్పెషలాఫీసర్ ప్రభాకర్ ,ఎంపీడీఓ భాస్కర్ , ఏంఈఓ నరసింహరాజు,రాష్ట్ర నాయిబ్రాహ్మణ కార్పోరేషన్ డైరెక్టర్ ఆదినారాయణ,పాఠశాల పేరేంట్స్ కమిటి ఛైర్మేన్ బోయ సురేష్ ,పాఠశాల సిబ్బంది, విద్యార్థులు మరియు వారి తల్లి,దండ్రులు పాల్గొనడం జరిగింది. ఈ సందర్బంగా డైరెక్టర్ ఆదినారాయణ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థి తల్లిదండ్రులకు,ఉపాధ్యాయులు మధ్య మంచి సమాచారం సంబంధాలు ఉండాలని, అందుకోసమే మెగా పీటీఎం కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలియజేశారు. మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో మెగా పీటీఎం 2.0 కార్యక్రమం పండుగ వాతావరణం లో జరుపుకోవడం సంతోషకరమని తెలియజేశారు. గత ఐదేళ్లలో విద్యావ్యవస్థ నాశనమైందని దీనిని ఛాలెంజింగ్ గా తీసుకొని మంత్రి నారా లోకేష్ విద్యాశాఖ బాధ్యతలు చేపట్టారన్నారు. ఏడాది కాలంలోనే విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తీసుకొచ్చారన్నారు. నేడు పాఠశాలల్లోనూ, విద్యా బోధనా విధానంలో కూడా మార్పులు వచ్చాయన్నారు. గతంలో విద్యార్థులు చదువుకునే పుస్తకం వద్ద నుంచి తినే పదార్థం వరకు అన్నింటి మీద జగన్ ఫోటోలు కనిపించేవన్నారు. పబ్లిసిటీ పిచ్చితో విద్యార్థులను ఇబ్బందులు పెట్టారన్నారు. కానీ మంత్రి నారా లోకేష్ సర్వేపల్లి రాధాకృష్ణన్ పేరు మీదుగా విద్యా కానుక కిట్లు అందజేసినట్లు తెలిపారు. ఎక్కడా ఎవరి ఫోటోలు లేకుండా పుస్తకాలు ఇతర సామాగ్రి అందజేసినట్లు చెప్పారు. మధ్యాహ్నం భోజనానికి సన్న బియ్యం కూడా అందిస్తున్నట్లు తెలిపారు.

## బుల్ల సముద్రం జడ్పీహెచ్ఎస్,స్కూల్ లో మెగా పేరెంట్స్ మీటింగ్ కార్యక్రమం..

మడకశిర మేజర్ న్యూస్:ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ ఎయిడెడ్ ఆన్ ఎయిడెడ్ పాఠశాలల్లో మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ జరిగినది ఈ సందర్భంగా.. సత్యసాయి జిల్లా మడకశిర మండల పరిధిలో గల బుల్లసముద్రం గ్రామంలోని జడ్పీహెచ్ఎస్,స్కూల్ నందు గురువారం రోజు మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశాన్ని హైస్కూల్ హెడ్మాస్టర్ విశ్వనాథ్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులు అందరినీ ఆకట్టుకునే విధంగా నృత్యాలు చేస్తూ ఆటల పోటీలలో పాల్గొన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులకు హెడ్మాస్టర్ విశ్వనాథ్, మరియు ఉపాధ్యాయులు పలు విషయాల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న తెదేపా నాయకులు కార్యకర్తలు విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు. హై స్కూల్ ఉపాధ్యాయులు. గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

